RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 08 అక్టోబర్ 2025 బుధవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:108

## స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై కీలక సమావేశం..



బుధవారంనాడు హైకోర్టులో బీసీ రిజర్వేషన్ కేసు విచారణ నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహం, వినిపించాల్సిన వాదనలపై చర్చించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు.

### మంత్రి వాకిటి శ్రీహరి అధికారిక నివాసంలో ప్రారంభం అయిన తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతల సమావేశం



సమావేశంలో పాల్గొన్న పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండా సురేఖ,ప్రభుత్వ సలహాదారులు కేశవరావు,ఎంపీ సురేష్ షెట్కర్,అనిల్ కుమార్ యాదవ్,మాజీ ఎంపీ వి హనుమంతరావు,ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకరయ్య,రాజ్ ఠాకూర్,హైదరాబాద్ గద్వాల విజయలక్ష్మి,కార్పొరేషన్ చైర్మన్లు,ఇతర బీసీ నేతలుబుధవారంనాడు హైకోర్టులో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై హైకోర్టులో వేసిన పిటిషన్ పై వాదనలు ఉండడంతో ప్రభుత్వం నుండి హైకోర్టులో బలమైన వాదనలు వినిపించేలా సమావేశం..

## తెలంగాణ టీడీపీ నేతలతో పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు సమావేశం

### తెలంగాణలో పార్టీ కమిటీల నియామకంపై చర్చ





అమరావతి :- తెలంగాణ తెలుగుదేశం నేతలతో పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమావేశం అయ్యారు. తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన నేతలతో సీఎం క్యాంప్ కార్యాలయంలో చంద్రబాబు సమావేశం అయ్యారు. సుదీర్ఘ కాలం తరువాత చంద్రబాబుతో తెలంగాణ తెలుగుదేశం నేతలు సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్ర టీడీపీ అధ్యక్షుని ఎంపిక, పార్టీ సంస్థాగత నిర్మాణంపై సమావేశంలో చర్చించారు. ఇప్పటికే కసరత్తు పూర్తియిన నేపథ్యంలో తెలంగాణలో మండల అధ్యక్షుల నియామకాలు పూర్తి చేయాలని సమావేశంలో నేతలు అభిప్రాయపడ్డారు. రాష్ట్ర అధ్యక్షునితో పాటు స్టేట్ కమిటీ నియమించాలన్న అంశంపైనా సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. తెలంగాణలో 1.78 లక్షల సభ్యత్వం చేసినట్లు చంద్రబాబుకు నాయకులు వివరించారు. రాష్ట్ర పార్టీ సంస్థాగత నిర్మాణం పూర్తి చేసి నాయకత్వాన్ని అందిస్తే....గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీలో యాక్టివ్ గా పనిచేయడానికి కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉన్నారని నాయకులు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడి నియామకం గురించి నేతలు ప్రధానంగా ప్రస్తావించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుని నియామకం ఆలస్యం అయ్యేటట్లు అయితే...ఈ లోపు ముఖ్య నాయకులతో కలిపి రాష్ట్ర స్థాయిలో కమిటీ ఏర్పాటు చేయాలని నాయకులు కోరారు. అందరి అభిప్రాయాలు తీసుకున్న చంద్రబాబు...కమిటీల నియామకం పూర్తి చేసుకుని పార్టీ యాక్టివిటీ పెంచాలని సూచించారు. సమర్థవంతమైన నాయకత్వాన్ని ఇచ్చేవారికి రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఖర్గేను పరామర్శించిన మంత్రి పొంగులేటి

### విజయవంతంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు

### లబ్దిదారులే నిర్మాణ కర్తలు - మంత్రి పొంగులేటి

### ఇందిరమ్మఇండ్ల పై ఏఐసిసి అధ్యక్షులు ఖర్గే ఆరా



హైదరాబాద్ :- రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం విజయవంతంగా అమలవుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురై బెంగుళూరులో విశ్రాంతి తీసుకుంటున్న అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ని పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు, చెల్లింపులు లబ్దిదారుల ఎంపిక విధానం, ఒక్కో ఇంటికి యూనిట్ కాస్ట్ తదితర అంశాలపై ఖర్గే మంత్రిని అడిగి తెలుసుకున్నారు.

భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే పేదలకు ఐదు లక్షల రూపాయిలతో ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకునే సదుపాయాన్ని కల్పించింది. ఇండ్ల పథకాలలో కేంద్రం ఇస్తున్న నిధులతోనే అన్ని రాష్ట్రాలు సరిపెడుతున్నాయని కానీ తెలంగాణ రాష్ట్రంలో పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఐదు లక్షల రూపాయిలతో నాలుగు వందల చదరపు అడుగులు తగ్గకుండా ఇండ్లను లబ్దిదారుడే నిర్మించుకునేలా పథకాన్ని రూపొందించామని ఈ సందర్భంగా మంత్రి వివరించారు.

రాష్ట్రంలో గడచిన పది సంవత్సరాలలో పేదలు ఆశించిన మేరకు ఇండ్ల నిర్మాణాలు జరగకపోవడంతో ఇందిరమ్మ ఇండ్లకు డిమాండ్ అధికంగా ఉందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని మొదటి దశలో ఈ ఏడాది 22,500 కోట్ల రూపాయిలతో నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున 4.50 లక్షల ఇండ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని లబ్దిదారుల ఎంపిక పూర్తికాగా దాదాపు 3 లక్షలకు పైగా ఇండ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని తెలిపారు. గత నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు స్వయంగా హాజరయ్యారని వివరించారు.

ఇంటి నిర్మాణ దశలను బట్టి లబ్దిదారులకు ప్రతి సోమవారం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో నిధులను జమ చేస్తున్నామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా లబ్దిదారుల ఎంపికలో పారదర్శకంగా వ్యవహరిస్తున్నాం, పేదరికమే అర్హతగా ఇండ్లను మంజూరు చేస్తున్నాం. అడవులను నమ్ముకొని జీవించే చెంచులకు సైతం తొలిసారిగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఎటువంటి అవినీతి అక్రమాలు చోటుచేసుకోకుండా ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించేందుకు గాను ప్రత్యేకంగా ఒక కాల్ సెంటర్‌ను ఇటీవల ఏర్పాటు చేశామని , కాల్ సెంటర్‌కు వచ్చే ఫిర్యాదులపై 24 గంటల్లోనే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు తీరుతెన్నులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సవిరంగా వివరించగా ఖర్గే స్పందిస్తూ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు బాగుందని ఇదే విధంగా ముందుకు సాగాలని మంత్రి పొంగులేటిని అభినందించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై రాజకీయ పార్టీలతో సీఈవో సమావేశం

### సీఈసీ గ్యానేశ్‌కుమార్ తీసుకొచ్చిన కొత్త ఎన్నికల సంస్కరణలు అమల్లోకి




హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:హైదరాబాద్, అక్టోబర్ 7: జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో, ముఖ్య ఎన్నికల అధికారి సీ. సుధర్శన్‌రెడ్డి మంగళవారం వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

బీజేపీ, కాంగ్రెస్, భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్), ఆమ్ ఆద్మీ పార్టీ, మజ్లిస్ (ఎంఐఎం) తదితర పార్టీల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

సమావేశంలో సీఈవో పేర్కొంటూ, రాబోయే ఉప ఎన్నికలు ముఖ్య ఎన్నికల కమిషనర్ (సీఈసీ) గ్యానేశ్‌కుమార్ ప్రవేశపెట్టిన కొత్త ఎన్నికల సంస్కరణలతో నిర్వహించబడనున్నట్లు తెలిపారు. ఈ సంస్కరణలు తొలిసారిగా బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మరియు దేశవ్యాప్తంగా జరుగుతున్న 8 అసెంబ్లీ నియోజకవర్గాల ఉప ఎన్నికల్లో అమల్లోకి వస్తున్నాయని తెలిపారు.

ఈ సంస్కరణలు ఓటర్ల సౌకర్యం, పారదర్శకత, మరియు ఎన్నికల నిర్వహణ సామర్థ్యాన్ని పెంచడమే లక్ష్యంగా ఉంచుకున్నాయి. ముఖ్యంగా తీసుకొచ్చిన చర్యలు ఇవి:

ఒక్కో పోలింగ్ కేంద్రంలో గరిష్టంగా 1,200 మంది ఓటర్లు మాత్రమే ఉండేలా ఏర్పాట్లు.

ఓటర్లు తమ అభ్యర్థులను సులభంగా గుర్తించేందుకు ఈవీఎంలపై రంగు ఫోటోలు ఉంచడం.

మహిళా ఓటర్ల పాల్గొనడం పెంచేందుకు మహిళా సిబ్బందిని అదనంగా నియమించడం.

వృద్ధులు మరియు దివ్యాంగుల కోసం సౌకర్యాలు ు వీల్‌చెయిర్లు, ర్యాంపులు, పిక్-అప్/డ్రాప్ సదుపాయాలు.

రియల్‌టైమ్ ఓటింగ్ టర్నౌట్ మానిటరింగ్ కోసం డిజిటల్ డ్యాష్‌బోర్డులు, మొబైల్ యాప్‌లు.

సున్నితమైన పోలింగ్ కేంద్రాల్లో కృత్రిమ మేధస్సు (%AI) ఆధారిత పర్యవేక్షణ, జీపీఎస్ ట్రాకింగ్.

మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) ఉల్లంఘనలపై కఠిన చర్యలు, టెక్నాలజీ ఆధారిత పర్యవేక్షణ.పర్యావరణహిత ఎన్నికలు ు పేపర్ వినియోగం తగ్గించడం, డిజిటల్ సమాచార మార్పిడి ప్రోత్సాహం.

సీఈవో సుధర్శన్‌ర్డి ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖలతో ఏర్పాట్లను సమీక్షించారు. రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించి ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు సహకరించాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో అదనపు సీఈవో లోకేష్ కుమార్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, ఉప సీఈవోలు హరి సింగ్, శ్రీమతి సత్యవాణి మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సింగూరు ప్రాజెక్టుకి కొనసాగుతున్న వరద

సంగారెడ్డి జిల్లాలోని సింగూరు ప్రాజెక్టుకు వరద కొనసాగుతోంది. దాంతో మూడు స్పిల్ వే గేటు ఎత్తి అధికారులు నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జల విద్యుత్ కేంద్రంలో ఉత్పత్తి కొనసాగుతోంది. ఇన్ ఫ్లో- 20858, ఔట్ ఫ్లో- 21240 క్యూసెక్కులు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం- 29.917 టీఎంసీలు. ప్రాజెక్టు ప్రస్తుత నీటి సామర్థ్యం- 18.169 టీఎంసీలు.

ప్రజాబలం

08 అక్టోబర్ 2025 బుధవారం

# బీహార్ లో కులమే ప్రధానం...

బిహార్ అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. మొత్తం 2 దశల్లో బీహార్ ఎన్నికలను నిర్వహించాలని ఈసీ నిర్ణయించింది. మొదటి విడత ఎన్నికలు వచ్చే నెల 6వ తేదీన.. రెండో విడత అదే నెల 11వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపింది. నవంబర్ 14వ తేదీన కౌంటింగ్ ఏర్పాటు చేసి అదే రోజు ఫలితాలు వెల్లడించనున్నారు. తొలి విడత ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఈనెల 10వ తేదీన ప్రారంభం కానుండగా.. రెండో విడత ఈనెల 13వ తేదీన మొదలు కానుంది. ఇక దేశవ్యాప్తంగా ఉన్న ఉపఎన్నికల తేదీలను కూడా ఈసీ వెల్లడించింది.బీహార్ ఓటర్ల జాబితా వివాదం మధ్య, కొన్ని రోజుల్లోనే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు తమ ఎన్నికల వ్యూహాలను మెరుగుపరుచుకుంటున్నాయి. కానీ యథాప్రకారం అభ్యర్థుల ఎంపికలో కులం కార్డే కేంద్ర బిందువు అవుతుంది. ఏదైనా ఎన్నికల్లో రెండు విధాలుగా ఓటర్లను ప్రలోభపరచవలసి ఉంటుంది. ఐదేళ్ల క్రితం లాలూప్రసాద్ అప్పటి ఎన్నికలను అగ్రా (అగ్ర వర్గాలు), పిచ్చడా (వెనుకబడిన వర్గాలు) మధ్య పోరాటంగా అభివర్ణించారు. బిజెపిని సంప్రదాయ అగ్రకులాల, ఉన్నత వర్గాల పార్టీగా ప్రకటించారు. 2024లో 'ఇండియా కూటమి' కూడా రెండు విధాలుగా ప్రచారాన్ని ముందుకు సాగించాలని ఆకాంక్షించింది. వెనుకబడిన వర్గాలపైనే దృష్టిపెట్టి మరింత సంరక్షణ వారికి అవసరమని ప్రచారం సాగించింది

బీహార్‌లో వెనుకబడిన వర్గాల సమీకరణకు సుదీర్ఘ చరిత్ర ఉంది. వలస కాలంనుంచే ఈ తరహా ఉద్యమాలు మొదలయ్యాయి. ఇవి రాజకీయంగా వెనుకబడిన వర్గాలకు అధికారాన్ని కట్టబెట్టాయి. ఈ వెనుకబడిన వర్గాల సమీకరణే ఎన్నికల పోటీకి సాధనంగా ఉపయోగపడుతుంది. ఉన్నతవర్గాలు, తక్కువస్థాయి వర్గాలు అన్న తేడాయే విచక్షణకు దారితీస్తుంది. ఏదెలాగున్నా పొత్తులు, ప్రతిపొత్తుల ఆట, మొత్తంమీద పార్టీ వ్యవస్థలో రాజకీయ చీలికలు ఈ రెండు కోణాల దృష్టిని నిత్యం క్లిష్టం చేస్తున్నాయి. చారిత్రకంగా చూస్తే బిజెపి అభ్యర్థుల ఎంపిక ఉన్నత కులాల అనుకూలంగానే ఉంటుంది. 2020 లో బిజెపి 74 మంది ఎంఎల్ఎల్లో 33 మంది (40%) ఉన్నత కులాల వారే. అలాగే ఎక్కడా బిజెపి ముస్లిం అభ్యర్థులను ఎంపిక చేయదు. అంటే దీని అర్థం మిగతా అభ్యర్థులు ఒబిసి(26), ఇబిసి(2) నుంచి ఎంపిక చేసిన వారే. దీనికి విరుద్ధంగా జెడియు 43 మంది ఎంఎల్ఎల్లో 22 మంది ఒబిసి, ఇబిసిలకు చెందినప్పటికీ కేవలం 10 మంది మాత్రమే ఉన్నత కులాల వారు ఉన్నారు.

చాలామంది జెడియు ఎంఎల్ఎల్లో ఏడుగురు కుర్మీలు, నలుగురు యాదవులతో కలుపుకుని స్థానిక ప్రాధాన్యం కలిగిన ఒబిసి గ్రూపులకు చెందినవారే. మరోవైపు ఆర్‌జెడి నిర్మొహమాటంగా పూర్తిగా యాదవులకే అనుకూలంగా ఉంటుంది. 2020లో . 44 సీట్లలో 26ను గెలుచుకుంది. బిజెపి, జెడియుకు భిన్నంగా ఆర్‌జెడి ముస్లిం అభ్యర్థులను నియమించింది. కాంగ్రెస్ కూడా అలాగే చేసింది. వాస్తవానికి ప్రధాన పార్టీలన్నిటిలో కాంగ్రెస్ లోనే ముస్లిం ఎంఎల్ఎల జనాభా ఎక్కువ. బిజెపి, జెడియు లేదా ఆర్‌జెడి ఏదైనా ఎన్నికైన ఒబిసి ఎంఎల్ఎల్లో మెజార్టీ స్థానిక ప్రాధాన్యం కలిగిన సామాజిక వర్గాలవారే ఎంపికయ్యారు. ఇబిసిలు ప్రచార వాక్చాతుర్యానికి కేంద్రబిందువే అయినప్పటికీ, చాలావరకు మినహాయింపబడ్డారు. బీహార్ జనాభాలో ఇబిసిలు దాదాపు 36 శాతం నుంచి 40 శాతం ఉన్నప్పటికీ, 2020 అసెంబ్లీలో వారి ప్రాతినిధ్యం కేవలం 11 శాతానికి పరిమితమైంది. చాలా పార్టీలు తమ టికెట్ల పంపిణీలో వైవిధ్యం చూపించినప్పటికీ ఫలితాలలో పెద్ద చీలిక కనిపించింది. తీవ్రమైన కుల విభజన కీలకమవుతోంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 22 శాతం ఓట్లతో ఆర్‌జెడి అతిపెద్ద పార్టీగా తెరపైకి వచ్చింది. 2014 నుంచి హిందీ బెల్టులో బిజెపి ఆధిపత్యం వహిస్తున్నా ఓట్లలో అయిదోవంతు మాత్రమే పొందగలిగింది. అభ్యర్థుల ఎంపికలో వైవిధ్యం చూపించాలని బిజెపి కాంక్షిస్తున్నా, అధికారంలో ఉండడానికి మిత్రవర్గాల పొత్తుపైనే ఆధారపడవలసి వస్తోంది. ముఖ్యంగా దాని ప్రధాన మిత్రపక్షం జెడియు తన జాతి మతపరమైన జాతీయవాద భాగాన్ని పంచకుండా ఉన్నప్పటికీ సెక్యులర్‌శక్తిగా తన అస్తిత్వాన్ని ప్రదర్శిస్తోంది. కులాల చీలిక, వెనుకబడిన వర్గాల సుదీర్ఘ చారిత్రక ప్రభావం బిజెపి హిందుత్వవాదాన్ని అడ్డుకుంటున్నాయి. సామాజిక, ఎన్నికల పొత్తుల నిర్మాణానికే మొగ్గుచూపుతున్నాయి. యోగి ఆదిత్యనాథ్ వంటి చరిష్మా కలిగిన హిందుత్వరాజకీయ నేత లేకపోవడం కూడా బిజెపికి మైనస్ పాయింటే. మతపరమైన కేంద్రీకరణ బీహార్‌లో చాలా తక్కువ ప్రభావం చూపుతుంది. రానున్న అసెంబ్లీ ఎన్నికల ముఖ చిత్రాన్ని పరిశీలిస్తే బీహార్ రాజకీయ వ్యాకరణ మౌలిక స్వరూపం మారే అవకాశం లేదు. 2023లో నితీశ్‌కుమార్ నిర్వహించిన కులాల గణన బట్టి బీహార్ రాజకీయాల్లో కులమే ప్రధాన బలమైన పునాదిగా వెల్లడవుతోంది. ఎన్నికల కమిషన్ నిర్వహించిన ఓటర్ల జాబితాపై సమగ్ర సర్వే ఒకటి కాగా, మరొకటి ప్రశాంత్ కిశోర్ 'జనసూరజ్' ప్రచారం. పంజాబ్‌లో స్థానిక ఉన్నత వర్గాలను తిరస్కరించి ఓటర్లు బయటనుంచి వచ్చిన ఆమ్‌ఆద్మీపార్టీకి ఎలాగైతే పట్టం కట్టారో అలాగే బీహార్‌లో కూడా జరుగుతుందని ప్రశాంత్ కిశోర్ భవిష్యత్ రాజకీయ అంచనాలు వేస్తున్నారు. కానీ బీహార్ పంజాబ్‌లా కాదు. ఇక్కడ కులం అన్నది చాలా లోతుగా వేళ్లూనుకుంది. కిశోర్ స్వంత వ్యూహం కూడా కులం గణాంకాలను ప్రతిబింబిస్తోంది. ఆయన ప్రచారం కూడా సంప్రదాయ కుల స్వరంపైనే ఆధారపడుతోంది. ఏ పార్టీకి ఫలితాలు ఎలా వస్తాయో చెప్పలేకపోయినా ఇప్పుడు అనిశ్చితి మాత్రం వెంటాడుతోంది.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడిని ఖండిస్తూ తెలంగాణ హైకోర్టు వద్ద టీపీసీసీ లీగల్ సెల్ నిరసన




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ ఎ 07 అక్టోబర్ 2025 తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) లీగల్ సెల్ ఆధ్వర్యంలో, చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ నాయకత్వంలో, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి. ఆర్. గవాయ్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, తెలంగాణ హైకోర్టు గేట్ నెం.6 వద్ద ఈ రోజు నిరసన కార్యక్రమం నిర్వహించబడింది?

ఈ సందర్భంగా మాట్లాడుతూ పొన్నం అశోక్ గౌడ్ న్యాయవ్యవస్థపై దాడి చేయడం అనేది ప్రజాస్వామ్య స్తంభాలపై దాడి చేసినట్లేనని తీవ్రంగా ఖండించారు? న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యాన్ని, సమగ్రతను కాపాడే దిశగా న్యాయవాదులు, ప్రజలు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు?

ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో న్యాయవాదులు, టీపీసీసీ లీగల్ సెల్ సభ్యులు పాల్గొని, ప్రధాన న్యాయమూర్తికి సంఘీభావం తెలిపారు? న్యాయపరమైన విలువలు, రాజ్యాంగ పరిరక్షణపై తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు

ప్రధానంగా పాల్గొన్నవారు:

మొమిన్ రోషన్ జమీర్, కురుమ నరేందర్, అభిలాష్ ఎశ్రిత్, కమలాకర్, రాజేంద్ర ప్రసాద్, ముజక్కిర్, హైదర్, బాలాజీ, రాజ్‌కుమార్, ఇనాయతుల్లా, లుక్మాన్ అలీ, శిబా రాణి, సంతోష్, మహేష్, శారద, ప్రభాకర్, సీలం, రాఘవేంద్ర రెడ్డి, నర్సింగ్, హరిందర్ సింగ్ మరియు ఇతర అభిమత సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు?

నిరసన ముగింపులో ఈ ఘటనపై తక్షణమే నిర్పక్షపాతంగా విచారణ జరపాలని డిమాండ్ చేయడంతో పాటు, న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యాన్ని రక్షించేందుకు దేశంలోని ప్రజాస్వామ్యవాదులు అన్ని వర్గాలు కలిసికట్టుగా పోరాడాలని విజ్ఞప్తి చేశారు?

# వచ్చే జనవరి 1 నాటికి జీరో వేస్ట్ రాష్ట్రంగా ఏపీ

**100 స్వచ్ఛ రథాలను అందుబాటులోకి తెస్తాం**

**పరిశుభ్రత కోసం శ్రమించే పారిశుద్ధ్య కార్మికులు నిజమైన దేశభక్తులు**

**స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర సాకారం.**

**గత పాలకులకు చెత్త పన్ను వేయడంపై ఉన్న శ్రద్ధ తొలగించడంపై చూపలేదు**


**విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో స్వచ్ఛత అవార్డుల కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**21 కేటగిరీల్లో 69 రాష్ట్ర స్థాయి, 1257 జిల్లా స్థాయి అవార్డులు అందజేత**

**జై స్వచ్ఛ సేవక్ అంటూ సభికులతో నినాదం చేయించిన సీఎం చంద్రబాబు**





విజయవాడ,అక్టోబర్ 6: పరిశుభ్రత కోసం నిత్యం శ్రమించే పారిశుద్ధ్య కార్మికులు నిజమైన దేశభక్తులని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. పారిశుద్ధ్య కార్మికులను చూస్తుంటే ఆపరేషన్ సింధూర్ వీరుల్లా కనిపిస్తున్నారని అన్నారు. స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర కల సాకారమవుతుందని, కాబట్టి స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛాంధ్ర అవార్డుల ప్రదానం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ఉత్తమ పనితీరు కనబరిచిన సంస్థలు, వ్యక్తులకు మొత్తంగా 21 కేటగిరీల్లో 69 రాష్ట్ర స్థాయి, 1257 జిల్లా స్థాయి అవార్డులను ముఖ్యమంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."పరిశుభ్రత కోసం నిత్యం శ్రమించే పారిశుద్ధ్య కార్మికులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. స్వచ్ఛాంధ్ర పురస్కార గ్రహీతలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మహాత్ముడు స్వచ్ఛతను దైవత్వంతో పోల్చారు. మన పరిసరాలు, మన ప్రాంతాలు, మన రాష్ట్రం ఇంత స్వచ్ఛంగా ఉన్నాయంటే అందుకు పారిశుద్ధ్య కార్మికులే కారణం. అసలు వారు లేకపోతే స్వచ్ఛ ఉద్యమమే లేదు. ఆరోగ్యాన్ని పణంగా పెట్టి మన ఆరోగ్యాన్ని కాపాడుతున్న పారిశుద్ధ్య కార్మికులు దేవుడితో సమానం. పారిశుద్ధ్య కార్మికులను చూస్తుంటే ఆపరేషన్ సింధూర్ వీరుల్లా కనిపిస్తున్నారు. సూర్యుడు ప్రతీ రోజూ కాస్త అటూ ఇటూగా అయినా ఉదయిస్తాడేమో కానీ... తెల్లవారుఝామున 4 గంటల కల్లా పని మొదలుపెట్టే కార్మికుల రుణం తీర్చుకోలేం." అని సీఎం అన్నారు.

**యూజ్-రికవర్-రీ యూజ్ పాలసీ**

"స్వచ్ఛాంధ్ర సాకారం కాకుండా... స్వర్ణాంధ్ర సాధ్యం కాదు. స్వచ్ఛాంధ్ర అంటే స్వచ్ఛమైన ఆలోచన, స్వచ్ఛమైన మనసు, స్వచ్ఛమైన రాజకీయాలు, స్వచ్ఛమైన పాలన, స్వచ్ఛమైన సమాజం.. అంతిమంగా స్వచ్ఛమైన రాష్ట్రం. అందుకే ముఖ్యమంత్రిగా ఎన్ని కార్యక్రమాలు ఉన్నా... ప్రతి నెలా 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' పేరుతో ప్రజల వద్దకు వెళుతున్నాను. స్వచ్ఛాంధ్ర అనేది కేవలం నినాదం కాదు... దీన్నొక ఉద్యమంగా, సాంప్రదాయంగా మార్చాం. ప్రతి నెలా 3వ శనివారం 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'తో మహా సంకల్పాన్నే తలపెట్టాం. 1995లో ముఖ్యమంత్రిగా వచ్చినప్పుడే శ్రమదానం-పరిశుభ్రత కార్యక్రమాన్ని ప్రారంభించి ఉద్యమస్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాను. గ్రీన్ పాస్ పోర్టు ద్వారా విద్యార్థులలో చెట్లు పెంచే అలవాటును పెంచుతున్నాం. యూజ్ అండ్ త్రో పాలసీ కాకుండా యూజ్-రికవర్-రీ యూజ్ పాలసీ అమలు చేస్తున్నాం." అని ముఖ్యమంత్రి తెలిపారు.

జనవరి 1 నాటికి జీరో వేస్ట్ రాష్ట్రంగా ఏపీ

'గత పాలకులు చెత్తపై పన్ను వేసే మేము చెత్త నుంచి సంపద సృష్టించాం. అధికారంలోకి రాగానే మచిలీపట్నంలో పర్యటించినప్పుడు అక్కడ నాలుగు రోడ్ల జంక్షన్ లో ఒక చెత్త గుట్టను చూశాను. కూటమి అధికారంలో వచ్చే నాటికి 85 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా చెత్త రాష్ట్రంలో పేరుకుపోయింది. తిరుమలలో కూడా పెద్ద ఎత్తున చెత్త పేరుకుపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చాక చెత్త పన్ను రద్దు చేశాం... చెత్తను తొలగించాం. 15 నెలల్లో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మనం సాధించింది సామాన్య విజయం కాదు. జనవరి ఒకటి నాటికి ఏపీని జీరో వేస్ట్ రాష్ట్రంగా తయారు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం. 8,814 గ్రామాలు %ణాణీ%ం మోడల్ గ్రామాలుగా, 6 జిల్లాలను %ణాణీ%ం మోడల్ జిల్లాలుగా తీర్చిదిద్దుతాం." అని చంద్రబాబు చెప్పారు.

**అవార్డులు స్ఫూర్తి నింపుతాయి**

ఇకపై ప్రతీ ఏటా స్వచ్ఛాంధ్ర అవార్డులు ఇస్తాం. ఈ అవార్డులు స్వచ్ఛ సైనికులకు గుర్తింపుతో పాటు, ప్రేరణ ఇస్తాయి. అవార్డుల స్ఫూర్తితో స్వచ్ఛమైన, పచ్చనైన, ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్ కోసం కృషి చేద్దాం. మన స్వచ్ఛ సంకల్పానికి మెచ్చి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు ఇచ్చింది. 2024-25 ఏడాదిలో రాష్ట్రానికి 5 అవార్డులు దక్కాయి. విజయవాడ, తిరుపతి, గుంటూరు, గ్రేటర్ విశాఖపట్నం,రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్లు పరిశుభ్రతలో రాష్ట్రం పేరు నిలబెట్టాయి. జాతీయ స్థాయిలో స్పెషల్ కేటగిరీ మినిస్టీరియల్ అవార్డును విశాఖ నగరం, రాష్ట్ర స్థాయిలో మినిస్టీరియల్ అవార్డును రాజమహేంద్రవరం దక్కించుకున్నాయి. స్వచ్ఛ సూపర్ లీగ్ సిటీలుగా విజయవాడ, గుంటూరు, తిరుపతి నగరాలు ఎంపికయ్యాయి. రాష్ట్రంలో స్వచ్ఛత-పరిశుభ్రత కోసం యజ్ఞంలా శ్రమించాం." అని సీఎం అన్నారు.

ఒక్కో నెల ఒక్కో థీమ్

"హోమ్ కంపోస్టింగ్, సోర్స్ సెగ్రిగేషన్, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, ఈ-వేస్ట్ మేనేజ్‌మెంట్, బీట్ ద హీట్, గ్రీన్ ఆంధ్రప్రదేశ్... ఇలా ఒక్కో నెల ఒక్కో థీమ్‌తో ఫలితాలు సాధించాం. డోర్ టు డోర్ కలెక్షన్, లెగసీ వేస్ట్ క్లియరెన్స్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ వంటి చర్యలు తీసుకున్నాం. ప్రజల దగ్గర పొడిచెత్తను సేకరించి వారికి నిత్యావసరాలు తిరిగిచ్చేలా 'స్వచ్ఛ రథం' తెచ్చాం. త్వరలో మరో 100 వంద మండలాల్లో 100 స్వచ్ఛ రథాలు తెస్తున్నాం. 1,09,169 సోక్ పిట్స్ నిర్మాణ దశలో ఉన్నాయి. 106 గ్రామాల్లో మ్యాజిక్ డ్రైయిన్ల నిర్మాణం చేపట్టాం." అని ముఖ్యమంత్రి వివరించారు.

ఆదాయ వనరుగా వ్యర్థ పదార్థాలు

"స్వచ్ఛాంధ్ర కోసం వినూత్న ఆలోచనలు అమలు చేస్తున్నాం. పర్యావరణ పరిరక్షణలో మొదటి సవాల్ ప్లాస్టిక్. అందుకే ఆంధ్రప్రదేశ్‌ను సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఫ్రీ చేయాలని నిర్ణయించి స్టేట్ సెక్రటేరియట్ నుంచే ఇది ప్రారంభించాం. నిత్యం సేకరించే వ్యర్థాలతో పాటు, వ్యవసాయ వ్యర్థాలు, పరిశ్రమల వ్యర్థాలతో ప్రాంతాల వారీగా సర్క్యులర్ ఎకానమీ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. కొద్ది రోజుల క్రితం 'ఆంధ్రప్రదేశ్ సర్క్యులర్ ఎకానమీ %ఉ% వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ 2025%-%30'ని ప్రకటించాం. వ్యర్థ పదార్థాలను ఆదాయ వనరుగా చేసుకుంటున్నాం. రీసైక్లింగ్ పరిశ్రమలను ప్రోత్సహించి, ఉపాధి అవకాశాలు పెంచే ప్రయత్నం చేస్తున్నాం. 2047 నాటికి ప్రపంచంలో నెంబర్ వన్ గా మనదేశం నిలుస్తుంది. అదే సమయానికి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఏపీ తయారు కావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం." అని ముఖ్యమంత్రి అన్నారు.

కార్మికులకు అండగా నిలిచాం

"పరిశుభ్రత-పర్యావరణం కోసం తమ ఆరోగ్యాన్ని సైతం పణంగా పెడుతున్న పారిశుద్ధ్య కార్మికులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది. పారిశుద్ధ్య కార్మికులు ప్రమాదవశాత్తూ మరణించినా, పూర్తి వైకల్యం చెందినా ఒక్కో కుటుంబానికి రూ. 1 కోటి బీమా మొత్తం చెల్లించేలా యాక్సిస్ బ్యాంకుతో ఒప్పందం చేసుకున్నాం. పాక్షిక వైకల్యానికి, వారి పిల్లలకు ఎడ్యుకేషన్ గ్రాంట్, అలాగే కాంప్లిమెంటరీ గ్రూప్ టర్మ్ లైఫ్ కవర్, మొత్తం కుటుంబానికి గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాం." అని సీఎం తెలిపారు.

సంక్షేమంలో ఏపీ టాప్

"అర్హులందరికీ సంక్షేమం అందేలా చర్యలు తీసుకుంటున్నాం. అదే సమయంలో అభివృద్ధిలోనూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని ట్రాక్ చేసేలా సంజీవని ప్రాజెక్టు మొదలు పెట్టాం. యూనివర్సల్ హెల్త్ పాలసీ తెచ్చిన తొలి రాష్ట్రంగా ఏపీ నిలిచింది. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ రూ. 2.5 లక్షల విలువైన ఆరోగ్య బీమాను ఉచితంగా అందిస్తున్నాం. పేదలకు రూ. 2.5 లక్షల నుంచి రూ. 25 లక్షల వరకు అయ్యే వైద్య ఖర్చులను ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ భరిస్తోంది. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. అమరావతి పనులు వేగంగా జరుగుతున్నాయి. 2027 నాటికి పోలవరం పూర్తి చేస్తాం. నీటి భద్రత కల్పిస్తాం. మహాత్ముడి స్ఫూర్తితో హెల్దీ, వెల్దీ, హ్యాపీ ఏపీ కోసం అందరం కలిసి నడుద్దాం." అని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారాయణ, కొలుసు పార్థసారథి, స్వచ్ఛాంధ్ర చైర్మన్ పట్టాభి, పీసీబీ చైర్మన్ కృష్ణయ్య, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మూడు పార్టీలనూ "లోకల్" ముంచేస్తుందా?

విజయవాడ, అక్టోబరు 7, ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థల ఎన్నికలకు పెద్దగా సమయం లేదు. మరో మూడు నెలల్లో ఎన్నికలు జరగాల్సి ఉంది. పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు విడతల వారీగా ఎన్నికలు జరగడానికి రాష్ట్ర ఎన్నికల కమిషన్ సిద్ధమయింది. 2026 జనవరి లేదా మార్చి నెలల్లోనే ఈ ఎన్నికలు ఉండే అవకాశముంది. సాధారణంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీకి అడ్వాంటేజీ ఉంటుంది. అంగబలం, అర్థబలం సమృద్ధిగా ఉండటంతో పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ తమ ప్రాంతంలో కూడా గెలిస్తే మేలు జరుగుతుందని ప్రజలు సహజంగా భావిస్తారు. అందుకే లోకల్ బాడీ ఎన్నికల్లో ఎక్కువగా అధికార పార్టీకి అనుకూలంగా ఫలితాలు వస్తూ ఉంటాయి.. అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఉన్న నేతల మధ్య విభేదాలు ఎన్నికల ఫలితాలను ఏ రకమైన ప్రభావానికి గురి చేస్తాయోనన్న ఆందోళన అందరిలోనూ ఉంది. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేన నేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ అగ్రనేతలు మాత్రం కలసికట్టుగానే ఉన్నారు. కానీ నేతల మధ్యనే సఖ్యత లేదు. అది వాస్తవం. ఏ పార్టీ నియోజకవర్గంలో అధికారంలో ఉంటే మిగిలిన కూటమి పార్టీల్లోని ద్వితీయ శ్రేణి నేతలు వ్యతిరేకిస్తున్నారు. నామినేటెడ్ పదవులు తమకు దక్కకపోవడంతో పాటు పనుల కేటాయింపులో కూడా తమకు ప్రాధాన్యత దక్కడం లేదన్న అసహనం, అసంతృప్తి ఎక్కువగా కనిపిస్తుంది. మద్యం షాపులు, ఇసుక, కాంట్రాక్టు పనులు వంటి విషయాల్లో తమకు అన్యాయం జరుగుతుందని కూటమి నేతలు భావిస్తున్నారు.? అసంతృప్తి.. అసహనం... కూటమి ప్రభుత్వం ఇటు సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తున్నారు. మరొకవైపు అభివృద్ధిని కూడా పరుగులు పెట్టిస్తున్నారు. కానీ నేతల మధ్య సమన్వయం లేమి కూటమి కొంపముంచుతుందేమోనన్న ఆందోళన ఎక్కువగా కనిపిస్తుంది. ఉదాహరణకు పిఠాపురం నియోజకవర్గమే తీసుకుంటే అక్కడ జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే అక్కడ జనసేనలోనే రెండు నుంచి మూడు గ్రూపులున్నాయి. ఇక టీడీపీ, జనసేన క్యాడర్ మధ్య పొసగడం లేదు. ఇలా దాదాపు అన్ని నియోజకవర్గాల్లో ఇదే పరిస్థితి ఉంది. లోకల్ ఎన్నికల్లో దెబ్బతీసి ఎమ్మెల్యేను అధినాయకత్వం ముందు దోషిగా నిలబెట్టాలన్న ప్రయత్నం జరుగుతున్నట్లు కనిపిస్తుందంటున్నారు. అదే జరిగితే కూటమిలోని మూడు పార్టీలకూ స్థానిక సంస్థల ఎన్నికల్లో వెన్నుపోట్లు తప్పవని కూటమి పార్టీ నేతలే అంటుండటం విశేషం. అయితే మరో మూడు నాలుగు నెలల సమయం ఉండటంతో అప్పటికి పరిస్థితి చక్కబడే అవకాశాలున్నాయన్న ఆశలు మాత్రం నేతల్లో కనిపిస్తుంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# విశాఖపట్నంలో ఓజీ కారవాన్ బస్సు స్టార్ హోటల్ రేంజ్‌లో సౌకర్యాలు

విశాఖపట్టణం, అక్టోబరు 7, ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ, ఓజీ డ్రీమ్‌లైనర్ సంస్థ కలిసి విలాసవంతమైన కారవాన్ బస్సులను త్వరలో ప్రవేశపెడుతున్నాయి. విశాఖపట్నం నుండి అరకు, లంబసింగి వంటి పర్యాటక ప్రాంతాలకు ఇవి అద్భుతమైన అనుభూతిని ఇస్తాయి. ఏసీ పడక గదులు, వంటగది, టీవీ, వైఫై వంటి సౌకర్యాలతో రెండు కుటుంబాలు సౌకర్యవంతంగా ప్రయాణించవచ్చు. ఒక్కో వ్యక్తికి రూ.2,500తో రాత్రి బసతో కూడిన ప్యాకేజీలు త్వరలో అందుబాటులోకి రానున్నాయి.ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ, ఓజీ డ్రీమ్‌లైనర్ సంస్థ కలిసి కారవాన్ బస్సులను త్వరలో అందుబాటులోకి తెస్తున్నాయి. ఈ బస్సులు నగర ప్రజలకు అద్భుతమైన పర్యాటక అనుభూతిని ఇస్తాయి. వీటిలో విలాసవంతమైన సౌకర్యాలు ఉంటాయి. పర్యాటక శాఖతో ఒప్పందం తర్వాత నిర్వాహకులు ప్యాకేజీలు ప్రకటిస్తారు. ఈ ఓజీ కారవాన్ బస్సులు స్టార్ హోటళ్లలా ఉంటాయి.. వీటిలో ఏసీ పడక గదులు, విశాలమైన హాళ్లు, వంటగది, మరుగుదొడ్డి వంటి అన్ని సౌకర్యాలు ఉన్నాయి. ప్రయాణికులు ఎంతో సౌకర్యంగా ప్రయాణించవచ్చు. విశాఖపట్నం నుంచి అరకు, పాడేరు, వంజంగి, లంబసింగి, అరసవల్లి, శ్రీకాకుళం, సీతంపేట, అన్నవరం, రాజమహేంద్రవరం, కాకినాడ వంటి అనేక పర్యాటక ప్రాంతాలను ఈ కారవాన్ బస్సులలో సందర్శించవచ్చుఈ ఓజీ కారవాన్‌లను విశాఖలో పర్యాటకులను ఆకర్షించడానికి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ ఓజీ కారవాన్‌లో రెండు కుటుంబాలు ప్రయాణించొచ్చు. అందుకు అవసరమైన వసతులు ఈ కారవాన్‌లలో అందుబాటులో ఉన్నాయి. ఈ ఓజీ బస్సులో కూర్చోవడానికి సోఫాలు, పడకలు, మ్యూజిక్ సిస్టం, వినోదం కోసం రెండు టీవీలు, వైఫై, నచ్చిన ఆహారం వండుకోవడానికి వంటగది కూడా ఉంటుంది. ఒక్కో వ్యక్తి రూ.2,500 చెల్లిస్తే ఈ ఓజీ బస్సులో.. రాత్రి బసతో పాటు రోజంతా ప్రయాణించొచ్చు. పర్యాటకశాఖతో జరిగే ఒప్పందం మేరకు ఈ ధర ఆధారపడి ఉంటుందని చెబుతున్నారు.ఎవరైనా పర్యాటక ప్రదేశాల సందర్శించాలనుకుంటే ఈ కారవాన్ బస్సులు చాలా సౌకర్యంగా ఉంటాయి. కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధుమిత్రులతో కలిసి జాలీ ట్రిప్ వేయొచ్చు. ఈ ఓజీ బస్సులో ఒకేసారి 10 నుంచి 15 మంది వెళ్లిరావొచ్చని చెబుతున్నారు. ఈ ప్యాకేజీలో ఉదయం టిఫిన్ నుంచి రాత్రి భోజనం వరకు సమకూరుస్తారు. అంతేకాదు ఒకవేళ ఎవరికైనా ప్రత్యేకంగా వంటకాలు కావాలంటే ముందుగా చెబితే చేయిస్తాము అంటున్నారు. ఈ ఓజీ కారవాన్‌లో పైలట్‌తో పాటుగా వచ్చిన వారికి పర్యాటక ప్రాంతాల గురించి వివరించేందుకు గైడ్ కూడా అందుబాటులో ఉంటారు.త్వరలోనే ఈ ఓజీ కారవాన్ ప్యాకేజీలు అందుబాటులోకి తెస్తామని చెబుతున్నారు నిర్వాహకులు. ఒకవేళ ఎవరికైనా ఆసక్తి ఉంటే.. లిలిలి.నీతీతిఞజీతీజీలజీనిబ.ఞనీఎ, 94400 30707 నంబరులో సంప్రదించాలని సూచిస్తున్నారు. విశాఖపట్నం నుంచి కారవాన్ టూరిజానికి నిబంధనలు రూపొందిస్తున్నామని చెబుతున్నారు.

ఈ కారవాన్ టూరిజం ప్యాకేజీ ధరలపై త్వరలో క్లారిటీ వస్తుందని.. ఏ ప్రాంతానికి వెళితే, ఎంత ధర చెల్లించాలో నిర్ణయించాలనేది చర్చిస్తున్నామంటున్నారు. ఈ ప్రక్రియ త్వరలోనే పూర్తవుతుందని చెబుతున్నారు. విశాఖపట్నం మాత్రమే కాదు మరికొన్ని పర్యాటక ప్రాంతాల్లో కూడా ఈ కారవాన్ టూరిజం అందుబాటులోకి రానుంది. త్వరలోనే దీనిపై పూర్తిస్థాయిలో క్లారిటీ రానుంది.

# ఏపీలో 'స్క్రబ్‌టైఫస్' కే కలకలం

నెల్లూరు, అక్టోబరు 7, ఆంధ్రప్రదేశ్‌లో 'స్క్రబ్ టైఫస్' కేసులు కలకలం రేపుతున్నాయి. నల్లిని పోలిన చిన్న కీటకం కుట్టడం వల్ల ఈ వ్యాధి వస్తుంది. ముఖ్యంగా చిన్న పిల్లలపై దీని ప్రభావం అధికం. జ్వరం, కండరాల నొప్పి, తలనొప్పి వంటి లక్షణాలుంటాయి. చికిత్స ఆలస్యమైతే మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్‌కు దారితీసి ప్రాణాంతకం కావచ్చు. నెల్లూరు జిల్లాలో నాలుగు కేసులు నమోదయ్యాయి. పరిసరాల శుభ్రత, ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి. లక్షణాలు కనిపిస్తే రక్త పరీక్ష చేయించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.ఏపీలో 'స్క్రబ్ టైఫస్' కేసులు నమోదయ్యాయి.. నల్లిని పోలిన ఒక చిన్న కీటకం కుడితే ఈ స్క్రబ్‌టైఫస్ బారినపడతారు. ఇది ఇళ్లలో పెద్దవాళ్లు, పిల్లలను కుడుతుంది.. కాకపోతే ముఖ్యంగా చిన్న పిల్లలపై దీని ప్రభావం ఎక్కువగా ఉంది. ఇప్పటికే డెంగీ, మలేరియా వంటి జ్వరాలతో ప్రజలు ఇబ్బంది పడుతుండగా.. ఇప్పుడు స్క్రబ్ టైఫస్ టెన్షన్ మొదలైంది. కొండ ప్రాంతాల్లో కనిపించే ఈ కీటకాలు ఇప్పుడు అన్ని చోట్లకూ వ్యాపించాయంటున్నారుఒక కీటకం కుడితే నల్ల మచ్చ వస్తుంది. ఏడు రోజుల పాటు జ్వరం ఉంటుంది. డెంగీ లాగే కండరాల నొప్పి, తలనొప్పి, జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయి. చికిత్స ఆలస్యం అయితే మల్టీ ఆర్గాన్స్ ఫెయిల్యూర్‌కు దారి తీసి కోమాలోకి వెళ్లే ప్రమాదం ఉందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. లక్షణాలను బట్టి యాంటీ బయోటిక్స్‌తో నయం చేయవచ్చు. కొన్నిసార్లు ఐసీయూ చికిత్స కూడా అవసరం అవుతుందని చెబుతున్నారు వైద్యులు.తాజాగా నెల్లూరు జిల్లాలో స్క్రబ్‌టైఫస్ కేసులు నమోదయ్యాయి. కావలి, వెంకటేశ్వరపురం, మనుబోలు, ఎన్టీఆర్‌నగర్‌లో ఈ ఏడాది 4 స్క్రబ్ టైఫస్ కేసులు నమోదయ్యాయి. ముందస్తు జాగ్రత్తగా స్క్రబ్ టైఫస్ బాధిత కుటుంబ సభ్యులతో పాటుగా ఆ చుట్టుపక్కల వారికి ఈ వ్యాధి లక్షణాలు ఉన్నాయా? అని టెస్ట్‌లు చేస్తున్నారు. ఒకవేళ ఎవరికైనా స్క్రబ్ టైఫస్ లక్షణాలను గుర్తిస్తే వెంటనే వారి బ్లడ్ శాంపిల్స్ సేకరించి జీజీహెచ్‌కు పంపుతున్నారు. ఈ టైఫస్ జ్వరం నిర్ధారణ కోసం వీల్‌ఫెలిక్స్ పరీక్ష చేయాలని సూచిస్తున్నారు డాక్టర్లు.ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని.. ముఖ్యంగా పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. ఒకవేళ ఇంట్లో పాత దిండ్లు, పరుపులు, మంచాలు, పరుపులు వంటివి తీసివేయడం మంచిదంటున్నారు. ఈ కీటకాలు రాత్రి వేళల్లో ఎక్కువగా దాడి చేసే అవకాశం ఉందంటున్నారు. అందుకే పిల్లల కాళ్లు చేతులు కప్పి ఉంచేలా దుస్తులు వేయాలని సూచిస్తున్నారు. చెట్లు ఎక్కువగా ఉన్న చోట్ల, వ్యవసాయ భూముల పక్కన నివసించే వారిపై ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. ఈ పురుగులు ఎక్కువగా పొట్ట, బుగ్గలు, ఛాతి, పాదాలపై కుడుతాయి అంటున్నారు.స్క్రబ్ టైఫస్ విషయంలో భయం అవసరం లేదని.. ఈ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పిస్తామంటున్నారు డాక్టర్లు. ఒకవేళ ఎవరికైనా జ్వరం వచ్చి తగ్గకపోతే డెంగీ, టైఫాయిడ్, మలేరియాగా భావించి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని కోరుతున్నారు డాక్టర్లు. ఒకవేళ మచ్చలు కనిపిస్తే వెంటనే స్క్రబ్ టైఫస్ నిర్ధారించేందుకు రక్త పరీక్ష చేయించుకోవాలని సూచిస్తున్నారు. స్క్రబ్ టైఫస్ ప్రాణాంతకం కాదని.. ప్రజలకు ఆందోళన అవసరం లేదని.. కానీ ముందస్తు జాగ్రత్తలు కూడా అవసరం అంటున్నారు.

# సుప్రీంకోర్టులో సీజేఐపై దాడి యత్నం: కేటీఆర్ తీవ్ర ఖండన

### ప్రజాస్వామ్య మూలాలపై దాడి అంటూ వ్యాఖ్య

### ఎక్స్ లో పోస్ట్ చేసిన కేటీఆర్

హైదరాబాద్ సుప్రీంకోర్టులో సీజేఐ గవాయ్ పై దాడికి ప్రయత్నించడాన్ని బీఆర్‌ఎస్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య మూలాలపై దాడి అంటూ వ్యాఖ్యానించారు. మన దేశంలో అసహనం అత్యున్నత స్థాయికి చేరుకుంది. దీనికి నిన్న సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి గవాయిపై దాడి జరగడం ఒక దారుణమైన సంకేతం. ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయిపై జరిగిన దాడి యత్నాన్ని తీవ్రంగా, నిర్ద్వంద్వంగా ఖండిస్తున్నానని అన్నారు. న్యాయవ్యవస్థ గౌరవంపై జరిగిన ఈ సిగ్గుచేటైన దాడి కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదు, ఆ వ్యవస్థపైనే జరిగిన దాడి. విశ్వాసం , మతం వంటి సున్నితమైన అంశాలపై ఎలాంటి విభేదం ఉన్నా కూడా హింసను సమర్థించదు. ఇటువంటి దాడులు ప్రజాస్వామ్యం యొక్క మూలాలకే ముప్పు కలిగిస్తుందని అన్నారు.

# నేను దేవుణ్ని... అమ్మను దేవుడి దగ్గరకు పంపించా...

కడప, అక్టోబరు 7, వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరు ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తల్లిని చంపిన యశ్వంత్ రెడ్డి మానసిక పరిస్థితిపై అనుమానాలు తలెత్తుతున్నాయి. యశ్వంత్ రెడ్డి మానసిక సమస్యలతో బాధపడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. పోలీసుల విచారణలో కూడా తాను దేవుడిని అని.. ఆ విషయం అమ్మ నమ్మకపోవటంతోనే తల్లిని దేవుడి వద్దకు పంపించానంటూ యశ్వంత్ రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది. అల్లారుముద్దుగా పెంచిన కొడుకే తన పాలిట కాలయముడు అవుతాడని ఊహించలేకపోయిన ఆ కన్నతల్లి ఉదంతం ఇప్పుడు సంచలనంగా మారింది.వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరులో తల్లిని చంపిన తనయుడి కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. యశ్వంత్ కుమార్ రెడ్డి మానసిక స్థితి సరిగా లేదని వార్తలు వస్తున్నాయి. అయితే తాను దేవుణ్ని అంటే నమ్మలేదనే తల్లిని చంపినట్లు యశ్వంత్ కుమార్ రెడ్డి పోలీసుల విచారణలో చెప్పినట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే..ప్రొద్దుటూరులోని శ్రీరామ్‌నగర్‌కు చెందిన విజయభాస్కర్‌రెడ్డి, లక్ష్మీదేవి దంపతుల ఏకైక సంతానం యశ్వంత్ కుమార్ రెడ్డి. లక్ష్మీదేవి ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. ఒక్కడే కొడుకు కావటంతో యశ్వంత్ కుమార్ రెడ్డిని గారాబంగా పెంచారు ఆ దంపతులు. కొడుకును బాగా చదివించి ప్రయోజకుడిని చేయాలనే ఉద్దేశంతో చెన్నైలో ఇంజినీరింగ్ చదివించారు. ఇంజనీరింగ్ పూర్తి కాగానే యశ్వంత్ కుమార్ రెడ్డి.. ఉద్యోగాన్వేషణలో భాగంగా హైదరాబాద్‌కు పంపించారు. ప్రతి నెలా ఖర్చుల కోసం డబ్బులు పంపించేవారు.ఈ క్రమంలోనే ఈ మధ్యనే ఒకసారి మూడు వేలు పంపించగా.. కొన్ని రోజులకే మరో పదివేలు కావాలని యశ్వంత్ రెడ్డి అడగటంతో తల్లిదండ్రులు నిరాకరించారు. దీంతో తల్లి మీద కోపం పెంచుకున్న యశ్వంత్ రెడ్డి.. ఆదివారం ఉదయం హైదరాబాద్ నుంచి ప్రొద్దుటూరు చేరుకుని తల్లితో గొడవ పడ్డాడు. తండ్రిని గదిలో బంధించి తల్లి గొంతుకోసి దారుణంగా హత్య చేశాడు. కూరగాయలు కోసే కత్తితో కన్నతల్లి గొంతుకోసిన యశ్వంత్ రెడ్డి.. ఆ తర్వాత లక్ష్మీదేవి వరండాలోకి ఈడ్చుకుని వచ్చి పడేశాడు. ఆ తర్వాత తలుపులు బిగించుకుని టీవీలో పాటలు వింటూ కూర్చున్నాడు.మరోవైపు ఉద్యోగ ప్రయత్నాల కోసం హైదరాబాద్ చేరిన యశ్వంత్ రెడ్డి.. ఇన్నేళ్లు హైదరాబాద్‌లో ఒక్కడే రూమ్‌లో ఉంటున్నట్లు బంధువులు చెప్తున్నారు. ప్రతినెలా యశ్వంత్ ఖర్చుల కోసం ఇంటి నుంచి డబ్బులు పంపేవారని చెప్తున్నారు. అయితే యశ్వంత్ మానసిక స్థితిలో మార్పును గమనించిన అతని తల్లిదండ్రులు.. ఇంటికి వచ్చేయాలని కోరినా అతను వినిపించుకోలేదంటున్నారు. కేవలం డబ్బుల కోసం మాత్రమే యశ్వంత్ తన తల్లిదండ్రులకు ఫోన్ చేసేవాడని తెలిసిందిమరోవైపు హైదరాబాద్ నుంచి ఆదివారం ఉదయం ప్రొద్దుటూరులోని ఇంటికి చేరుకున్న యశ్వంత్ రెడ్డి.. వచ్చిన వెంటనే తల్లితో గొడవ పడినట్లు తెలిసింది. తాను దేవుణ్ని అని.. అడిగినప్పుడు డబ్బులు ఇవ్వాలంటూ లక్ష్మీదేవితో గొడవపడినట్లు సమాచారం. పోలీసుల విచారణలోనూ యశ్వంత్ రెడ్డి ఇదే విషయాన్ని చెప్పినట్లు తెలుస్తోంది. తాను దేవుడిని అంటే తల్లి నమ్మడం లేదని.. అందుకే దేవుడి వద్దకు పంపించానని యశ్వంత్ చెప్పినట్లు సమాచారంఈ క్రమంలోనే యశ్వంత్ రెడ్డి మానసిక స్థితిగతులపై పోలీసులు దృష్టి సారించినట్లు సమాచారం. హైదరాబాద్‌లో అతను ఉన్న పరిస్థితులు.. గతంలో మానసిక సమస్యలతో ఎప్పుడైనా ఇబ్బందులు పడ్డారా అనే విషయాలపై ఆరా తీస్తున్నట్లు తెలిసింది. మొత్తంగా ఒక్కగానొక్క కొడుకు అంటూ గారాబంగా పెంచిన కన్నతల్లినే.. ఓ కొడుకు అమానుషంగా గొంతుకోసి హత్య చేయడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది.

# సంక్షేమ పథకాలు కలిసొస్తాయా

విజయవాడ అక్టోబరు 7, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాను అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే తిరిగి ఎన్నికలు ఎప్పుడు జరిగినా గట్టెక్కిస్తాయని భావిస్తున్నట్లుంది. అందుకే ఆయన పదే పదే సంక్షేమం పదాన్ని వల్లె వేస్తున్నారు. అభివృద్ధి అన్న మాట కంటే ఎక్కువగా సంక్షేమం అనే పదమే ఎక్కువ సార్లు ఆయన నోట వినిపిస్తుంది. గత పదిహేను నెలల కాలంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసింది. పింఛన్లను నాలుగు వేల రూపాయలకు పెంచడంతో పాటు, మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, మహిళలకు ఉచిత బస్సు, ఆటో డ్రైవర్లకు పదిహేను వేల రూపాయలు వంటి పథకాలను అమలు చేశారు. వీటితో పాటు తల్లికి వందనంతో పాటు అన్నదాతకు అండగా నిలుస్తూ అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేశారు. సంక్షేమం విషయంలో చంద్రబాబు ను ఎవరూ తప్పుపట్టలేరు. గత మూడు దఫాలుగా... నిజానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గత మూడు దఫాలు సంక్షేమం అమలు చేసిన దానికంటే ఎక్కువగా ఈ టర్మ్ లో అమలు చేసి చూపుతున్నారు. గతంలో మూడు దఫాలు ఆయన విజన్ తో పనిచేసేవారు. సంక్షేమం అనేది ఆయనకు లీస్ట్ ప్రయారిటీగా ఉండేది. రాష్ట్ర భవిష్యత్ అంటూ సుదూర దృష్టితో ఆలోచించి నిర్ణయాలు తీసుకునే వారు. కానీ ఈసారి మాత్రం చంద్రబాబు నాయుడు అందుకు భిన్నంగా కనిపిస్తున్నారు. కార్యకర్తల సంక్షేమాన్ని కూడా పూర్తిగా పక్కన పెట్టేశారు. ఇప్పుడంతా సంక్షేమ మంత్రమే ఆయన నోటి నుంచి వినిపిస్తుండటం ఒకింత పార్టీ నేతలకు ఆశ్చర్యం కలిగిస్తుంది. చంద్రబాబు నాయుడు తన పై ఉన్న అపవాదును చెరిపేసుకునే ప్రయత్నంలో ఉన్నట్లు కనిపిస్తుంది. ఎందుకంటే చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు అమలు చేయరు అన్న వారి నోళ్లను మూయించడానికే సంక్షేమాన్ని భారమైనా భుజానకెత్తుకున్నారంటున్నారు.అయితే సంక్షేమాన్ని అమలు చేసిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి మాత్రమే రెండోసారి విజయం సాధించారు. పొరుగు రాష్ట్రమైన తెలంగాణలోనూ అనేక సంక్షేమ పథకాలను ఇబ్బడి ముబ్బడిగా అమలు చేసిన కేసీఆర్ ను కూడా ప్రజలు ఓడించారు. ఇక గత ప్రభుత్వ హయాంలో దాదాపు 2.75 లక్షల కోట్ల రూపాయలను లబ్దిదారుల ఖాతాల్లో జమ చేశానని జబ్బలు చరుచుకున్న జగన్ ను కూడా పక్కన పెట్టేశారు. అంటే సంక్షేమం ఎప్పటికప్పుడు టర్న్ అవుతుందా? అన్నది మాత్రం ఇక్కడ అర్థం కావడం లేదు. ఎవరు అధికారంలోకి వచ్చినప్పటికీ గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల కంటే ఒకింత ఎక్కువే ఇవ్వాల్సి ఉంటుంది. కోతలు పెట్టడానికి వీలుండదని భావించి ప్రజలు మార్పును కోరుకుంటే సంక్షేమ మంత్ర పనిచేయదని చెప్పాలి. అందుకే చంద్రబాబు పదే పదే సంక్షేమం నినాదాన్ని అందుకున్నప్పటికీ ఫలితాలు మాత్రం చివర వరకూ చెప్పలేమన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. రానురాను రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు దిగజారిపోవడమే తప్పించి పెరగడం జరగదని తెలిసినా పాలకులు మాత్రం సంక్షేమం వైపునకు పరుగులు తీయడం కొన్నివర్గాల నుంచి పెదవి విరుపులు వినిపిస్తున్నాయి.

# ఉత్తరాంధ్రపై జగన్ గురి



విశాఖపట్టణం, అక్టోబరు 7, ఉత్తరాంధ్ర పై జగన్మోహన్ రెడ్డి ఫోకస్ పెట్టారా? పార్టీని బలోపేతంపై దృష్టి పెట్టారా? వచ్చే ఎన్నికలను టార్గెట్ చేసుకున్నారా? అత్యధిక స్థానాలు కైవసం చేసుకునేందుకు ఇప్పుడే వ్యూహం రూపొందిస్తున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. 2029 ఎన్నికల్లో ఉత్తరాంధ్రలో ఎక్కువ సీట్లు తెచ్చుకుంటేనే వైసీపీకి ఛాన్స్ ఉంటుంది. లేకుంటే మాత్రం ఇబ్బందికరమే. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మూడు ఎన్నికలను ఎదుర్కొంది. అందులో రెండింట దారుణ పరాజయం చవిచూసింది. 2019లో జగన్ ప్రభంజనంలో సైతం.. ఉత్తరాంధ్రలో ఆరు సీట్లను గెలుచుకుంది తెలుగుదేశం పార్టీ. కానీ 2024 ఎన్నికలకు వచ్చేసరికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేవలం రెండు స్థానాలకే పరిమితమైంది ఉత్తరాంధ్రలో. అందుకే మరోసారి ఆ పరిస్థితి రాకుండా ఉండాలంటే కచ్చితంగా ఉత్తరాంధ్రలో మెజారిటీ సీట్లను కైవసం చేసుకోవాలని చూస్తున్నారు జగన్మోహన్ రెడ్డి.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాయలసీమ అండదండగా నిలుస్తూ వస్తోంది. అక్కడ 70కి పైగా అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. 2014లో వైసీపీకి అక్కడ మెజారిటీ వచ్చింది. 2019లో స్వీప్ చేసింది. 2024లో మాత్రం ఓ ఏడు స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. అందుకే వచ్చే ఎన్నికల్లో రాయలసీమలో మెజారిటీ సీట్లు దక్కించుకొని.. ఉత్తరాంధ్రలో మెరుగైన స్థానాలు పొందితే.. మ్యాజిక్ ఫిగర్ దాటవచ్చు అన్నది జగన్మోహన్ రెడ్డి అంచనా. అయితే ఎట్టి పరిస్థితుల్లో ఉత్తరాంధ్రలో వచ్చే స్థానాలను అనుసరించి మాత్రమే వైసిపి అధికారంలోకి వచ్చే పరిస్థితి ఉంటుంది. అందుకే మూడున్నర ఏళ్ల ముందే ఉత్తరాంధ్రలో పార్టీని బలోపేతం చేసే పనిలో పడ్డారు జగన్మోహన్ రెడ్డి. అందుకే సీనియర్లను యాక్టివ్ చేస్తున్నారు.ఉత్తరాంధ్రలో 34 అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. అందులో ఓ 20 స్థానాలపై గురిపెట్టినట్లు సమాచారం. ఉత్తరాంధ్రలో సీనియర్లుగా బొత్స సత్యనారాయణ,ధర్మాన ప్రసాదరావు, తమ్మినేని సీతారాం, ధర్మాన కృష్ణ దాసు వంటి సీనియర్లు ఉన్నారు. వారితోనే ఈసారి రాజకీయం చేసి ఉత్తరాంధ్రను దక్కించుకోవాలని చూస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. అందులో భాగంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటు పరాన్ని నిరసిస్తూ నర్సీపట్నంలో ఆందోళన చేయనున్నారు. మొత్తం ఉత్తరాంధ్రను ఆకట్టుకునేలా భారీ ప్లాన్ రూపొందించారు. విశాఖలో భారీగా పరిశ్రమల ఏర్పాటు జరుగుతోంది. పెట్టుబడులు కూడా వస్తున్నాయి. అది కచ్చితంగా కూటమికి ప్లస్ అవుతుంది. అందుకే ఈ పరిశ్రమల ఏర్పాటుకు జరుగుతున్న భూ సమీకరణ, ప్రభుత్వ భూముల కేటాయింపులో జరుగుతున్న లోపాలపై పోరాటం చేయాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. తద్వారా కూటమి దూకుడుకు కళ్లెం వేయడంతో పాటు పార్టీని కొంతవరకు నిలబెట్టవచ్చని భావిస్తున్నారు. ఆయన ప్రయత్నాలు మరి ఎంతవరకు వర్కౌట్ అవుతాయో చూడాలి.

## ఆర్టీసీ చార్జీల పెంపుపై బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల నిరసన

హైదరాబాద్ పెరిగిన ఆర్టీసీ చార్జీలపై బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు నిరసనకు దిగారు. వారంతా ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. బస్సులోని ప్రయాణికులతో మాట్లాడారు. సుధీర్రెడ్డి, ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్ తదితరులు పెంచిన ఛార్జీలను తగ్గించాలని నినాదాలు చేసారు.

# చేశాం... చెప్పుకోలేకపోయాం

కడప అక్టోబరు 7, మేం చేసింది చెప్పుకోలేకపోయాం. ప్రజలకు అన్నీ చేశాం కానీ? వాటిని ప్రచారం చేసుకోలేకపోయాం.. ఇటీవల జగన్మోహన్ రెడ్డి పార్టీ శ్రేణుల వద్ద వ్యక్తం చేసిన బాధ ఇది. అయితే ఆయన బాధకు కారణం కూటమి ప్రభుత్వం చర్యలు. ఒకవైపు అభివృద్ధి చేస్తోంది. మరోవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. ఎక్కడా ఆర్భాటం చేయడం లేదు. కానీ ప్రజల్లోకి కూటమి ప్రభుత్వం పనులు వెళుతున్నాయి. ప్రజల నుంచి సానుకూలత వస్తోంది. అలాగని వైసీపీ మాదిరిగా వాలంటీర్లు లేరు. ఐ ప్యాక్ లాంటి టీం కూడా లేదు. అయినా సరే కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ప్రజల్లోకి వెళుతున్నాయి. దీనిని చూసి జగన్మోహన్ రెడ్డి తలలు పట్టుకుంటున్నారు. అయితే అప్పటికీ, ఇప్పటికీ ఆయన తేడా గుర్తించలేకపోవడం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి లోటు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో వాలంటీర్లు ఉండేవారు. ప్రతి 50 కుటుంబాల బాధ్యతలను చూసేవారు. వారే ప్రతినెలా ఒకటో తేదీన పింఛన్లు పంపిణీ చేసేవారు. చక్కటి చిరునవ్వుతో లబ్ధిదారులను పలకరించేవారు. అయితే ఆ పింఛన్ అందిస్తోంది వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కాదని.. అసలు ప్రజా ప్రతినిధులతో సంబంధం లేదని.. వాలంటీర్ల చొరవతోనే తమకు పింఛన్లు అందుతున్నాయని భావించేవారు లబ్ధిదారులు. అస్సలు పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యేలు, మంత్రుల జోక్యం ఉండేది కాదు. అయితే ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో అలా కాదు. సీఎం చంద్రబాబు ప్రతినెలా ఒకటో తేదీన ఏదో ఒక జిల్లాకు వెళ్తున్నారు. స్వయంగా పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. ఎమ్మెల్యేలతో పాటు మంత్రుల సైతం ప్రజల్లోకి వెళ్లి పింఛన్లు అందించగలుగుతున్నారు. తద్వారా సంక్షేమ పథకాలు బాగానే అమలు చేస్తున్నామని.. బాధ్యతగా పర్యవేక్షిస్తున్నామని ప్రజలకు సంకేతాలు పంపగలుగుతున్నారు.ఆటోడ్రైవర్ల సేవలో పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడంలో కూటమి ప్రభుత్వం సక్సెస్ అయ్యింది. విజయవాడలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆటోల్లోనే ప్రయాణించి వేదిక వద్దకు చేరుకున్నారు. వేలాది మంది ఆటో డ్రైవర్ల సమక్షంలో పథకాన్ని ప్రారంభించారు. వీలున్నంతవరకు ఎటువంటి హడావిడి లేకుండా.. ఆటో డ్రైవర్లతో మమేకం అయ్యారు. జిల్లా కేంద్రాల్లో మంత్రులు, నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యేలు కార్యక్రమాన్ని దిగ్విజయంగా జరిపించారు. ప్రజల కోసం కూటమి ప్రభుత్వం ఏదో చేస్తుందన్న ఆలోచనను ప్రజల్లోకి పంపగలిగారు.అయితే జగన్మోహన్ రెడ్డి మాత్రం తాము ఎన్నో చేశామని.. చెప్పుకోలేకపోయామన్న బాధ వెనుక.. కూటమి ప్రభుత్వ చర్యలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అప్పట్లో ప్రభుత్వ పథకం అమలు చేసిన క్రమంలో మీడియాకు ప్రకటనలు ఇచ్చేవారు. వాలంటీర్లతో పని పూర్తి చేయించేవారు. తాను మాత్రం తాడేపల్లిలో బటన్ నొక్కేవారు. ఎమ్మెల్యేలతో పాటు మంత్రులకు, ముఖ్య నాయకులకు ఎటువంటి పని లేకుండా చేసేవారు. ఆ విషయాన్ని మరిచి తాము అన్నీ చేశామని.. కానీ చెప్పుకోలేకపోయామన్న బాధ పడుతున్నారు. కానీ అసలు విషయాన్ని గ్రహించారు కానీ.. ఆయన ఎట్టి పరిస్థితుల్లో చెప్పుకోలేరు.

# కోనసీమలో కొబ్బరి చెట్లు ఏమౌతున్నాయి...

కాకినాడ, అక్టోబరు 7, కోనసీమ పేరు చెప్పగానే ముందుగా గుర్తొచ్చేది పచ్చని కొబ్బరి చెట్లు. రోడ్డు.. ఆ రోడ్డుకు ఇరువైపులా ఉండే కొబ్బరి చెట్లు.. వాటి మధ్యన ప్రయాణం.. మనసుకు ఓ ప్రశాంతత. కానీ కోనసీమలో ఇప్పుడు ఆ కొబ్బరి చెట్లు కనుమరుగువతున్నాయి. కన్నకొడుకులా పెంచుకున్న ఆ కొబ్బరి చెట్లు వాడిపోతున్నాయి.. ఆ తర్వాత కూలిపోతున్నాయి. దీంతో ఆ రైతుల ఆవేదన అంతా ఇంతా కాదు. అసలింతకీ.. కొబ్బరి చెట్లు ఎందుకు కూలుతున్నాయి? దానికి కారణం ఏంటి? అసలేం జరుగుతోంది? సముద్రపు నీరు చేరడంతో కుళ్లిపోతున్న కొబ్బరి చెట్లు.. కోనసీమలోని కొబ్బరి చెట్లు చనిపోతుండటంతో ఇప్పుడు ప్రత్యక్షంగా 10 గ్రామాలు.. పరోక్షంగా 20 గ్రాముల రైతులు నష్టపోతున్నారు. దీనికి కారణం శంకర గుప్తం డ్రైనేజీ. వైనతేయ నదీ పాయలో సముద్రం పోటు సమయంలో వచ్చిన నీరు శంకర గుప్తం డ్రైనేజీ ద్వారా చింతలపూడి గ్రామం వరకు వెనక్కి రావడంతో కొబ్బరి తోటలలో ఆ సముద్రపు నీరు నిలిచిపోతుంది. శంకరగుప్తం మేజర్ డ్రైనేజీ వైనతేయ నది లింక్ ఉంది. శంకరగుప్తం డ్రైయిన్‌కి ప్రధానంగా నాలుగు లింక్ డ్రైనేజీలు ఉన్నాయి. ఒకటి అంతర్వేది, రెండు వేప చెట్టు డ్రెయిన్, పోలవరం డ్రెయిన్, నాలుగు ముత్యాల పేట డ్రెయిన్. ఈ నాలుగు డ్రెయిన్‌ల నుంచి వచ్చే నీరు వల్ల గ్రామాలు దెబ్బతింటున్నాయి. దీనికి అధ్యయనం చేయడానికి హార్టికల్చర్, అగ్రికల్చర్, బి డబ్ల్యూ టి, స్కాలర్స్, ఫిలాసఫర్స్, సైంటిస్టులు వచ్చారు.. వచ్చారు చూసారు వెళ్లారు గాని ఎవ్వరు నివేదికలు ఇవ్వలేదంటున్నారు గ్రామస్తులు. ాఔఉఅ రిగ్గుల వేస్ట్ ఆయిల్ సముద్రంలో కలుస్తోందని ఆరోపణలు.. ాఔఉఅ రిగ్గులు గ్రామాల చుట్టుపక్కల ఎక్కువగా ఉండటంతో వాటి నుండి వచ్చే వేస్ట్ ఆయిల్ అంత సముద్రంలోకి విడిచి పెడుతున్నారని చెబుతున్నారు. సముద్రపు నీరు పూర్తిగా కలుషితమవుతుందన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ఇకపై తాము ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని చెబుతున్నారు. కోనసీమ నుంచి ఆర్మీలో పని చేస్తూ దేశానికి సేవలందిస్తున్నారు రాజేష్. మరో ఏడాదిలో రిటైర్‌మెంట్ తీసుకుని స్వస్థలానికి వచ్చి తన కొబ్బరి తోట చూసుకుందామనుకునేది ఆయన ఆలోచన. కానీ ఇప్పుడు తన తోటకు వస్తే దుఃఖం వస్తుందంటున్నారు. నేల కూలిన కొబ్బరి చెట్లను చూసి గుండె బరువెక్కుతుందని ఆవేదన చెందుతున్నారు. కొబ్బరిపై ఆధారపడ్డ పరిశ్రమలు మూతపడ్డాయన్న రైతులు.. కోనసీమ కొబ్బరి రైతులు ఇలాంటి గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నారని 2014 ఇప్పటివరకు అలుపెరుగని పోరాటం చేస్తున్నారు అదే గ్రామానికి చెందిన దొరబాబు అనే వ్యక్తి. కొబ్బరికాయలు ఎక్స్‌పోర్ట్ చేయడం.. కొబ్బరి తాడును తయారు చేయడం.. ఇలా అనేక పరిశ్రమలు ఇప్పుడు ఈ ప్రాంతంలో మూతపడ్డాయంటున్నారు. ఆదాయం లేక చాలా మంది పూర్తిగా గ్రామాన్ని వదిలి వలస వెళ్లే పరిస్తితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆయన.

రాజోలు నియోజకవర్గంలో అనేక గ్రామాలలో ాఔఉఅ రిగ్గులు ఉన్నాయి. వీటి నుంచి వచ్చిన వ్యర్థ ఆయిల్‌ని సముద్రంలోకి వదులుతున్నారని చెబుతున్నారు. ప్రస్తుతం సముద్ర నీరు కూడా పూర్తిస్థాయిలో రంగు మారిపోయిందని.. విషపూరితంగా మారిపోయిందంటున్నారు.

ఆ నీరే కొబ్బరి చెట్ల మధ్యలోకి రావడం వల్లే పూర్తిస్థాయిలో కుళ్ళిపోతున్నాయని చెబుతున్నారు. న్యాయం జరగకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తామన్న రైతులు కోనసీమ కొబ్బరి చెట్ల వినాశనానికి కారణమవుతున్న శంకరగుప్తం డ్రైయిన్‌కి సంబంధించి పూర్తిగా విశ్లేషణ చేపడితే.. ఇది మొత్తం 22 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. 1990లలోనే ఈ కాలువ నిర్మాణానికి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అయితే 2014లో చేపట్టిన డ్రెడ్జింగ్ పనులు ఇప్పుడు తమకు శాపాలుగా మారాయి అంటున్నారు ఈ ప్రాంతవాసులు.

16 కిలోమీటర్లు డ్రెడ్జింగ్ చేయాల్సింది.. 8 కిలోమీటర్లు చేసి వదిలేశారని చెబుతున్నారు. ఇప్పటికైనా పూర్తి స్థాయిలో చర్యలు చేపడితే సమస్య పరిష్కారమవుతుందని.. లేదంటే తాము ఇక పోరు బాట పడతామని చెబుతున్నారు.

# కుక్కునూరు లో అర్ధరాత్రి వేళ అధికారుల రాకతో

## పరారైన ఇసుక అక్రమార్కులు

ఏలూరు జిల్లా కుక్కునూరు మండలంలో అర్ధరాత్రి ఇసుక అక్రమ రవాణాకు ఇసుక మాఫియా ప్రయత్నం చేసింది. పాములేరు నదీ పరీవాహం నుంచి ఇసుక అక్రమంగా సేకరించి అంతరాష్ట్ర సరిహద్దులు దాటించేందుకు సిద్ధపడ్డారు. కుక్కునూరు మండల రెవెన్యూ, పోలీస్ అధికారులు సమాచారం అందుకుని రంగంలోకి దిగారు. వాచర్స్ సహకారంతో పోలీస్ వస్తున్నారన్న సమాచారంతో అప్రమత్తం అయి అక్రమార్కులు తప్పించుకున్నారు.

# ఎకరం రూ.177 కోట్లు

హైదరాబాద్, అక్టోబరు 7, హైదరాబాద్‌లోని రాయదుర్గం ప్రాంతంలో భూమి వేలం రికార్డు సృష్టించింది. రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో ఎకరానికి రూ.177 కోట్లు చొప్పున భూమి పలికింది. టీజీఐఐసీ నిర్వహించిన ఈ వేలంలో, మొత్తంగా ఏడు ఎకరాల 67 సెంట్ల భూమిని ఎంఎస్ఎన్ రియాలిటీస్ అండ్‌న్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చేజిక్కించుకుంది. ఈ సంస్థ మొత్తం రూ.1,357 కోట్లకు ఈ భూమి సొంతం చేసుకుంది. టీజీఐఐసీ అధికారుల ప్రకారం, ఈ వేలం రూ.1,357 కోట్లతో పూర్తి అయింది. రాయదుర్గం నాలెడ్జ్ సిటీ, హైదరాబాద్ షెడ్యూల్డ్ ఏరియాలో భాగంగా ఉన్న ఈ ప్రాంతం, ఐటీ, ఫార్మా, బయోటెక్ వంటి కంపెనీల కార్యాలయాలకు అనుకూలంగా ఉంది. గతంలో రాయదుర్గంలో ఎకరానికి రూ.100-120 కోట్ల వరకు పలికేవి. ఈ సారి భారీగా పెరిగాయి. ఈ వేలంలో పాల్గొన్న మరో కొన్ని సంస్థలు కూడా పోటీ పడ్డాయి, కానీ ఎంఎస్ఎన్ రియాలిటీస్ అత్యధిక బిడ్‌తో విజయం సాధించింది. రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో ఉన్న ఈ భూమి, టీజీఐఐసీ అభివృద్ధి చేస్తున్న ఇండస్ట్రియల్ పార్క్‌లో భాగం. వేలం ప్రక్రియలో మొత్తం 7.67 ఎకరాల భూమి వేలం వేశారు. ఎకరానికి రూ.177 కోట్లు ధర నిర్ణయమై, మొత్తం మొత్తంగా రూ.1,357 కోట్లు వసూలైంది. ఈ ధరలో భూమి అభివృద్ధి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సౌకర్యాలు కూడా చేరుతాయి. ఐటీ కారిడార్ మధ్యలో నాలెడ్జ్ సిటీ, ఫార్మా సిటీ, ఐటీ పార్కుల మధ్య ఈ స్థలం ఉంటుంది. తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా అభివృద్ధి చేయాలని ప్లాన్. గత రెండు సంవత్సరాలుగా ఇక్కడ భూమి ధరలు రెండు రెట్లు పెరిగాయి. ఈ వేలం ద్వారా ప్రభుత్వానికి విపులమైన ఆదాయం లభించడంతో, మరిన్ని ఇన్‌ఫ్రా ప్రాజెక్టులకు మార్గం సుగమమవుతుందని అధికారులు భావిస్తున్నారు. ఎంఎస్ఎన్ రియాలిటీస్ అండ్‌న్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ. ఈ సంస్థ గతంలో కూడా రాయదుర్గం ప్రాంతంలో పెద్ద భూములు కొనుగోలు చేసి, కమర్షియల్, రెసిడెన్షియల్ ప్రాజెక్టులు అభివృద్ధి చేసింది. ఈ కొత్త భూమిపై ఐటీ పార్కులు, కార్పొరేట్ ఆఫీసులు నిర్మించే అవకాశం ఉంది. టీజీఐఐసీ ఎండీ శశాంక మాట్లాడుతూ.. తాజా ధర రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో మునుపటి రికార్డులను బద్దలు కొట్టిందని తెలిపారు. 2022లో కోకాపేట నియోపోలీస్‌లో జరిగిన వేలంలో ఎకరాకు రూ.100.75 కోట్లు గరిష్ఠ ధర పలికిన రికార్డును.. ఈ రాయదుర్గం నాలెడ్జ్ సిటీ వేలం అధిగమించింది. కొత్త రికార్డు ధర రూ.177 కోట్లు కావడంతో.. ఇది గత కోకాపేట ధర కంటే దాదాపు 75% అధిక వృద్ధిని సాధించినట్లు ఆయన వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం పారదర్శక, వ్యాపారానుకూల వాతావరణాన్ని నిర్మిస్తోందని.. పెట్టుబడిదారులు హైదరాబాద్ భవిష్యత్తుపై ఉంచిన నమ్మకానికి ఈ వేలం నిదర్శనమని శశాంక పేర్కొన్నారు. ఈ వేలాన్ని జేఎల్ఎల్ ఇండియా, ఎంఎస్టీసీ సంస్థల భాగస్వామ్యంతో పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు.ఒకవైపు రాయదుర్గంలో వాణిజ్య భూములకు భారీ ధరలు పలకగా.. కుత్బుల్లాపూర్ పరిధిలోని చింతల్‌లో నివాస భూములు సైతం రికార్డు స్థాయి ధరలను నమోదు చేశాయి. సోమవారం జరిగిన బహిరంగ వేలంలో 513 చదరపు గజాల విస్తీర్ణంలోని ఒక ప్లాట్‌కు చదరపు గజం (చ.గ.) ధర రూ.1.14 లక్షలు పలికింది. హెచ్ఐజీ కేటగిరీకి చెందిన మరో ప్లాట్ చ.గ. రూ.లక్షకు అమ్ముడైంది. ఈ వేలంలో మొత్తం 18 ఓపెన్ ప్లాట్లు, 4 ఫ్లాట్లకు గాను హౌసింగ్ బోర్డుకు రూ.44.24 కోట్ల ఆదాయం లభించింది. వేలంలో పాల్గొన్న 27 మంది బిడ్డర్ల కారణంగా చ.గ. సగటు ధర రూ.91,947గా నమోదైంది. ఈ డబుల్ రికార్డులతో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ మరింత జోరును సంతరించుకుంది.

# తొక్కిసలాట...

## విజయ్ తో కమలం సంప్రదింపులు

చెన్నై, అక్టోబరు 7, (న్యూస్ పల్స్) కరూర్ తొక్కిసలాట ఘటన తర్వాత తమిళనాడు రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. తొక్కిసలాట ఘటన తర్వాత తమిళ వెట్రి కళగం (టీవీకే) అధినేత, నటుడు విజయ్‌తో బీజేపీ సంప్రదింపులు జరిపినట్టు విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. వచ్చే ఏడాది జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తన అవకాశాలను మెరుగుపరుచుకోవడానికి కాషాయ పార్టీ విజయ్ భారీ అభిమానులను వినియోగించుకోడానికి కృషి చేస్తోందని వర్గాలు సూచించాయి. టీవీకే నాయకత్వంతో సంప్రదింపులు జరిపిన బీజేపీ సీనియర్ నేత ఒకరు.. డీఎంకే అన్యాయంగా విజయ్‌ను టార్గెట్ చేసుకుంటే ఆయన ఒంటరికాదని చెప్పినట్టు తెలుస్తోంది. మరోవైపు, ఈ ఘటనపై సీబీఐ విచారణ కోరుతూ టీవీకే వేసిన పిటిషన్‌ను మద్రాసు హైకోర్టు తోసిపుచ్చింది.డీఎంకేను ఇరుకునపెట్టాలని భావిస్తోన్న బీజేపీ.. తన రాజకీయ భవిష్యత్తును అగమ్యగోచరంలో పడేసిన కరూర్ తొక్కిసలాట ఘటన నుంచి బయటపడటానికి విజయ్ కాస్త ఓర్పు పాటించాలని సలహా ఇచ్చినట్టు సమాచారం. మరోవైపు, ఈ విషాద ఘటన అనంతరం తనకు మద్దతు తెలిపిన రాజకీయ నాయకులకు విజయ్ కృతజ్ఞతలు తెలిపారు. కాగా, బీజేపీతో పాటు కాంగ్రెస్ కూడా టీవీకేతో సంప్రదింపులు జరిపిందని సమాచారం. ఇది, రాష్ట్ర రాజకీయాల్లో దశాబ్దాలుగా ఆధిపత్యం చెలాయిస్తున్న ద్రావిడ ప్రధాన పార్టీలు డీఎంకే, అన్నాడీఎంలకు గండికొట్టి జాతీయ పార్టీలు తమ ఉనికిని చాటుకోడానికి ఈ పరిణామాన్ని అవకాశంగా చూస్తున్నాయని సూచిస్తుంది.పరిణామాలు తమిళనాడు రాజకీయ ముఖచిత్రాన్నే మార్చే అవకాశాలు ఉన్నాయి. వచ్చే ఎన్నికల్లో ఒంటరిగానే పోటీచేస్తానని ప్రకటించిన విజయ్.. తాజా పరిణామాలో తన వ్యూహాన్ని మార్చుకునే అవకాశం ఉంది. కాగా, ఇటీవల తమిళనాడు బీజేపీ ఇంఛార్జ్‌గా నియమితులైన జయ్ పాండా రాష్ట్ర పర్యటనకు రానున్నారు. ఈ సందర్భంగా తమిళనాడులోని బీజేపీ సీనియర్ నేతలు, పదాధికారులతో సమావేశం కానున్నారు.అటు, ఢిల్లీలో ఉన్న తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు కె. అన్నామలై.. కరూర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటన వివరాలు, దాని రాజకీయ ప్రభావంపై పార్టీ నాయకులకు నివేదిక ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో డీఎంకేపై వ్యతిరేకత స్పష్టంగా ఉంటుందని భావిస్తోన్న బీజేపీ.. విపక్ష ఓట్ల చీలిపోకూడదనే వ్యూహంతో టీవీకేపై దృష్టి సారిస్తున్నారు.కాగా, కరూర్‌లో సెప్టెంబరు 27న జరిగిన ర్యాలీలో తొక్కిసలాట చోటుచేసుకుని 41 మంది చనిపోయిన ఘటనలో డీఎంకే ప్రభుత్వంపై ఆరోపణలు వెల్లువెత్తాయి. ర్యాలీకి తగిన స్థలాన్ని కేటాయించలేదని, అవసరమైన భద్రత కల్పించలేదంటూ విమర్శలు వచ్చాయి. సీసీటీవీ ఫుటేజీలు, సంబంధితశాఖ అధికారుల వివరణతో ప్రభుత్వం కౌంటర్ ఇచ్చే ప్రయత్నం చేసింది. గతంలో ఎన్నడూ ఇటువంటి ఘోరమైన సంఘటన జరగకపోవడంతో టీవీకేను ఇది సందిగ్ధంలో పడేసింది. తొక్కిసలాట సమయంలో టీవీకే కార్యకర్తలు సహాయక చర్యలు చేపట్టలేదని, బాధితులను పరామర్శించకుండానే విజయ్ చెన్నైకు వెళ్లిపోయినట్టు విమర్శలు వినిపిస్తున్నాయి.

# 13 నుంచి కాలేజీల బంద్...

హైదరాబాద్, అక్టోబరు 7,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ కాలేజీలు మరోమారు మూతపడనున్నాయి. ఈ మేరకు తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాల నిర్వహణ సంఘం ప్రకటన వెలువరించింది. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసింది. లేకుంటే అక్టోబర్ 13 నుంచి ప్రైవేట్ డిగ్రీ, పీజీ కాలేజీలు మూసివేయనున్నట్లు పేర్కొంది. గత నెలలో రూ.900 కోట్లు విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, కానీ అక్టోబర్ 1 వరకు కేవలం రూ.300 కోట్లు మాత్రమే చెల్లించిందని అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ బి. సత్యనారాయణ రెడ్డి తెలిపారు. దసరాకు ముందు మరో రూ.600 కోట్లు, దీపావళికి ముందు అదనంగా రూ.600 కోట్లు విడుదల చేస్తామని గతంలో హామీ ఇచ్చారని, కానీ ఇంత వరకు పెండింగ్ బకాయిలు చెల్లించలేదని ఆయన అన్నారు.మిగిలిన బకాయిలను అక్టోబర్ 12 నాటికి విడుదల చేయాలని, లేదంటే అక్టోబర్ 13 నుంచి అన్ని ప్రైవేట్ డిగ్రీ, పీజీ కాలేజీలు మూసివేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సంఘానికి మద్దతు తెలుపుతూ దసరాకు ముందు రూ.1,200 కోట్లు విడుదల చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కూడా డిమాండ్ చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండూ దాదాపు రూ.10 వేల కోట్ల పెండింగ్ బకాయిలను చెల్లించడంలో విఫలమయ్యాయని ఆయన ఆరోపించారు.కాగా ప్రైవేట్ కాలేజీలు ఫీజు రీయంబర్స్‌మెంట్ అంశంపై సమ్మె చేస్తామని బెదిరించడం నెల రోజుల వ్యవధిలో ఇది రెండోసారి కావడం గమనార్హం. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను అసోసియేషన్ తో చర్చలు జరిపేందుకు సీఎం రేవంత్ ఆదేశించారు. డిప్యూటీ సీఎం ఈ వారం కళాశాల యాజమాన్యాలతో సమావేశమయ్యే అవకాశం ఉంది.

# శబరిమలలో గోల్డ్ స్కామ్

తిరువనంతపురం, అక్టోబరు 7, (న్యూస్ పల్స్) శబరిమల ఆలయ ద్వారపాలకుల విగ్రహాలకు అమర్చిన బంగారు పూత తాపడాల బరువు తగ్గడం, ఆభరణాల నిర్వహణలో జరిగిన అక్రమాలపై కేరళ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కుంభకోణంలో అవినీతి పాల్పడింది కేవలం ఉన్నికృష్ణన్ పొట్టి మాత్రమే కాదని, దేవాలయ ఆస్తులను నిర్వహించే దేవస్వోం బోర్డు అధికారుల ప్రమేయం కూడా ఉందని కోర్టు వ్యాఖ్యానించింది.ఈ కేసు, శిక్షార్హమైన పలు నేరాలు జరిగినట్లు ప్రాథమికంగా తెలుస్తోందని కోర్టు పేర్కొంది. ఈ కుంభకోణంపై దర్యాప్తునకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించింది.స్వర్ణ కుంభకోణం'పై ఏర్పాటైన సిట్‌కు కేరళ పోలీస్ అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హెచ్ వెంకటేష్ నేతృత్వం వహిస్తారు. సిట్ ఈ కుంభకోణంపై అత్యంత నిజాయితీతో, గోప్యంగా దర్యాప్తు నిర్వహించాలని, అసలు దోషులను చట్టం ముందు నిలబెట్టాలని హైకోర్టు ఆదేశించింది. ఈ స్కామ్‌కు బలం చేకూర్చే కీలక అంశాన్ని విచారణ సందర్భంగా కోర్టు ప్రస్తావించింది. 2019 డిసెంబర్ 9న ఉన్నికృష్ణన్ పొట్టి, ట్రావెన్‌కోర్ దేవస్వోం బోర్డు అధ్యక్షుడికి పంపిన ఒక ఈ-మెయిల్‌ను కోర్టు పరిశీలించింది.శబరిమల గర్భగుడి, ద్వారపాలకుల విగ్రహాల తాపడాలకు బంగారపు పూత పనులు పూర్తయిన తర్వాత తన దగ్గర అదనంగా పసిడి పలకలు మిగిలాయని పొట్టి ఆ ఈ మెయిల్‌లో పేర్కొన్నారు. ఆ అదనపు బంగారాన్ని ఒక పేద అమ్మాయి పెళ్లి కోసం వినియోగించడంపై దానిలో అభిప్రాయం కోరారు. దీన్ని చూస్తుంటే పొట్టి దగ్గర మిగులు బంగారం ఉన్నట్లు స్పష్టమవుతోందని, అందుకే ఈ అంశంపై పూర్తి స్థాయి దర్యాప్తు అవసరమని కోర్టు పేర్కొంది. ఆలయ పవిత్రతను కాపాడేందుకు, దేవాలయ ఆస్తుల నిర్వహణలో పారదర్శకతను తీసుకువచ్చేందుకు సిట్ దర్యాప్తు కీలకంగా మారనుంది.అసెంబ్లీలో ఈ సంఘటనపై ప్రతిపక్షాలు తీవ్ర నిరసన వ్యక్తం చేయడంతో స్పీకర్ సభను వాయిదా వేశారు. ప్రతిపక్ష నాయకుడు ఎ ఆ సతీశన్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. "రాష్ట్ర ప్రభుత్వం, ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు రెండూ దొంగతనం గురించి తెలిసినప్పటికీ దానిని అణచివేయాలని కుట్రలు చేశాయని ఆయన ఆరోపించారు.

# తెలంగాణలో టీడీపీ... భారీ స్కెచ్

హైదరాబాద్, అక్టోబరు 7, తెలంగాణలోపార్టీ బలోపేతం పై చంద్రబాబు ఫోకస్ పెట్టారా? మెల్లగా పార్టీని యాక్టివ్ చేయాలని చూస్తున్నారా? స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధపడుతున్నారా? గ్రేటర్ విశాఖలో సత్తా చాటాలని చూస్తున్నారా? అంటే అవుననే సమాధానం వస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా ఇలానే ఉన్నాయి. కొద్ది రోజుల కిందట తెలంగాణ నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇప్పటికిప్పుడు కాకుండా.. క్రమేపి పార్టీని యాక్టివ్ చేయాలని చూస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా వివిధ కారణాలతో పార్టీని వీడిన వారిని రప్పించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా బిఆర్ఎస్ లో ఉన్న పూర్వ టిడిపి నేతలతో మంతనాలు చేస్తున్నట్లు సమాచారం. అదే జరిగితే తెలుగుదేశం పార్టీ తెలంగాణలో యాక్టివ్ కావడం ఖాయం. అయితే మొన్నటి చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్ ఉద్దేశం కూడా అదేనని తెలుస్తోంది.అయితే ముందుగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష స్థానాన్ని భర్తీ చేస్తారని తెలుస్తోంది. 2023 తెలంగాణ ఎన్నికలకు ముందు తెలంగాణ టిడిపి అధ్యక్షుడిగా ఉన్న కాసాని జ్ఞానేశ్వర్ రాజీనామా చేశారు. అప్పటినుంచి టీటీడీపీ అధ్యక్ష పదవి ఖాళీగా ఉంది. తెలంగాణలో ఎన్నికలు జరిగిన సమయానికి ఏపీలో చంద్రబాబు అరెస్టయ్యారు. 52 రోజులపాటు రిమాండ్ ఖైదీగా ఉండి పోవాల్సి వచ్చింది. ఈ క్రమంలో వ్యూహాత్మకంగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల బరి నుంచి తప్పుకుంది తెలుగుదేశం పార్టీ. అయితే చంద్రబాబు నిర్ణయాన్ని విభేదించారు కాసాని జ్ఞానేశ్వర్. అప్పటికే తెలంగాణలో తెలుగుదేశం పార్టీని యాక్టివ్ చేయగలిగారు జ్ఞానేశ్వర్. పోటీ నుంచి తప్పుకోవడంతో జ్ఞానేశ్వర్ పునరాలోచనలో పడ్డారు. కెసిఆర్ పిలుపుతో బి ఆర్ఎస్ లో చేరారు. ఆ పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయారు. కానీ అప్పటి నుంచి టీటీడీపీ అధ్యక్ష పదవిని భర్తీ చేయలేదు చంద్రబాబు.అయితే ఇప్పుడు అధ్యక్ష పదవి కోసం ముగ్గురు నేతల మధ్య పోటీ జరుగుతున్నట్లు సమాచారం. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. తెలుగుదేశం పార్టీలో ఒక వెలుగు వెలిగారు కృష్ణారెడ్డి. తరువాత టిడిపిని వీడి గులాబీ కండువా కప్పుకున్నారు. కానీ ఏపీలో టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత తీగల కృష్ణారెడ్డి గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పారు. ఏకంగా సైకిల్ ఎక్కేశారు. మరోవైపు మాజీ మంత్రి బాబు మోహన్ సైతం ముందుగా గులాబీ పార్టీలోకి వెళ్లారు. తరువాత బిజెపిలో చేరారు. చివరకు పాత పార్టీ సైకిల్ ఎక్కేశారు. అయితే ఈయన సైతం అధ్యక్ష పదవి ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు అరవింద్ కుమార్ గౌడ్ ఆ పదవి కోసం ఎదురుచూస్తున్నారు. ఈయన సీనియర్ నేత దేవేందర్ గౌడ్ మేనల్లుడు. పార్టీలో సుదీర్ఘకాలం కొనసాగుతూ వచ్చారు. అయితే ఈ ముగ్గురు నేతల్లో ఎవరికో ఒకరికి పదవి ఇవ్వడం ఖాయమని తెలుస్తోంది.మరోవైపు గులాబీ పార్టీ నుంచి చాలామంది నేతలు టిడిపి వైపు వస్తారని కూడా ప్రచారం జరుగుతోంది. మొన్న ఆ మధ్యన పార్టీ హైకమాండ్తో విభేదించిన కేసీఆర్ కుమార్తె కవిత టిడిపిలో చేరుతారని తెగ ప్రచారం నడిచింది. మరోవైపు మాజీ మంత్రి మల్లారెడ్డి, నామా నాగేశ్వరరావు, మండవ వెంకటేశ్వరరావు వంటి నేతల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ కు చెందిన కమ్మ సామాజిక వర్గం నేతలు ఎక్కువగా టిడిపి వైపు టర్న్ అవుతున్నట్లు ప్రచారం సాగుతోంది. అందుకే చంద్రబాబు సైతం స్థానిక రాజకీయాలను అనుసరించి అడుగులు వేస్తున్నట్లు సమాచారం. స్థానిక సంస్థలతోపాటు జీవీఎంసీ ఎన్నికల్లో ఉనికి చాటుకొని.. క్రమేపి పార్టీని అభివృద్ధి చేసి పూర్వ వైభవం దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. మరి ఆయన ప్రయత్నాలు ఎంతవరకు వర్కౌట్ అవుతాయో చూడాలి.

# నవీన్ యాదవ్ పేరుకే ప్రాధాన్యం

హైదరాబాద్, అక్టోబరు 7,జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థి ఎంపిక ఆలస్యమవుతోంది. ఉపఎన్నికపై చర్చించేందుకు, అభ్యర్థిని ఖరారు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి .. పార్టీ అధ్యక్షుడు ఖర్గేతో సమావేశం అయ్యేందుకు బెంగళూరు వెళ్లారు. యాదవ్ సామాజికవర్గానికి టిక్కెట్ కేటాయించాలని ప్రాథమికంగా నిర్ణయించుకున్నారు. గతంలో మజ్లిస్ తరపున పోటీ చేసి రెండో స్థానంలో నిలిచిన నవీన్ యాదవ్ ఇప్పుడు కాంగ్రెస్ లో ఉన్నారు. ఆయన వైపు రేవంత్ మొగ్గు చూపుతున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్, తుమ్మల నాగేశ్వరరావు మూడు రోజులు స్థానిక నేతలు, కార్యకర్తలతో చర్చలు జరిపి నాలుగు పేర్లను షార్ట్ లిస్ట్ చేశారు. వారిలో ప్రధానంగా బొంతు రామ్మోహన్, నవీన్ యాదవ్ పేర్లు ఎక్కువగా ప్రచారంలోకి వస్తున్నాయి. నవీన్ యాదవ్ కుటుంబానికి స్థానికంగా పట్టు ఉంది. చిన్న శ్రీశైలం యాదవ్ కుమారుడిగా ఆయన నియోజకవర్గంలో కీలకంగా ఉంటారు. మజ్లిస్ తరపున నవీన్ యాదవ్ ఓ సారి పోటీ చేశారు. 2014లో మజ్లిస్ తరపున పోటీ చేసి .. 9వేల ఓట్ల తేడాతో టీడీపీ అభ్యర్థి గోపీనాథ్ చేతిలో ఓడిపోయారు. 2019లో బీఆర్ఎస్ తో అవగాహన కారణంగా మజ్లిస్ టిక్కెట్ ఇవ్వకపోవడంతో ఇండిపెండెంట్ గా పోటీ చేశారు. సొంత బలంతోనే మూడో స్థానంలో నిలిచారు. 2023లోనూ అదే అవగాహన కొనసాగడంతో మజ్లిస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ఇప్పుడు రేవంత్ ఆయన కుటుంబం మాస్ పవర్ పై నమ్మకంతో వారికే టిక్కెట్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. అభ్యర్థిత్వం కోసం మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ గట్టిగా ప్రయత్నిస్తున్నారు. యాదవ సామాజికవర్గానికి ఇవ్వాలంటే తనకే ఇవ్వాలంటున్నారు. అయితే ఆయన స్థానికుడు కాదు. పాతబస్తీకి చెందిన నేత కావడంతో జూబ్లిహిల్స్ లో టిక్కెట్ ఇవ్వకపోవచ్చని చెబుతున్నారు. మరికొంత మంది టిక్కెట్ కోసం ప్రయత్నిస్తున్నా.. స్థానకి బలం.. వ్యక్తిగత బలం అన్నీ కలసి వచ్చి నవీన్ యాదవే అందరికీ కనిపిస్తున్నారు. జూబ్లిహిల్స్ ఉపఎన్నిక.. కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ కు చాలా ముఖ్యం. ఉపఎన్నికల్లో గెలిస్తే.. ప్రజాభిప్రాయం.. కాంగ్రెస్ కు అనుకూలంగా ఉందని అనుకుంటారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ యాదవ్ లేదా మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులను ఎంపిక చేసే అవకాశమున్నట్లు తెలుస్తోంది. దీనికోసం భారీ ఎత్తున లాబీయింగ్ కూడా జరుగుతోందని వార్తలు వస్తున్నాయి. ఒకవేళ యాదవ్ సామాజిక వర్గానికి ఇవ్వాలనుకుంటే.. నవీన్ యాదవ్‌కు ఇచ్చే అవకాశం ఉందని టాక్. నవీన్‌కు అన్నివర్గాల ప్రజల, పార్టీ సీనియర్ల మద్దతు ఉంది. మరోవైపు, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌కు వచ్చిన హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కూడా జూబ్లీహిల్స్ టికెట్ కోసం పోటీపడుతున్నారు. అయితే ఆయన్ను ఔట్‌సైడర్‌గా భావిస్తున్నారట పార్టీ క్యాడర్. అందుకే నవీన్ యాదవ్‌కే టికెట్ ఇచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని రాజకీయ నిపుణులు అంటున్నారు.అభ్యర్థిని ఎంపిక చేసే క్రమంలో కాంగ్రెస్ సమీకరణాలపై కూడా చర్చ జరుగుతోంది. ఈ మధ్య కాలంలో అభ్యర్థి కోసం ఒక వ్యక్తిని పరిశీలించేటప్పుడు.. అతడి వ్యక్తిత్వం, చరిత్ర గురించి మాత్రమే పరిగణలోకి తీసుకోవట్లేదని విశ్లేషకులు అంటున్నారు. వాటితో పాటు అతడి వద్ద డబ్బులున్నాయా, అతడు లేదా ఆమె గెలుపు గుర్రాలేనా అనే ప్రాతిపదికపైనే.. అభ్యర్థులను ఖరారు చేస్తున్నట్లు చెబుతున్నారు.ఇందులో ఎంత నిజం ఉందో పక్కకు పెడితే.. రానున్న రోజుల్లో డబ్బు, పలుకుబడి ఎన్నికలను శాసిస్తాయని స్పష్టమవుతోంది. ప్రత్యర్థిని తట్టుకుని నియోజకవర్గాన్ని కైవసం చేసుకోవాలంటే.. వారి కంటే బలమైన వ్యక్తిని రంగంలోకి దింపాల్సి ఉంటుంది. ఈ లెక్కన రాజకీయ పార్టీలు పోటీ పడితే.. సామాన్యుడికి రాజకీయ ప్రాతినిధ్యం అందని ద్రాక్షలా పరిణమిస్తుందంటే అతిశయోక్తి కాదు.లేకపోతే.. వ్యతిరేకత ప్రారంభమయిందని చెప్పుకుంటారు. అందుకే ఎట్టి పరిస్థితుల్లోనూ గెలవాలని ప్రయత్నిస్తున్నారు. అందుకే అభ్యర్థి ఎంపిక విషయంలో హైకమాండ్ కు తన అభిప్రాయం స్పష్టంగా చెప్పి.. నవీన్ యాదవ్ పేరును ఖరారు చేయించాలని ప్రయత్నిస్తున్నారు. బీఆర్ఎస్ ఇప్పటికే మాగంటి సునీత పేరును ఖరారు చేసింది. ఆమె ప్రచారం చేసుకుంటున్నారు. నవీన్ యాదవ్ కూడా బస్తీల్లో ఇప్పటికే ప్రచారం చేసుకుంటున్నారు.

# 22 నుంచి పత్తి కొనుగోళ్లు...

అదిలాబాద్, అక్టోబరు 7, తెలంగాణలో పత్తి కొనుగోళ్లకు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయి. కేంద్ర ప్రభుత్వ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ద్వారా పత్తి కొనుగోళ్లు ప్రారంభించేందుకు మార్గం సుగమమైంది. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీసీఐ అధికారులు, రాష్ట్రంలోని కాటన్ మిల్లర్లతో సోమవారం నిర్వహించిన కీలక సమావేశంలో ఏకాభిప్రాయం కుదరడంతో ఈ ప్రతిష్టంభన వీడిం కొద్ది రోజులుగా మిల్లర్లు టెండరు నిబంధనలపై అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో కొనుగోళ్ల ప్రక్రియ నిలిచిపోయింది. దీంతో ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో పత్తి క్వింటా రూ.5 వేలకు మించి ఎవరూ కొనటం లేదు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. గతేడాది రూ. 9 వేల వరకు పలికిన పత్తి ఈ ఏడాది రూ.5 వేలకే అడుగుతుండటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీసీఐ కొనుగోళ్లు ప్రారభించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఈ మేరకు సోమవారం జరిగిన సమావేశంలో సీసీఐ చైర్మన్ కమ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) లలిత్‌కుమార్ సింగ్, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల సంచాలకులు గోపి, లక్ష్మీబాయి, తెలంగాణ కాటన్ మిల్లర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి తదితరులు మంత్రి తుమ్మలతో జరిగిన భేటీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మిల్లర్లు ముఖ్యంగా దూదిశాతం, స్లాట్ బుకింగ్, జాబ్‌వర్క్ టెండర్లలోని ఒ-1, ఒ-2 నిబంధనల గురించి తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన సీసీఐ సీఎండీ లలిత్‌కుమార్ సింగ్.. దేశవ్యాప్తంగా ఉన్న నిబంధనలను మార్చడం సాధ్యం కానప్పటికీ రాష్ట్ర మిల్లర్ల సమస్యల పరిష్కారం కోసం ఒ-1, ఒ-2 నిబంధనల్లో సడలింపులు ఇస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాల వారీగా జాబ్‌వర్క్‌కు అవకాశాలు కల్పిస్తామని, మిల్లర్ల సమస్యలను పరిష్కరించడానికి ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ హామీతో మిల్లర్లు టెండర్లలో పాల్గొనడానికి అంగీకరించారు.చర్చలు ఫలించిన నేపథ్యంలో.. మంగళవారం నుంచే రాష్ట్రంలోని 341 మంది మిల్లర్లు జాబ్‌వర్క్‌కు సంబంధించిన టెండర్లను దాఖలు చేయనున్నారు. బుధవారంతో టెండర్ల గడువు ముగియనుంది. ఆ వెంటనే సీసీఐ, మిల్లర్లతో ఒప్పందాలు కుదుర్చుకోనుంది. రైతులకు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా, వీలైనంత త్వరగా పత్తి కొనుగోళ్లు ప్రారంభించాలని అధికారులను మంత్రి తుమ్మల ఆదేశించారు. వాస్తవానికి ఈ నెల 21 నుంచి కొనుగోళ్లు చేపట్టాలని సీసీఐ భావించినప్పటికీ.. మిల్లర్లు మరో రెండు రోజుల గడువు కోరడంతో ఈ నెల 22 లేదా 23వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సీసీఐ అధికారులు సూత్రప్రాయంగా నిర్ణయించారు. దీంతో పంట దిగుబడిని విక్రయించడానికి ఎదురుచూస్తున్న వేలాది మంది రైతులకు ఊరట లభించింది.

# ఆటోవాలా.. రోజు గడిచేది ఎలా..

హైదరాబాద్, అక్టోబరు 7, రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమంలో భాగంగా వారికి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చింది. అయితే మహిళలకు లబ్ధి చేకూర్చే ఉచిత బస్సు పథకం.. పరోక్షంగా ఆటో డ్రైవర్ల ఉపాధిని దెబ్బతీసింది. ప్రయాణానికి ఆటోలను వినియోగించే మహిళలు.. ఉచి తం కావడంతో బస్సు ప్రయాణానికే మొగ్గు చూపుతు న్నారు. రోజంతా కష్టపడినా పూట గడవని దయ నీయ స్థితిలో ఆటో డ్రైవర్లు బతుకులు వెళ్లదీస్తున్నారు. వాస్తవానికి ఉచిత బస్సు పథకం కారణంగా ఆటో డ్రైవ ర్లకు నష్టం కలుగుతుందని భావించిన రాష్ట్ర ప్రభుత్వం వారికి ఏడాదికి రూ. 12,000 అందిస్తామని హామీ కూడా ఇచ్చింది. కానీ ఆ హామీ కార్యరూపం దాల్చలేదు. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. ఉచిత బస్సు ప్రయాణ విధానంతో దెబ్బ తిన్న ఆటో డ్రైవర్లకు ఏపీ ప్రభుత్వం ఇప్పటికే సంవత్స రానికి రూ.15,000 అందిస్తున్నది.దీంతో ఆటో డ్రైవర్లకు అండగా నిలవడంలో ఏపీని ఆదర్శంగా తీసుకుని తమ జీవనోపాధిని కాపాడుకోవడానికి వార్షిక ఆర్థిక సహాయం అందించాలని తెలంగాణ ఆటో డ్రైవర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వేలాది కుటుం బాలు మనుగడ కోసం పోరాడుతున్నప్పటికీ ప్రభుత్వ హామీ మాత్రం ఇప్పటికీ కాగితాలకే పరిమితమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన రూ.12,000 వార్షిక సహాయాన్ని వెంటనే విడుదల చేయాలని తెలంగాణలోని యూనియన్లు ముక్త కంఠంతో డిమాండ్ చేస్తున్నాయి. 'తెలంగాణ ప్రభుత్వం వాగ్దానం చేసిన ఆర్థిక సహాయాన్ని వీలైనంత త్వరగా విడుదల చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం.- ఆర్థిక సహాయం లేకుండా వేలాది మంది డ్రైవర్లకు మనుగడ అసాధ్యంగా మారింది' అని తెలంగాణ ఆటో డ్రైవర్, కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఆటో యూనియన్ల జేఏసీ కన్వీనర్ బందారపు వెంకటేశం వాపోతున్నారు. 'మా ఆదాయాలు పడిపోయాయి, అప్పులు పెరుగుతున్నాయి, పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది.' అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణ అంతటా ఆటో డ్రైవర్లు జీవనోపాధికి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నామని చెబుతున్నారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలులోకి తీసుకురావడంతో పాటు.., ఓలా, ఉబర్ వంటి ప్రైవేట్ రైడ్- హెయిలింగ్ ప్లాట్‌ఫామ్‌ల ఆధిపత్యం వల్ల ఆటోవాలాల రోజువారీ ఆదాయం తగ్గింది. చాలా మందిని పేదరికంలోకి నెట్టింది. ఈ నష్టాలను పూడ్చడానికి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక ఉపశమనం ప్రవేశపెట్టినప్పటికీ, తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీ మాత్రం ఇంకా నెరవేరలేదు.హైదరాబాద్‌లో 3 లక్షలకు పైగా ఆటో డ్రైవర్లు, తెలంగాణ అంతటా 10 లక్షలకు పైగా- అంటే దాదాపు 25 లక్షల మంది ఈ వృత్తిపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి ఉన్నారు. రాష్ట్ర రవాణా నెట్‌వర్క్‌లో వారిది కీలక పాత్ర అయినప్పటికీ, వారికి ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సంక్షేమ పథకాలేవి అందుబాటులో లేవు. పరిస్థితిని మరింత దిగజార్చే విధంగా ఇంధన ధరలు, జీవన వ్యయం విపరీతంగా పెరిగినప్పటికీ, ఛార్జీలు మాత్రం ఇప్పటికీ కనీసం రూ. 20, కిలోమీటరుకు రూ. 12 గానీ ఉంది. చాలా మంది డ్రైవర్లు ఇప్పుడు నెలకు రూ. 15,000 నుంచి రూ. 20,000 మాత్రమే సంపాదిస్తున్నారు.ఇంటి కిరాయి, కిరాణా సామాగ్రి, పిల్లల పాఠశాల ఫీజులు వంటి ప్రాథమిక అవసరాలను తీర్చడానికి కూడా వారి ఆదాయం సరిపోవడం లేదు. వాహనాలను అద్దెకు తీసుకునే వారు మరింత దారుణమైన పరిస్థితిలో ఉన్నారు. రోజుకు రూ.400 నుంచి రూ.500 వరకు ఆటోకు కిరాయి చెల్లిస్తున్నారు. ఈ గణాంకాలన్నీ ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సంక్షోభం స్థాయిని వెల్లడిస్తున్నాయి. 'మేము రోజుకు 10 నుండి 12 గంటలు పని చేస్తాం, కానీ ఇప్పటికీ మా జీవితాలు మారాలేదు' అని ఆటో డ్రైవర్ వెంకటేశం చెబుతున్నారు. ప్రభుత్వం నిర్వహించే రైడ్-బుకింగ్ అప్లికేషన్ వారి భారాన్ని గణనీయంగా తగ్గించగలదని కూడా ఆయన అభిప్రాయపడుతున్నారు. ప్రతి రైడ్‌లో 40 శాతం వరకు కమిషన్ వసూలు చేసే ప్రైవేట్ యాప్‌ల మాదిరిగా కాకుండా, రాష్ట్ర నిర్వహణ ప్లాట్‌ఫామ్ డ్రైవర్లు తమ సంపాదనలో ఎక్కువ భాగాన్ని మిగుల్చుకోవడానికి, ప్రభుత్వం ఈ రంగాన్ని మరింత సమర్థవంతంగా నియంత్రించడంలో సహాయపడటానికి ఉపయోగపడుతుంది.మాజీ మంత్రి కేటీఆర్ ఇలాంటి ప్రణాళికను ప్రతిపాదించగా, రాష్ట్ర ప్రభుత్వం దానిని పునరుద్ధరించేందుకు ఆసక్తి చూపలేదు. దీంతో ఆవేదన చెందుతున్న ఆటో డ్రైవర్లలో ఆగ్రహం పెరిగిపోతున్నది. అయితే ఆటో డ్రైవర్ల దుస్థితిపై సికింద్రాబాద్‌లోని భారతీయ మజ్దూర్ సంఘ్? (బీఎంఎస్) ఇన్‌ఛార్జ్ శ్రీధర్ స్పందిస్తూ... ఉచిత బస్సు పథకం, యాప్ ఆధారిత సేవలకు ముందు, డ్రైవర్లు రోజుకు రూ.2,500 నుంచి రూ.3,000 సంపాదించారని గుర్తు చేశారు. ఇప్పుడు, రూ.1,000 సంపాదన కూడా చాలా కష్టతరంగా మారిందని, రూ.12,000 సహాయాన్ని వెంటనే అమలు చేయాలని, రైడ్- హెయిలింగ్ కంపెనీలు వసూలు చేసే కమిషన్లను పరిమితం చేయాలని రవాణా మంత్రి పొన్నంకు ఆయన విజ్ఞప్తి చేశారు. 'ఆరేళ్లుగా ఈ వృత్తిలోనే కష్టపడుతున్నా ప్రస్తుతం రోజుకు కనీసం రూ. 1000 సంపాదించడం కూడా కష్టమైపోయింది. ఈ సంపాదన- నా కుటుంబాన్ని పోషించడానికి సరిపోవడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో ఆటో డ్రైవర్లను ఆదుకునేందుకు అక్కడి ప్రభుత్వం ముందడుగు వేసింది. కానీ తెలంగాణ ప్రభుత్వం మాత్రం తప్పుడు వాగ్దానాలు ఇచ్చి ఆటోడ్రైవర్లను విస్మరించిందని' లోతుకుంటకు చెందిన ఆటో డ్రైవర్ జేమ్స్ తన ఆవేదనను పంచుకున్నారు.ప్రస్తుతం ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న ఆర్థిక ఒత్తిడి విషాదకరంగా, ఆత్మహత్యలకు కూడా దారితీస్తున్నది. 198 మంది ఆటో డ్రైవర్లు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నారని, మరికొందరు ఈ వృత్తిని విడిచిపెట్టారని యూనియన్ నాయకులు చెబుతున్నారు. అయినా ఇప్పటికీ ఆటో నడుపుతున్న వారు భారీ అప్పుల్లో కురుకుపోతున్నారు. వాహన రుణాలపై వడ్డీగా ప్రతి నెలా రూ. 10,000 లేదా అంతకంటే ఎక్కువ చెల్లిస్తున్నారు.ప్రభుత్వం తమ దుస్థితిని నిర్లక్ష్యం చేస్తోందని యూనియన్లు ఆరోపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ పండుగల సమయంలో ఆర్థిక సహాయం పంపిణీ చేస్తుండగా, కానీ తెలంగాణలో మాత్రం ఆటో డ్రైవర్లు ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తున్నారు.

ప్రభుత్వం ఇప్పుడు వాగ్దానం చేసిన సహాయంలో రూ. 1,000 కోట్లకు పైగా బాకీ ఉందని నాయకులు అంచనా వేస్తున్నారు. ఛార్జీల సవరణలు, సంక్షేమ పథకాలు, ఆర్థిక సహాయం, రైడ్-హెయిలింగ్ ప్లాట్‌ఫామ్‌ల నియంత్రణతో సహా తక్షణ చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు చేపడుతామని ఆటోడ్రైవర్లు హెచ్చరిస్తున్నారు.ఒకప్పుడు ఎంతో మంది జీవనోపాధి వనరుగా ఉన్న ఈ ప్రాంతంలో ఇప్పుడు మనుగడ కోసం రోజువారీ పోరాటం చేయాల్సివస్తున్నది. ఆదాయాలు కుప్పకూలిపోవడం, అప్పులు పెరగడం, ఆత్మహత్యలు పెరగడంతో, తెలంగాణ ఆటో-డ్రైవర్లుగా తమ బతుకులు కునారిల్లాయని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ చేస్తున్నట్టుగా ప్రభుత్వం ఇప్పుడు చర్య తీసుకోవాలని వారు తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# పెరాలసిస్ వారి కోసం ఆవిష్కరణ

హైదరాబాద్, అక్టోబరు 7, టెక్నాలజీ సాయంతో పూర్తిగా శరీరం పక్షవాతానికి గురైన వారికి సహాయం అందించే పరికరాన్ని ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు రూపొందించారు. ఈ నూతన ఆవిష్కరణ పక్షవాత రోగులకు స్వతంత్రంగా జీవించే అవకాశాన్ని కల్పిస్తుంది. ఈ పరికరం సహాయంతో రోగులు తమ వీల్‌చైర్‌ను నియంత్రించడం, అర్జెంట్‌గా ఎదైనా అవసరం అయితే అభ్యర్థించడం, ఇంట్లోని విద్యుత్ పరికరాలను కూడా ఆపరేట్ చేయడం సాధ్యమవుతుంది.బయోమెడికల్ ఫైనల్ ఇయర్ ఇంజినీరింగ్ చదువుతున్న ఈ విద్యార్థులు రూపొందించిన ఈ ప్రాజెక్ట్‌కు 'పక్షవాత రోగుల కోసం ఇంటిగ్రేటెడ్ సహాయక సాంకేతిక వ్యవస్థ అని పేరు పెట్టారు. ఈ ఆవిష్కరణ 'హాక్-ఎ-బోర్డ్ హ్యాకథాన్' ఫైనల్‌లో మొదటి బహుమతిని గెలుచుకుంది. ఈ పరికరం పని చేయడానికి ముఖ్యంగా మూడు టెక్నాలజీలను ఉపయోగించారు. ముఖ గుర్తింపు సాఫ్ట్‌వేర్ . వినియోగదారు ముఖ కదలికలను గుర్తించడానికి ఇది ఉపయోగపడుతుంది. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఎసీ).. దీని ద్వారా ఇంటిలోని స్విచ్‌లు వంటి వాటిని నియంత్రించవచ్చు. బాహ్యంగా జత చేసిన స్క్రీన్.. ఆదేశాలను వీక్షించడానికి ఉపయోగపడుతుందిఈ బృందంలోని హారిక అనే విద్యార్థి మాట్లాడుతూ.. మెడ కింది భాగం నుండి కండరాల కదలికను కోల్పోయిన రోగులు కుటుంబ సభ్యులపై పూర్తిగా ఆధారపడటం తప్ప వేరే మార్గం లేదని అన్నారు. అలాంటి వారికి సహాయం చేయాలనే ఉద్దేశంతోనే ఈ ఉత్పత్తిని రూపొందించినట్లు, దీనిని ఏ వీల్‌చైర్‌కు లేదా బెడ్‌కు అయినా జత చేయవచ్చని వివరించారు.వినియోగదారు ముక్కు కొన స్థానాన్ని ట్రాక్ చేయడం ద్వారా వివిధ పనులు చేస్తుంది. వీల్‌చైర్‌కు జతచేసిన స్క్రీన్ ముందు వినియోగదారు ముఖాన్ని లేదా తలను కదిలించి.. ఒక నిర్ణీత స్థానంలో మూడు సెకన్ల పాటు ఆపితే.. యాక్షన్ ఎంపిక అవుతుంది. అత్యవసర పరిస్థితుల్లో ముందుగా నమోదు చేసుకున్న కొన్ని నంబర్‌లకు కాల్ చేసి సహాయం కోరడానికి కూడా ఇది అవకాశం ఇస్తుంది. దీనివల్ల ఇతరులపై ఆధారపడటం తగ్గుతుంది.ఈ ప్రాజెక్ట్‌లో పనిచేసిన మరో విద్యార్థి వెంకట జైదీప్ దత్తా మాట్లాడుతూ.. ఈ వ్యవస్థను ప్రాథమిక శిక్షణతో కూడా ఆపరేట్ చేయవచ్చని.. ఇది అందుబాటులో, చౌకగా ఉంటుందని తెలిపారు. మార్కెట్లో ప్రస్తుతం ఉన్న ఖరీదైన ఉత్పత్తులకు ఇది తక్కువ ధరకే అంటే.. సుమారు రూ.8,000 నుండి రూ.10,000 మధ్య ఉంటుందన్నారు. ముఖ్యంగా.. మాట్లాడలేని వారికి కూడా ఈ వ్యవస్థ ఎంతో ఉపయోగపడుతుంది. ఆహారం, నీరు కావాలని కోరడం లేదా రెస్ట్ రూమ్‌కి వెళ్ళడానికి సహాయం అడగడం వంటి ప్రాథమిక అవసరాలకు దీనిని వినియోగించుకోవచ్చు. ఈ వ్యవస్థ ఇంగ్లీషుతో పాటు తొమ్మిది భారతీయ భాషలలో సమాచార మార్పిడికి సపోర్ట్ చేస్తుందన్నారు.

# ఓటర్ లిస్ట్ లో మీ పేరు లేదా... అయితే ఇలా చేయండి

హైదరాబాద్, అక్టోబరు 7, తెలంగాణ రాష్ట్ర రాజధానిలో కీలకమైన జూబ్లీహిల్స్ శాసనసభ స్థానానికి సంబంధించిన ఉపఎన్నికల సందడి మొదలైంది. కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసిన వెంటనే.. హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తున్న జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ స్పందించారు. ఈ ప్రకటన కారణంగా హైదరాబాద్ జిల్లా పరిధిలో తక్షణమే ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చినట్లు ఆయన మీడియాకు తెలియజేశారు.జిల్లా యంత్రాంగం యుద్ధప్రాతిపదికన ఉపఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది. నవంబర్ 11వ తేదీ రోజున పోలింగ్ ప్రక్రియ జరుగుతుందని, ఆ తర్వాత నవంబర్ 14న కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో ఓట్ల లెక్కింపు (కౌంటింగ్) చేపడతామని అధికారులు వివరించారు. ఈ ప్రాంతంలో దాదాపు 4 లక్షల మంది ఓటర్లు ఉన్నారని, వారి ఓటు హక్కు వినియోగించుకోవడానికి వీలుగా 139 ప్రాంతాలలో మొత్తం 407 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు.నియమావళి అమలు నేపథ్యంలో.. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన అన్ని రకాల పోస్టర్లు, బ్యానర్లు, గోడ రాతలు వంటి వాటిని వెంటనే తొలగింపు చర్యలు చేపడతామని కర్ణన్ తెలియజేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా స్థలాలపై ఎలాంటి రాజకీయ ప్రకటనలు కనిపించకూడదని ఆదేశించారు.ఈ ఎన్నికల నియమావళిని ఏ రాజకీయ పక్షం, నాయకుడు లేదా కార్యకర్త ఉల్లంఘించినా.. వారిపై పార్టీలకు అతీతంగా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని.. తక్షణమే కేసులు నమోదు అవుతాయని కమిషనర్ హెచ్చరిక జారీ చేశారు.

ముఖ్యంగా.. ఉపఎన్నిక జరగనున్న ఈ ప్రాంతంలో కొత్తగా ఓటు నమోదు చేసుకునే అవకాశం ఇంకా పది రోజులు మాత్రమే ఉందని.. అర్హులైన పౌరులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికే మీరు దరఖాస్తు చేసుకుంటే.. మీ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో అధికారిక వెబ్ సైట్ కు వెళ్లి తెలుసుకోవాల్సి ఉంటుంది. ఒక వేల మీ పేరు లేకపోతే.. దరఖాస్తు చేసుకునేందుకు మరో అవకాశం కల్పించారు.

# నాయి బ్రాహ్మణులకు 200 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇవ్వాలి

## మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ డిమాండ్




హైదరాబాద్ అక్టోబర్ 7 నాయి బ్రాహ్మణులకు 200 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇవ్వాలని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ డిమాండ్ చేసారు.మేడ్చల్ జిల్లా శామీర్పేట మండలంలో తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక వారి ఆలయి బలయి కార్యక్రమంలో ఈటల రాజేందర్ పాల్గొన్నారు.%వవ% సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు 200 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇస్తానని హామీ ఇచ్చింది. ఇచ్చిన హామీని అమలు చేయమని అడిగే దౌర్భాగ్య పరిస్థితి వచ్చింది, అంత సోయి లేకుండా పోయింది ఈ ప్రభుత్వనికి. ఇచ్చిన హామీలు కొట్లాడకుండా అమలు జరిగే పరిస్థితి లేదు. ఈ విషయం గురించి ప్రభుత్వ అధికారులతో మాట్లాడతాను. ఇక్కడ కాంపౌండ్ వాల్, బోర్ వేయించాలి అని కోరారు, దాన్ని వేయించే ప్రయత్నం చేస్తాను.కరోనా కష్టకాలంలో మీ ప్రాణాన్ని పణంగా పెట్టి ప్రజలకు సేవలు అందించింది మీ కులం. నేను కూడా ఎల్లవేళలా మీకు అండగా ఉంటానని మాట ఇస్తున్నాను.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు సత్యం, రమేష్, గోపాల్, బాలకృష్ణ, బిక్షపతి, రాకేష్, యాదగిరి, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫాస్టినా ఫౌండేషన్ ఆల్ ఇండియా డైరెక్టర్ ,ఫైనాన్స్ హెడ్ గా చినిగరపు కళా నియామకం




హైదరాబాద్ అక్టోబర్ 7 ఫాస్టినా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ కాకుమాను లూర్దు జ్యోతి, ఈ రోజు ఫాస్టినా ఫౌండేషన్ నుండి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన చినిగరపు కళాను సంస్థ డైరెక్టర్లు మరియు సభ్యులు ఆధ్వర్యం లో ఆల్ ఇండియా డైరెక్టర్ మరియు ఫైనాన్స్ హెడ్ గా నియమించడం జరిగిందని డాక్టర్ కాకుమాను లూర్దు జ్యోతి తిలిపారు. అందుకు గాను చినిగరపు కళాను హర్షం వ్యక్తం చేసారు. ఈసందర్భంగా సభ్యులు అభినందనలు తెలియజేసారు.

# అస్తవ్యస్తంగా రోడ్లు.. జాతర కైనా పూర్తయ్యేనా

వరంగల్, అక్టోబరు 7, తెలంగాణ చత్తీస్ ఘడ్ రాష్ట్రాల మధ్య నూతనంగా ఏర్పాటు చేసిన 163 జాతీయ రహదారిపై వరంగల్, ములుగు జిల్లాల పరిధిలో రెండు ప్రధాన వంతెనల నిర్మాణం అసంపూర్తిగా వదిలేయడం వల్ల నిత్యం వేల వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర వచ్చే ఏడాది జనవరిలో నిర్వహించనుండగా, ఈసారి జాతర వరకు కూడా రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేస్తారా లేదా అనే అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.కొన్నేళ్ల క్రితం 317 కోట్ల రూపాయలతో గతంలో ఉన్న ఆర్ అండ్ బి రోడ్డును నాలుగు వర్షాలుగా విస్తరించేందుకు 163 జాతీయ రహదారి పేరుతో హైదరాబాదు నుండి భూపాలపట్నం వరకు పనులు చేపట్టారు. హైదరాబాదు నుండి ఆత్మకూరు వరకు రహదారి నిర్మాణం పూర్తి చేశారు. హైదరాబాదు నుండి నేరుగా హనుమకొండ నగరానికి రాకుండానే బైపాస్ రోడ్డు ద్వారా చత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని భూపాలపట్నం వెళ్లడానికి రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. ఇక తాడ్వాయి, ఏటూర్ నాగారం, గోవిందరావుపేట మండలాల పరిధిలో కొన్నిచోట్ల అటవీశాఖ క్లియరెన్స్ లేకపోవడంతో రోడ్డు పనులు విస్తరించక పోగా, పలుచోట్ల వంతెన నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోయాయి.ములుగు జిల్లా మల్లంపల్లి వద్ద ఎస్సారెస్పీ కాలువపై ఇరుకైన వంతెన విస్తరణ పనులు ఇటీవలే ప్రారంభించారు. అదేవిధంగా హనుమకొండ జిల్లా కటాక్షపూర్ వద్ద చెరువు మత్తడి వద్ద హై లెవెల్ వంతెన నిర్మాణం నత్తనడకన సాగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కటాక్ష పూర్ వద్ద వంతెన నిర్మాణం పూర్తిచేసేంతవరకు ప్రస్తుతం ఉన్న లో లెవెల్ కాజ్ వే కు పటిష్టమైన మరమ్మత్తులు చేపట్టడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. లో లెవెల్ కాజ్ వే పైన గుంతలు ఏర్పడి వర్షం నీటిలో ప్రమాదాల చోటుచేసుకుంటున్నాయి. ఒకవైపు మాత్రమే రోడ్డు కాస్త మెరుగ్గా ఉండగా మరోవైపు పూర్తిగా దెబ్బతిందని, వరద ఉధృతిలో రోడ్డుపై వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని, తరచుగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాహనదారులు ఆరోపిస్తున్నారు.దీనికి తోడు భారీ వర్షాలు కురిస్తే ఆ సమయంలో చెరువు మత్తడి పోయడం వల్ల వరద ఉధృతి పెరిగి పూర్తిగా రాకపోకలు నిలిచిపోతున్నాయని, ఫలితంగా పరకాల మీదుగా రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మత్తడి పొంగి ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే ములుగు జిల్లా మల్లంపల్లి వద్ద ఎస్సారెస్పీ కాలువపై చాలా ఏళ్ల క్రితం నిర్మించిన ఇరుకు వంతెన కృంగిపోవడంతో రాకపోకలు నిలిపివేసి కొద్ది రోజులు పరకాల మీదుగా దారి మళ్ళించారు. తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టిన జాతీయ రహదారుల శాఖ తాత్కాలికంగా రాకపోకలను ఇటీవల పునరుద్ధరించారు.

రాష్ట్ర రాజధాని హైదరాబాదు నుండి చత్తీస్ ఘడ్ రాష్ట్రానికి దగ్గరి మార్గం కావడంతో పాటు నల్గొండ, వరంగల్, ములుగు, జిల్లాలకు ప్రధాన రహదారిగా ఉండడంతో నిత్యం వేలాది వాహనాలు ఈ రహదారిపై రాకపోకలు సాగిస్తాయి. అలాగే తెలంగాణలో పర్యాటక ప్రాంతాలైన రామప్ప, బోగత, లక్నవరంతో పాటు ప్రతిష్టాత్మకమైన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంతం వెళ్లడానికి ఈ మార్గమే ప్రధాన దిక్కుగా మారింది. అయితే కొన్ని ఏళ్ల క్రితం పనులు చేపట్టిన జాతీయ రహదారుల శాఖ ఇరుకుగా మారిన వంతెనల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయకుండా నత్తనడకన సాగిస్తుందని విమర్శలు వస్తున్నాయి. దీనివల్ల తరచుగా వాహనాల రాకపోకలకు ఆటంకం కలుగుతుందని, వచ్చే ఏడాది మేడారం జాతరకు వచ్చే వాహనాలకు ఇబ్బందిగా మారే పరిస్థితి కనిపిస్తోందని వాహనదారులు ఆరోపిస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం మేడారం జాతరను ఈసారి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి 150 కోట్ల రూపాయలను మంజూరు చేసి మేడారంలో అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడానికి వందరోజులకు అడుగు పెట్టింది. ఈ నేపథ్యంలో మేడారం జాతర పనులను ములుగు జిల్లా యంత్రాంగం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. అయితే మేడారం రావడానికి ప్రధాన రహదారి పరిస్థితి అధ్వానంగా మారడంపై కూడా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజలు, వాహనదారులు పేర్కొంటున్నారు.అసంపూర్తిగా ఉన్న వంతెనల నిర్మాణం పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని, మేడారం వరకు నాలుగు వరసల రహదారి పనులను పూర్తిచేసి జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరుతున్నారు. ఈ విషయంపై జాతీయ రహదారుల విభాగం ఇంజనీరింగ్ అధికారులు మాట్లాడుతూ జాతర వరకు అసంపూర్తి పనులను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే ఈ విషయంపై గుత్తేదారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని, పనులను వేగవంతంగా నిర్వహించడానికి చర్యలు తీసుకున్నట్టు చెప్పారు.

# ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద వాయుసేన భారత వైమానిక దళం

## -నేడు భారత వైమానిక దళ వ్యవస్థాపక దినోత్సవం




భారత వైమానిక దళం (ఇండియన్ ఎయిర్ ఫోర్స్) ఆవిర్భావమై నేటికి 93సంవత్సరాలు. 1932 అక్టోబరు ఎనిమిదో తేదీన స్థాపితమైన ఐఎఎఫ్.. మొత్తం ఐదు ఆపరేషనల్ కమాండింగ్ కేంద్రాలను కలిగిన ఐఎఎఫ్‌కు 1,130 కంబోట్ 1,700 నాన్ కంబోట్ ఎయిర్‌కాఫ్ట్‌లు ఉన్నాయి. ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద వాయుసేనగా భారత వైమానిక దళం పేరుగడించింది. తనకు అవసరమైన సిబ్బందికి అధునాతన శిక్షణ ఇచ్చుకోవడంలోను, అధునాతన యంత్రసామాగ్రిని సమకూర్చుకోవడంలోను ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ముందంజలో ఉండటమే కాకుండా.. ప్రపంచ దేశాలతో పోటీ పడుతోంది. 1932 అక్టోబర్ 8న ఏర్పడిన భారత వైమానిక. దళం బ్రిటీష్ తరపున రెండవ ప్రపంచ యుద్ధంలో పాల్గొన్నది. దానికి గుర్తుగా 1945లో రాయల్ భారత వైమానిక దళంగా మార్చబడింది.1950లో గణతంత్ర దేశంగా ఆవిర్భవించిన తరువాత భారత వైమానిక దళంగా రూపాంతరం చెందింది. 1933 ఏప్రిల్ 1న భారత వైమానిక దళానికి తొలి ఎయిర్‌క్రాఫ్ట్ వచ్చి చేరింది. ఆరంభంలో కేవలం ఐదు మంది పైలట్స్, ఒక ఆర్ఏఎఫ్‌ను కలిగివున్నది. ఇండియన్ ఎయిర్ ఫోర్సుకు తొలి ఐదుగురు పైలట్స్‌గా విధులు నిర్వహించిన ఘనత హరీష్ చంద్ర సిర్కార్, సుబ్రొతో ముఖర్జీ, భూపేంద్ర సింగ్, అజాద్ భక్షా అవాన్, అమర్జీత్ సింగ్‌లు వైమానిక చరిత్ర పుటల్లో నిలిచిపోయారు. ఆ తర్వాత సుబ్రతో ముఖర్జీ తొలి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టారు. తర్వాత రెండో ప్రపంచ యుద్ధానికి ముందు.. అంచలంచెలుగా మరింత మంది సిబ్బందిని ఐఎఎఫ్ నియమించుకుంది. వీరిలో అస్పీ ఇంజనీర్, కేకె.ముజుందర్, నరేంద్ర, దల్జీత్ సింగ్, హెన్రీ రంగనాథన్, ఆర్‌హెచ్‌డి సింగ్, బాబా మెహర్ సింగ్, ఎస్ఎన్.గోయల్, ప్రిత్‌పాల్ సింగ్, అర్జన్ సింగ్‌లు అగ్రగణ్యులు. వీరు వాయుసేనకు అందించిన సేవలు ప్రశంసనీయం. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో భారత వాయుసేన క్రియాశీలక పాత్రను పోషించింది. తొలి వైమానిక దళ దాడి అర్కన్ ప్రాంతంలోని జపనీస్ సైనిక స్థావరంపై జరిపింది.

ఈ యుద్ధం తర్వాత ఐఎఎఫ్‌ను అంచలంచెలుగా వృద్ధి చెందింది. యూఎస్‌కు చెందిన వుల్టీ వెంగియన్స్, బ్రిటీష్ హాకర్ హరీకేన్, వెస్ట్‌లాండ్ లైసండర్ వంటి అధునాతన ఎయిర్ క్రాఫ్టులు ఐఎఫ్‌లో వచ్చి చేరాయి. అంతేకాకుండా.. భరతగడ్డపై పొరుగు దేశాలు దాడికి తెగబడినపుడల్లా భారత వాయుసేన కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు1.70 లక్షల మంది సిబ్బందితో, 1300 విమానాలతో భారత వైమానిక దళం ప్రపంచంలోనే నాలుగవ పెద్ద వైమానిక దళంగా ప్రసిద్ధి పొందింది.ముఖ్యంగా.. 1960లో ఏర్పడిన కాంగో సంక్షోభ సమయంలోను, 1962లో జరిగి ఇండో-చైనా పోరు సమయంలోను, కాశ్మీర్ కోసం 1965లో పాకిస్తాన్‌తో జరిగి యుద్ధ సమయంలోను, 1971లో జరిగిన బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలోను, 1984లో జరిగి ఆపరేషన్ మేఘదూత్‌లోను, 1988లో ఆపరేషన్ కాక్టస్‌లోను, 1999లో జరిగిన ఆపరేషన్ సఫేద్ సాగర్ (కార్గిల్ వార్) సమయాల్లో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ సేవలు ప్రశంసనీయం. గడచిన ఎనిమిది దశాబ్దాల్లో మన వైమానిక దళం సాంకేతికంగా ఎంతోఅభివృద్ధి చెందింది. ఎటువంటి ముప్పునైనా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉంది.

భారత గగన తలంలోకి ఇతర దేశాల విమానాలు చొచ్చుకుని రాకుండా నిరంతరం నిఘా వేస్తోంది. అదే సందర్భంలో దేశంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు బాధితులను రక్షించడానికి, వారికి సహాయం చేయడానికి వైమానికదళం అందిస్తోన్న సేవలు అమోఘం. 93వ వార్షికోత్సవం సందర్భంగా ఈరోజు ఘజియాబాద్ లోని ఎయిర్ ఫోర్స్ స్టేషన్ హిందాన్ లో జరిగే పెరేడ్ లో వైమానిక దళ ప్రధానాధికారి గౌరవ వందనం స్వీకరిస్తారు.

## ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాలకు పెద్దపల్లి ఎంపీ గడ్డం

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాలకు హాజరయ్యేందు కు మంగళవారం బయలుదేరా రు. ప్రపంచ దేశాల ప్రతినిధులు పాల్గొనే ఈ సమావేశంలో భారతదేశం తరఫున పాల్గొంటూ, దేశ అభివృద్ధి, సమానత్వం, సామాజిక న్యాయం తదితర ప్రధాన అంశాలపై చర్చించను న్నారు. ఇప్పటివరకు భారతదేశం తరఫున చాలా తక్కువ మంది పార్లమెంట్ సభ్యులు మాత్రమే ఈ సమావేశాలకు హాజరు కాగా అలాంటి వేదికపై తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించడం పెద్దపల్లి ప్రజలకు గర్వకారణంగా నిలిచింది.ఐక్య రాజ్యసమితి సమావేశా ల సందర్భంగా వివిధ దేశాల ప్రతినిధులతో వంశీకృష్ణ పరస్పర చర్చలు జరపనున్నా రు. ప్రపంచ స్థాయి అభివృద్ధి కార్యక్రమాలు, సామాజిక సమానత్వం, విద్యా, ఉపాధి అవకాశాల పెంపు అంశాలపై భారత దృక్కోణాన్ని ఆయన ప్రస్తావించనున్నారు.

## విజయనగరంలో గోవా గవర్నర్ తో మంత్రి ఆనం మర్యాదపూర్వక భేటీ

విజయనగరం దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం సందర్భంగా పట్టు వస్త్రాలు సమర్పించారు. తరువాత మాన్సాస్ ట్రస్ట్ చైర్మన్, ఆలయ ధర్మకర్త, గోవా రాష్ట్ర గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు ని విజయనగరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.

ఈ భేటీలో హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంఎల్సీ కావలి గ్రీష్మ, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ పాల్గొన్నారు

## అంబేద్కర్ విగ్రహం దహనం కేసులో వైసీపీ సర్పంచ్ అరెస్ట్

చిత్తూరు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన అంబేద్కర్ విగ్రహం దహనం ఘటన కేసు అనూహ్య మలుపు తిరిగింది. రాజకీయ ప్రత్యర్థులపై బురద చల్లేందుకు ఓ ప్రజాప్రతినిధే ఈ నాటకానికి సూత్రధారిగా వ్యవహరించారని పోలీసుల దర్యాప్తులో తేలడం తీవ్ర కలకలం రేపుతోంది. ఈ ఘటనకు సంబంధించి బొమ్మాయపల్లి గ్రామ వైసీపీ సర్పంచ్ గోవిందయ్యను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ తుషార్ డూడే మంగళవారం వెల్లడించారు.ఘటన వివరాల్లోకి వెళితే... చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవలంపేటలో ఈ నెల 3వ తేదీ అర్ధరాత్రి అంబేద్కర్ విగ్రహం పాక్షికంగా దగ్ధమైన ఘటన తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. అయితే, పోలీసుల విచారణలో అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. విగ్రహానికి సమీపంలో ఉన్న ఓ పూరి గుడిసెకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో ఆ మంటలు ప్రమాదవశాత్తు విగ్రహానికి వ్యాపించాయి. ఈ ప్రమాదాన్ని ఆసరాగా తీసుకున్న సర్పంచ్ గోవిందయ్య, స్థానిక టీడీపీ నాయకులను ఇరికించేందుకు కుట్ర పన్నారు.గుడిసె యజమానురాలితో కలిసి, ఎవరో ఉద్దేశపూర్వకంగానే అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టారంటూ ఓ నాటకాన్ని సృష్టించారు. ఈ ప్రచారం కారణంగా దళిత సంఘాలు, అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుని, పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.విషయంపై లోతుగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు, ఇది ప్రమాదవశాత్తు జరిగిన ఘటన అని, దానిని గోవిందయ్య రాజకీయ లబ్ధి కోసం వాడుకున్నారని నిర్ధారించారు. వివాదాన్ని సృష్టించి, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేశారన్న ఆరోపణలతో గోవిందయ్యను అరెస్ట్ చేసినట్లు ఎస్పీ తుషార్ డూడే తెలిపారు. ఈ ఘటనలో ప్రమేయం ఉన్న మరికొందరిపై కూడా కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని, పూర్తి వాస్తవాలను త్వరలోనే వెల్లడిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## గడ్డి మందు తాగి ప్రేమజంట ఆత్మహత్యాయత్నం



జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలంలో విషాదం చోటు చేసుకుంది. తాటికొండ గ్రామంలో ప్రేమజంట గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. వీరిలో ప్రియుడు మారపాక అన్వేష్ (26) చికిత్స పొందుతూ మృతి చెందగా, ప్రియురాలు గడ్డం పావని (22) వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతోంది. ఆమె పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## జాఫర్ కాలువలో రెండు మృతదేహాలు

నెల్లూరు నగరం సంతపేట పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు మృతదేహాలు కలకలం రేపాయి. రంగనాయకులపేట వద్ద నెల్లూరు బ్యారేజ్ సమీపం లో జాఫర్ కాలువ వద్ద నీటిలో మృత దేహాలలను గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాలను వెలికితీసారు. యువకుల తలల పై బలమైన గాయాలు ఉండడం తో హత్య చేసి పడేసి ఉంటారని అనుమానం. ఘటనా స్థలాన్ని నగర డీఎస్పీ సింధు, సంతపేట సిఐ దశరథ రామారావు పరిశీలించారు. మృతదేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం జీజీహెచ్ కు తరలించారు.

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్ మీద క్రిమినల్ కేసు




హైదరాబాద్ జూబ్లీహిల్స్ కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్ మీద క్రిమినల్ కేసు నమోదయింది. ఎన్నికల సంఘం నిబంధనల ఉల్లంఘనల మీద అధికారులు సీరియస్ అయ్యారు. కోడ్ అమల్లో ఉండగా ఓటర్ కార్డులను నవీన్ యాదవ్ పంపిణీ చేసారు. ఆది ఓటర్లను ప్రలోభాలకు గురిచేసి చర్యగా ఎన్నికల సంఘం భావించింది. జూబ్లీహిల్స్ ఎన్నికల అధికారి రజినీకాంత్ రెడ్డి మధురా నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసారు. నవీన్ యాదవ్ మీద బీఎన్ఎస్ 170, 171, 174తో పాటు ప్రజా ప్రాతినిధ్య చట్టం కింద కేసు నమోదు అయింది.

## ఎమ్మెల్యే నివాసంలో మంత్రులు జూపల్లి కృష్ణరావు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎన్నికల సమీక్ష



పెద్దపల్లి ఆదిలాబాద్ జిల్లా పర్యటన సందర్భంలో పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు నివాసానికి రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక, పురావస్తు శాఖామాత్యులు జూపల్లి కృష్ణారావు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగులు, వృద్ధుల సంక్షేమ, ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖ మాత్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం చేరుకున్నారు. ఈ సందర్భంగా మంత్రులకు ఎమ్మెల్యే విజయరమణ రావు ఘన స్వాగతం పలికారు. అ నంతరం పెద్దపల్లి నియోజకవ ర్గ అభివృద్ధి కార్యక్రమాల గురించి, స్థానిక సంస్థల ఎన్నికలతోపాటు పలు అంశాలపై మంత్రులతో ఎమ్మెల్యే విజయరమణ రావు చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నేను పక్కన ఉంటే వివేక్ ఓర్చుకోవడం లేదు మంత్రి అడ్లూరి లక్ష్మణ్

పెద్దపల్లి పొన్నం ప్రభాకర్ మాదిరిగా నేను అహంకారంగా మాట్లాడటం రాదు. నా వద్ద డబ్బులు లేవు. పొన్నం ఆయన తప్పు తెలుసుకుంటాడునుకున్నాను. నేను పక్కన ఉంటే వివేక్ ఓర్చుకోవడం లేదని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ వ్యాఖ్యానించారు. నేను కాంగ్రెస్ జెండా నమ్ముకున్న వాడిని. మంత్రి గా మూడు నెలల ప్రొగ్రెస్ చూసుకోండి. నేను మాదిగ ను కాబట్టి మంత్రి పదవి వచ్చింది. పొన్నం మారకపోతే జరిగే పరిణామాలు ఆయనే బాధ్యత వహించాలి. నేను మంత్రి కావడం, మా సామజిక వర్గం లో పుట్టడం తప్పా. నేను త్వరలో సోనియా, రాహుల్, ఖర్గే, మీనాక్షి ని కలుస్తా. నేను పక్కన కూర్చుంటే.. వివేక్ లేచి వెళ్లిపోతున్నాడని అన్నారు

# సమాజాన్ని విచ్ఛిన్నం చేయడం, ఓటు-బ్యాంక్ రాజకీయాలకు పాల్పడుతున్న కాంగ్రెస్

## అడ్లూరు లక్ష్మణ్ కుమార్ పై పొన్నం వ్యాఖ్యలు హేయనీయం
## బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్




**హైదరాబాద్ అక్టోబర్ 7 (ప్రజాబలం న్యూస్)**బీభారతదేశంలో సమాజాన్ని విచ్ఛిన్నం చేయడం, ఓటు-బ్యాంక్ రాజకీయాలు చేయడం, సొంతపబ్బం గడుపుకోవడం కోసం, కాంగ్రెస్ పార్టీ, ఇండీ అలయన్స్ లోని ఇతర రాజకీయ పార్టీలు చేస్తున్న కుట్రలు గా బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ అభివర్ణించారు. బిజెపి పార్టీ రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశంలో గత ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ రెడ్ పుస్తకాన్ని పట్టుకొని, రాజ్యాంగం విషయంలో భారతీయ జనతా పార్టీ మరియు ప్రధాని నరేంద్ర మోడీని విమర్శిస్తూ తప్పుడు ప్రచారం చేసినప్పటికీ, ప్రజలు ఆయనను నమ్మలేదు. ఫలితంగా ప్రజల మద్దతుతో మూడోసారి భారతీయ జనతా పార్టీ అధ్వర్యంలో అధికారంలోకి వచ్చిందన్నారు.ప్రస్తుతం బీహార్‌లో గాని, తెలంగాణలో ఉపఎన్నికల సందర్భంలో గాని, కాంగ్రెస్ పార్టీ 42% బీసీలకు రిజర్వేషన్లు ఇస్తున్నారని మోసపెట్టే నాటకాలు చేస్తున్నదని ప్రజలు దీన్ని గమనించాలన్నారు..కాంగ్రెస్ నాయకులు నిత్యం బీజేపీ నేతలను విమర్శించడమే తమ ధ్యేయంగా పెట్టుకున్నారు. భారతీయ జనతా పార్టీ నేతృత్వంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి , కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ , రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పై ఇష్టానుసారంగా, అవహేళన చేస్తూ వ్యాఖ్యలు చేస్తున్నారు.ఒక రాజకీయ పార్టీలో మంత్రి పదవిని పొందిన పొన్నం ప్రభాకర్ వంటి నాయకులు దిగజారి మాట్లాడటం తగదని హితవు పలికారు.. మొన్నటికి మొన్న సొంత మంత్రివర్గంలోని మాదిగ సమాజానికి చెందిన అడ్లూరు లక్ష్మణ్ కుమార్ గారిపై పొన్నం ప్రభాకర్ కించపరుస్తూ వ్యాఖ్యలు చేయడం సమాజం చూసింది. కాంగ్రెస్ మంత్రి పొన్నం ప్రభాకర్ అహంకారపు వ్యాఖ్యలను తీవ్రంగా కుమార్ తీవ్రంగా ఖండించారు..అధికారం వస్తే ప్రజలకు సేవ చేయాలి. నాయకులపై కుల ఆధారిత వ్యాఖ్యలు చేయడం కరెక్ట్ కాదు. ప్రజాస్వామ్యంపై నమ్మకమున్న నేతలు అందరినీ గౌరవించాలని మేము హెచ్చరిస్తున్నాం.ఒకవైపు రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి దిగజారింది. గల్లపెట్టెలో పైసలేమి తెలిసి కూడా, సుప్రీం కోర్టులో కేసులు పెట్టే ప్రయత్నాలు, నాటకాలు చేస్తున్నారు. సాధారణంగా సుప్రీం కోర్టులో విచారణను న్యాయవాదులు చూస్తారు, లేదంటే లీగల్ టీమ్ చూసుకుంటుంది. కానీ బీసీ రిజర్వేషన్ల అంశంపై సుప్రీంకోర్టులో కేసు విచారణ జరుగుతున్న సమయంలో ఉపముఖ్యమంత్రితో పాటు ఇతర మంత్రులు, కాంగ్రెస్ నాయకులు తామేదో ఉద్దరించేందుకు వెళ్తున్నట్లు ప్రజలను మభ్యపెడుతూ ఢిల్లీ బాట పట్టారు. తామే కోర్టులో వాదించినట్లుగా మాటలు చెప్పడం సిగ్గుచేటు.ఇంకెంతకాలం ప్రజలను మభ్యపెడతారు? ఇంకెంతకాలం బీసీలను, ఎస్సీలను మోసం చేస్తారు? అసలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మంత్రుల్లో ఒకరికొకరిపై గౌరవం లేదు. సమన్వయం కూడా లేదు.ఇటువంటి నాయకులు బిజెపి నాయకులను విమర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. వ్యక్తిగత దూషణలతో ఎవ్వరూ గొప్ప వ్యక్తులు కాలేరు.బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వడంలో కాంగ్రెస్ పార్టీ కోర్టు, ఎన్నికల డ్రామాల ద్వారా అన్యాయం చేయడానికి ప్రయత్నిస్తోంది. భారతీయ జనతా పార్టీ మొదటి నుండి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో మద్దతు తెలిపింది. మా ఎమ్మెల్యేలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.కేవలం బీసీ రిజర్వేషన్లలో 42% లో 10% మతాభిప్రాయ ఆధారంగా ముస్లింలను చేర్చడాన్ని మాత్రమే వ్యతిరేకించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీకి నిజమైనచిత్తశుద్ధి ఉంటే, బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను సక్రమంగా నిర్వహించాలని హెచ్చరిస్తున్నాం.ఈ మీడియా సమావేశంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కాంతికిరణ్, కుమ్మరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో అత్యున్నత స్థాయికి చేరిన అసహనం ..
## సీజేఐ గవాయ్‌పై దాడి దీనికి సంకేతం: కేటీఆర్



**హైదరాబాద్ అక్టోబర్ 7 (ప్రజాబలం న్యూస్ )**బీ: సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుండగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై ఓ న్యాయవాది దాడికి యత్నించటాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. దేశంలో అసహనం అత్యున్నత స్థాయికి చేరుకుందన్నారు. ఇలాంటి దాడులు ప్రజాస్వామ్య మూలాలకే ముప్పు అని చెప్పారు. ఇది వ్యక్తిపై దాడి కాదని, వ్యవస్థపైనే దాడి అంటూ ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.'మన దేశంలో అసహనం అత్యున్నత స్థాయికి చేరుకుంది. దీనికి నిన్న సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి గవాయిపై దాడి జరగడం ఒక దారుణమైన సంకేతం. ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయిపై జరిగిన దాడి యత్నాన్ని తీవ్రంగా, నిర్ద్వంద్వంగా ఖండిస్తున్నా. న్యాయవ్యవస్థ గౌరవంపై జరిగిన ఈ సిగ్గుచేటైన దాడి కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదు, ఆ వ్యవస్థపైనే జరిగిన దాడి. విశ్వాసం వంటి సున్నితమైన అంశాలపై ఎలాంటి విభేదం ఉన్నా కూడా హింసను సమర్థించదు. ఇటువంటి దాడులు ప్రజాస్వామ్య మూలాలకే ముప్పు కలిగిస్తుంది' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# ఎర్రగడ్డలో బ్రిగేడ్ సిటాడెల్ వెనుక కాంగ్రెస్ 'గ్రేవ్‌యార్డ్ రాజకీయాలు'
## నివాసితులు వ్యతిరేకత..మద్దతు ప్రకటించిన బిజెపి ఎంపి రఘునందన్ రావు





**హైదరాబాద్ అక్టోబర్ 7 (ప్రజాబలం న్యూస్ )**బీఎర్రగడ్డలో బ్రిగేడ్ సిటాడెల్ వెనుక కాంగ్రెస్ 'గ్రేవ్‌యార్డ్ రాజకీయాలు' చేస్తుందని మహిళలు, పిల్లలు, వృద్ధులు సహా 5,000 పైగా కుటుంబాలు నిశ్శబ్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.. ఈ ఆందోళనకు బిజెపి ఎంపి రఘునందన్ రావు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ హైదరాబాదు ఈ రోజు పాలనకు ఘాటైన దాడిని ఎదుర్కొంటోంది. తన స్వల్ప ఎన్నికల లాభాలను కాపాడుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం, జడ్జిమెంట్ కింద ఉన్న, భద్రతా ప్రాంతాల సమీపంలోని భూమిని సమాధి విస్తరణ కోసం కేటాయించిందన్నారు.శైఖ్‌పేట్%-%జూబ్లీ హిల్స్ ప్రాంతంలో సైన్యం మరియు ప్రజల నిరసనలు ఎదురైన తర్వాత, ప్రభుత్వం దృష్టిని ఎర్రగడ్డకు మార్చింది. బ్రిగేడ్ సిటాడెల్ వెనుక భూమిని హస్తాంతరం చేయాలంటూ గవర్నమెంట్ ఆర్డర్ జారీ చేయబడింది, ఇది కోర్టు నిర్ణయాన్ని ఉల్లంఘిస్తుందన్నరు.

"ఈ భూమిని తాకరాదు."

బ్రిగేడ్, కల్పతరు, వాసవి, బంజారా కాలనీ నివాసితులలో 10,000 మందికి పైగా ప్రజలు భయంతో జీవిస్తున్నారు. "ఈ భూమిని తాకరాదు." అంటూ ఎంపీ రఘునందన్ రావు మరియు బిజెపి నేత లంకల దీపక్ రెడ్డి వారితో నిలబడ్డారు. రఘునందన్ రావు కాంగ్రెస్ "గ్రేవ్‌యార్డ్ రాజకీయాలకు" మాత్రమే తగిన పార్టీ అని ధిక్కారమ వ్యక్తం చేశారు.ప్రజలు అడుగుతున్న ప్రశ్న స్పష్టంగా ఉంది ఎన్నికల కోసం వారి జీవన స్థితిని చేయడం ఎందుకు? డ్రెయినేజ్, ట్రాఫిక్, వర్షపు నీటిపోట్ల వంటి సమస్యలను పరిష్కరించకుండా, ప్రభుత్వం వోట్ల కోసం వివాదాలను సృష్టిస్తోందని విమర్శించారు.చట్టం, సైన్యం, ప్రజల హక్కులను తల్లిచేయడం ు ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. హైదరాబాద్ ఏకీకరణకు నిలిచిన నగరం, కానీ కాంగ్రెస్' చర్యలు సామరస్యాన్ని ఘర్షణకు దారితీస్తాయన్నారు

# వాల్మీకి సమాజాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది

## బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు
## బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు




**హైదరాబాద్ అక్టోబర్ 7 (ప్రజాబలం న్యూస్ )**బీబిజెపి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మహర్షి వాల్మీకి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన స్ఫూర్తిదాయక జీవితాన్ని స్మరించుకున్నారు. మానవ సమాజానికి సత్యం, ధర్మం, న్యాయం, నైతికత మార్గాలను చూపిన మహర్షి వాల్మీకి బోధనలు అందరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ గారు, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కాంతికిరణ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు మాట్లాడుతూ వాస్తవానికి వాల్మీకి సమాజం వెనుకబడిన తరగతులలో భాగంగా ఉంది. అయితే వాల్మీకి సమాజాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది.టీవల గద్వాల ప్రాంతంలో బోయ వాల్మీకి సోదరులు నన్ను కలిసి తమ సమస్యలను వివరించారు. వారికి ఎమ్మార్వో ఆఫీసుల్లో కనీసం కుల ధృవపత్రాలు కూడా ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాల్మీకి సమాజం పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం అన్యాయం.ఇప్పటికైనా వాల్మీకి బోయల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టి సారించాలి. రాష్ట్ర ప్రభుత్వం పదేపదే బీసీలకు, వెనుకబడిన వర్గాలకు న్యాయం చేస్తున్నామంటూ గొప్పలు చెప్పుకుంటోందని కానీ వాస్తవ పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంక్షేమ వసతి గృహాలు, గురుకుల విద్యాసంస్థలు తీవ్రమైన ఇబ్బందుల్లో నడుస్తున్నాయి.ప్రస్తుతం దాదాపు 6 లక్షల 70 వేల మంది విద్యార్థులు గురుకులాల విద్యాలయాల్లో చదువుతున్నారు. కానీ వారికీ తినడానికి సరైన భోజనం లేదు, సురక్షితమైన భవనాలు లేవు. రాష్ట్రంలో ఎక్కువ శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాలు, గురుకులాలు సొంత భవనాల్లేక అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అద్దె బకాయిలు చెల్లించకపోవడంతో యజమానులు భవనాలకు తాళాలు వేస్తున్నారు.ఫలితంగా విద్యార్థులు నాసిరకం భోజనం, పాక్షిక ఆహారం లేదా ఆహార లోపంతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.మరికొన్ని చోట్ల శిథిలావస్థకు చేరిన గురుకులాల భవనాలకు మరమ్మతులు చేపట్టడం లేదు.కాంగ్రెస్ ప్రభుత్వం ముందుగా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ సామాజిక వర్గాల విద్యార్థుల కోసం గురుకులాల్లో అన్ని వసతులు కల్పించేందుకు తగిన నిధులు విడుదల చేయాలి. అన్ని వసతి గృహాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చాలన్నారు.

## ఘనంగా కొమురం భీం 85వ వర్ధంతి

జయశంకర్ భూపాలపల్లి.అక్టోబర్ 7 )జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం ఆఫీసులో తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో మంగళవారం కొమురం భీం 85వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు అనంతరం తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ ఆదివాసీల ఆత్మ గౌరవానికి నిలవెత్తు రూపం. గిరిజనుల ఆరాధ్య దైవం. అడవి బిడ్డల హక్కుల కోసం పోరాటం చేసి ప్రాణాలు అర్పించిన పోరు కెరటం "జల్.జంగల్.జమీన్" నినాదం ఆదివాసీల ఆత్మగౌరవం కోసం చేసిన పోరాటం నిజాం పాలకులకు సింహస్వప్నం. కొమరం బీం అని అన్నారు. తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామర గట్టయ్య. మాట్లాడుతూ నిన్నటి రోజున సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై న్యాయవాది ముసుగు వేసుకున్న ఒక సనాతనవాది కోర్టు హాలులో న్యాయవాదులందరూ చూస్తుండగా దాడికి ప్రయత్నించడం అత్యంత హేయమైన,దుర్మార్గమైన చర్య. స్వతంత్ర న్యాయ వ్యవస్థ మీద దాడి మాత్రమే కాదు, మన భారత రాజ్యాంగంపై దాడి కూడా. మనుస్మృతిని తమ రాజ్యాంగంగా కొనసాగిస్తున్న బిజెపి,ఆర్ఎస్ఎస్, వాటి అనుబంధ సంస్థలకు భారత రాజ్యాంగమును గౌరవించడం, అమలు చేయడం సుతారము ఇష్టం లేదనే విషయం ఈ చర్యతో మరొక్కసారి రుజువు అయింది. గతంలో నూతన పార్లమెంటు భవనం ప్రారంభ ఉత్సవంలో భారత ప్రథమ పౌరురాలు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ని పక్కకు పెట్టడానికి ఆమె ఒక భర్త లేని స్త్రీ అని, ఆదివాసి మహిళ అని, సనాతన మనుధర్మం ప్రకారం ఆ శుభకార్యానికి ఆమెకు అనుమతి లేదని భారతదేశానికే కాదు, ప్రపంచానికి చాటి చెప్పిన విషయం మనందరికీ తెలుసు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షురాలు కుడుమేత సరస్వతి. ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి. యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు. తదితరులు పాల్గొన్నారు.

# మంత్రులు పొన్నం ప్రభాకర్ వివేక్‌పై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సంచలన ఆరోపణలు



**హైదరాబాద్ అక్టోబర్ 7 (ప్రజాబలం న్యూస్ )**బీ: కాంగ్రెస్ మంత్రుల మధ్య విభేదాలు రచ్చకెక్కాయి. తనను ఉద్దేశించి అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్ వివేక్‌పై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సంచలన ఆరోపణలు చేశారు. జరిగిన పొరపాటును ఒప్పుకొని క్షమాపణ చెబితే పొన్నంకు గౌరవం ఉంటుందని, ఇప్పటికైనా తన తీరు మార్చుకోకపోతే జరిగే పరిణామాలకు ఆయనే బాధ్యత వహించాలంటూ వ్యాఖ్యానించారు. తాను పక్కనే కూర్చుంటే లేచి వెళ్లిపోవడమేంటని, సహచర మంత్రిని ఆ మాట అంటే చూస్తూ ఉంటావా అని మంత్రి వివేక్‌ను నిలదీశారు. మాదగిలు అంటే అంత చిన్న చూపా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంత్రి అడ్లూరి వీడియోను విడదల చేశారు.'నేను పక్కన ఉంటే వివేక్ ఓర్చుకోవడం లేదు. పొన్నం ప్రభాకర్ మాదిరిగా నాకు అహంకారంగా మాట్లాడటం రాదు. నా వద్ద డబ్బులు లేవు. పొన్నం ఆయన తప్పు తెలుసుకుంటాడు అని అనుకున్నాను. నేను కాంగ్రెస్ జెండా నమ్ముకున్న వాడిని. మంత్రిగా మూడు నెలల పొగ్రెస్ చూసుకోండి. నేను మాదిగను కాబట్టి నాకు మంత్రి పదవి వచ్చింది. పొన్నం మారకపోతే జరిగే పరిణామాలకు ఆయనే బాధ్యత వహించాలి. నేను మంత్రి కావడం, మా సామజిక వర్గంలో పుట్టడం తప్పా?. నేను త్వరలోనే కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌ని కలుస్తా. నేను పక్కన కూర్చుంటే వివేక్ లేచి వెళ్లిపోతున్నాడు. నేను పక్కన ఉంటే వివేక్ ఓర్చుకోవడం లేదు. ఇది ఎంత వరకు కరెక్ట్' అంటూ ప్రశ్నలు సంధించారు. దళితులు అంటే చిన్న చూపా? అని ప్రశ్నించారు. దీంతో, కాంగ్రెస్ పార్టీలో ఆయన వ్యాఖ్యలు తీవ్ర కలకలం సృష్టించాయి.

ఆ దున్నపోతుగానికి ఏం తెలుసు ?..

'మనకు టైం అంటే తెలుసు.. జీవితమంటే తెలుసు.. వారికేం తెలుసు ఆ..దున్నపోతు గానికి' అంటూ సహచర మంత్రిని ఉద్దేశించి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బాడీ షేమింగ్ వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో ఇన్‌చార్జి మంత్రులు మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశానికి అందరూ వచ్చారు. కానీ ఉమ్మడి కరీంనగర్ జిల్లాకే చెందిన సహచర మంత్రి ఒకరు సమయానికి రాలేకపోయారు. దీంతో పొన్నం అసహనానికి లోనయ్యారు. పక్కనే ఉన్న మంత్రి వివేక్ చెవిలో గుసగుసగా 'మనకు టైం అంటే తెలుసు.. జీవితమంటే తెలుసు.. వారికేం తెలుసు ఆ..దున్నపోతు గానికి' అంటుండగా మైక్ స్పీకర్లు ఆన్‌చేసి ఉండటంతో అది బయటకు వినిపించింది. అప్పటికే మీడియా కెమెరాల్లో అదంతా రికార్డయింది. మళ్లీ కొద్ది నిమిషాలకే 'వస్తుండా? స్టార్ట్ అయినంక జాయిన్ అయితాడా?' అంటూ మైనార్టీ నేతలను ఉద్దేశిస్తూ 'మొదలు పెట్టండి' అని ఆర్డర్ వేసినట్టుగా పొన్నం మాట్లాడారు.మరో మంత్రి లేకుండా ప్రెస్‌మీట్ ఎలా మొదలుపెడుతామని మెనార్టీ నేతలు సందిగ్ధంలో పడి వెనుకముందాడారు. దీంతో మరోసారి పొన్నం మైక్ అందుకొని 'మీరు మాట్లాడుతారా? నన్ను మాట్లాడుమంటారా?' అంటూ దబాయిస్తున్నట్టుగా మాట్లాడారు. ఇదంతా కెమెరాల్లో రికార్డయింది. మీడియా సమావేశం కవరింగ్ కోసం వచ్చిన యూట్యూబర్లు ఈ వీడియోను సోషల్ మీడియాలో పెట్టగా, నిమిషాల్లోనే వైరల్ అయింది. దీంతో నాలుక కరుచుకున్న పొన్నం ప్రభాకర్ ఖండన ప్రకటన చేశారు.

# త్రిబుల్ ఆర్, నిమ్జ్,టిజిఐసి భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

### పి. ప్రావీణ్య జిల్లా కలెక్టర్.

### అవార్డు ఫైళ్లు వెంటనే ఫైనలైజ్ చేయాలని అధికారులకు ఆదేశాలు.

### రెవెన్యూ, నేషనల్ హైవే అథారిటీ, అధికారులతో కలెక్టర్ సమీక్ష.




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/ జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న త్రిబుల్ ఆర్, నిమ్జ్,టిజిఐసి ప్రాజెక్టులకు భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య అన్నారు,మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో త్రిబుల్ ఆర్, నిమ్జ్,టిజిఐసి భూసేకరణ పనులపై రెవెన్యూ, నేషనల్ హైవే అథారిటీ, పరిశ్రమల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆయా ప్రాజెక్టులకు భూసేకరణ వేగవంతంగా చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో కలెక్టర్ చర్చించారు భూ సేకరణ వేగంగా పూర్తి చేయడమే కాకుండా తక్షణమే రైతులకు ప్రయోజనం అందేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. భూ సేకరణకు సంబంధించి రైతులకు చెల్లించాల్సిన అవార్డు ఫైళ్లను వెంటనే ఫైనలైజ్ చేయాలని అధికారులకు ఆదేశించారు. వేరువేరు దశల్లో ఉన్న పనులను సమగ్రంగా సమీక్షించాలన్నారు. పెండింగ్ లో ఉన్న భూ సేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేసి రైతులకు చెల్లించాల్సిన నగదు సకాలంలో అందించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ చర్యల ద్వారా భూసేకరణ పనులు సమర్ధవంతంగా పూర్తి అవ్వడమే కాకుండా, రైతులకు తక్షణమే ప్రయోజనం కలిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి,సంగారెడ్డి ఆర్డీఓ రాజేందర్ ,నేషనల్ హైవే అథారిటీ అధికారులు, పరిశ్రమల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# శిశు గృహా ,సఖి కేంద్రాల్లో తనిఖీలు




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం మంగళవారం నాడు శిశు గృహా ,సఖి నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య తనికి నిర్వహించటం జరిగినది,ఈ తనికి లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య మాట్లాడుతూ పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోండి అని తెలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అన్నారు.మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలని అన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు.




## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

## భారతీయ గ్రంథాల్లో రామాయణం ముకుటాయమానం

## జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/రామాయణ గ్రంధాన్ని రచించి లోకానికి పరిచయం చేసిన మహనీయుడు వాల్మీకి మహర్షి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య అన్నారు,జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ముఖ్య అతిథిగా హాజరై, మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రచించిన రామాయణం, భారత సాంస్కృతిక వారసత్వానికి ఆధారం అయిందని పేర్కొన్నారు,మహర్షి వాల్మీకి రామాయణంలో సకల సద్గుణాలతో సీతారాముల జీవితాన్ని వర్ణించడం జరిగిందన్నారు,సనాతన భారతీయ గ్రంథాల్లో రామాయణం ముకుటాయమానంగా నిలుస్తుందని, మనిషి నైతిక విలువలతో జీవించడానికి దోహదపడుతుందని కొనియాడారు. ఇంత గొప్ప గ్రంధాన్ని రచించిన మహర్షి వాల్మీకి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గర్వకారణమన్నారు. యువత వాల్మీకి రామాయణంలోని విలువలను ఆచరణలో పెట్టితే సమాజం మరింత అభివృద్ధి దిశగా సాగుతుందని అన్నారు. జిల్లా నలుమూలల వాల్మీకి జయంతిని ప్రజలందరూ నిర్వహించుకోవడంతో పండుగ వాతావరణం నెలకొందన్నారు,ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ హెచ్ సెక్షన్ సూపరెంటెండెంట్ విజయలక్ష్మి ,బి సి వెల్ ఫేర్ సహాయ సంక్షేమ అధికారిణి డిఓ అమరజ్యోతి , వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




# స్థానిక సంస్థల ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించడానికి ప్రతి అధికారి కృషి చేయాలి

### అదనపు కలెక్టర్ చంద్రశేఖర్.

### జిల్లా ప్రజా పరిషత్ లో ఫ్లయింగ్ స్కాడ్, జోనల్ అధికారులు, స్టాటికల్ సర్వే లైన్స్ టీం సభ్యులు, సహాయ వ్యయ పరిశీలకులకు శిక్షణ.

### పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ట్రైనర్ లతో శిక్షణ.




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/స్థానిక సంస్థల ఎన్నికలు పారదర్శకంగా నిష్పక్షపాతంగా జరగడానికి ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికలు-2025 నేపథ్యంలో జిల్లాలో ఎంపిక చేసిన ఫ్లయింగ్ స్కాడ్ టీం సభ్యులకు , జోనల్ అధికారులు, స్టాటికల్ సర్వే లైన్స్ టీం సభ్యులు, సహాయ వ్యయ పరిశీలకులకు మాస్టర్ ట్రైనర్ లతో అవగాహన, శిక్షణ కార్యక్రమం జిల్లా పరిషత్ సీఈవో జానకి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు,ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలు పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించడానికి అధికారులు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ప్రతి ఒక్క అధికారి కేటాయించిన బాధ్యతలను విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. తమ ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో రెండు విడతలలో జరగనున్న ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికల వివరాలను అదనపు కలెక్టర్ అధికారులకు వివరించారుఎన్నికల షెడ్యూలు ప్రకారం అధికారులు ఎన్నికల నిబంధనల అమలు, ఎన్నికల లో పోటీ చేసే అభ్యర్థుల వ్యయ పరిశీలన, చెక్ పోస్టు ఏర్పాటు చెక్ పోస్టు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించడం లాంటి కార్యక్రమాలు చేపట్టాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఎన్నికల సమయంలో ఎటువంటి అవకతవకలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. మాస్టర్ ట్రైనర్ లతో ఎన్నికల విధానం పర్యవేక్షణ చర్యలు రికార్డుల పరిశీలన వ్యయ పరిశీలన విధానం అధికారులకు సమగ్రంగా శిక్షణ ఇచ్చారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు, సర్వే లైన్స్ టీంలు తక్షణం విధుల్లో కి వచ్చి ప్రజల్లో ఎన్నికల పట్ల నమ్మకం కలిగించేలా పనిచేయాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఓటర్లను ప్రభావితం చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తే వెంటనే క్షేత్రస్థాయిలోకి సంబంధిత టీంలు వెళ్లి వాస్తవాలను పరిశీలించి, ఏం సి సి కోడ్ నిబంధనలను అనుసరించి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు,ఈ కార్యక్రమంలో ఈ డి ఎస్ సి కార్పొరేషన్ అధికారి రామాచారి ,రెవెన్యూ శాఖ అధికారులు ,ఎన్నికల విభాగం అధికారులు ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# పత్తి రైతు కు మద్దతు ధర కొరకు స్లాట్ బుకింగ్ తప్పనిసరి...

### వ్యవసాయ అధికారులు, మార్కెట్ కమిటీ కార్యదర్శులకు కపాస్ కిసాన్ యాప్ పై శిక్షణ




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/పత్తి రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు సీసీఐ కి పత్తి విక్రయించాలంటే కపాస్ కిసాన్ యాప్ లో తప్పనిసరిగా స్లాట్ బుక్ చేసుకోవాలని మార్కెటింగ్ శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఈ. మల్లేశం అన్నారు, మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో కపాస్ కిసాన్ యాప్ పై వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ ల అధికారులకు జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి రియాజ్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఈ. మల్లేశం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పత్తి రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు సీసీఐకి పత్తి విక్రయించాలంటే రైతులు ముందుగా కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకుని సిసిఐ కేంద్రానికి పత్తిని తీసుకెళ్లాలని సూచించారు.కేంద్ర ప్రభుత్వం ఈ సీజన్లో పత్తి కొనుగోళ్ల కోసం కొత్త "కపాస్ కిసాన్" యాప్‌ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు, ప్రభుత్వం ఈ ఏడాది క్వింటాలు నాణ్యమైన పత్తికి రూ. 8110 రూపాయలు మద్దతు ధర నిర్ణయించినట్లు తెలిపారు. ఈ నూతన యాప్ పై వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. కపాస్ కిసాన్ యాప్ లో వివరాల నమోదు తో సందేహాల నివృత్తి కోసం ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్ 18005995779 కేటాయించినట్లు తెలిపారు, ఈ యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలని యాప్ లో రైతు పేరు, జెండర్, పుట్టిన తేదీ, ఆధార్ నంబర్, గ్రామము, రైతు పట్టాదార్ పాస్ పుస్తకం నెంబర్, పంట సాగు చేసిన సర్వే నెంబర్, విస్తీర్ణం కులము, ఫోన్ నెంబర్ తదితర వివరాలను నమోదు చేసి రైతు ఫోటోని అప్లోడ్ చేస్తే స్లాట్ బుకింగ్ తేదీ వస్తుందని ఆరోజు రైతులు తమ పత్తి పంటను సీసీఐ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి తీసుకు వెళ్లాల్సి ఉంటుంది అన్నారు. పత్తి కొనుగోలులో దళారీ వ్యవస్థ ను నిర్మూలించి రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అందించడంలో కపాస్ కిసాన్ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. ఈ యాప్ పై వ్యవసాయ శాఖ మార్కెటింగ్ శాఖ సిబ్బంది తమ పరిధిలోని రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించి రైతులందరూ ఈ యాప్ లో తమ వివరాలు నమోదు చేసుకొని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జిల్లాలోని వ్యవసాయ సహాయ సంచాలకులు, మార్కెట్ కమిటీ కార్యదర్శులు, సిబ్బంది, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## కొమరం భీమ్ జీవితం స్ఫూర్తిదాయకం

### -మంథనిలో కొమురం భీమ్ కు నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు

మంథని జల్, జంగల్, జమీన్ నినాదంతో అడవిబిడ్డల హక్కుల కోసం పోరాడి అమరుడైన కొమరం భీమ్ జీవితం ప్రతిఒక్కరికి స్ఫూర్తిదాయకమైనదని మంథని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు.మంథని మాజీ ఏమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు ఆదివాసి హక్కులకై పోరాడి ప్రాణత్యాగం చేసిన కొమరం భీమ్ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం మంథని పట్టణంలోని రాజగృహలో టిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కొమురం భీమ్ చిత్ర పటానికి పూల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం నిజాం సర్కారుపై పోరాడిన గిరిజన పోరాట యోధుడు కొమరం భీం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఏగోలపు శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మణ్, యూత్ అధ్యక్షులు కొండా రవీందర్, సింగిల్ విండో డైరెక్టర్ మాచిడి రాజు గౌడ్,సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు కనవేని శ్రీనివాస్ యాదవ్, నాయకులు గోబూరి వంశీ, ఎరుకల రవి, జంజర్ల శేఖర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, మాజీ కౌన్సిలర్ కాయితి సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ పెగడ శ్రీనివాస్. వేల్పుల గట్టయ్య. మంతెన లక్ష్మణ్,పుప్పాల తిరుపతి,ఎస్కే జావీద్,యండి ఇర్ఫాన్, అసిఫ్ ఖాన్, బండారి శ్రీకాంత్,పోలు కనకరాజు, చిలుక సారయ్య,మబ్బు నాగరాజు,బోనాల నరేందర్,దాసరి దర్మేందర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి జీవితాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలి

## మున్సిపల్ కమీషనర్ తుంగపిండి రాజలింగు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 7:**శ్రీ మహర్షి వాల్మీకి జీవితాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని మందమర్రి మున్సిపల్ కమీషనర్ తుంగపిండి రాజలింగు అన్నారు. శ్రీ మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని మంగళవారం పురపాలక సంఘ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీ మహర్షి వాల్మీకి చిత్ర పటానికి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ

రామాయణ మహా కావ్యాన్ని ప్రపంచానికి అందించిన ఆది కవి మహర్షి వాల్మీకి, మానవ సంబంధాలను వాటి విలువలను తెలియపరిచిన మహాకవి వాల్మీకి అని కొనియాడారు. బందిపోటుగా జీవనం ప్రారంభించిన వాల్మీకి ఋషి గా మారి మహాకావ్యాన్ని ప్రపంచానికి అందించారని అని అందరూ ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని రామాయణంలో పొందుపరిచిన మానవ సంబంధం బంధాల విలువలను అనుసరించాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏం. సుమతి, రెవిన్యూ ఆఫీసర్ పి. కృష్ణ ప్రసాద్, మేనేజర్ టి. రాజేశ్వరి, సీనియర్ అసిస్టెంట్ ఏ. రాణి, ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ ఈ. వసంత్, సీనియర్ అసిస్టెంట్ ఈ. రాజేశ్వరి, జూనియర్ అసిస్టెంట్లు బి. విమల రాణి, పి. పున్నం చందర్, డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ బి. శ్యాంబాబు, సిస్టం మేనేజర్ ఏ. శిరీష్, ఇన్చార్జి టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ఏ. రఘురాం మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేయాలి

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి









**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 7:**మంగళవారం అల్వాల్ లోని ఐటిఐ కాలేజీలో నూతనంగా ప్రారంభించిన ఏటీసీ సెంటర్ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఏ టి సి సెంటర్ లో పెండింగ్ లో ఉన్న ఏసీ ఫిట్టింగ్,కంప్యూటర్ ఇన్స్టాలేషన్ వంటి పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. సెంటర్లోని మిషనరీని తరగతి గదులను పరిశీలించారు మొత్తము ఎంతమంది విద్యార్థులు ఉన్నారని ఎన్ని ట్రేడ్లు ఉన్నాయని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు ఒక్కొక్క ట్రేడ్ లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని వారికి సరిపడా బోధన సిబ్బంది ఉన్నారా అని ఆరా తీశారు, టెక్నాలజీ కోర్సులలో ప్రాక్టికల్ థియరీ క్లాసులు నిర్వహిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.

బోధన సిబ్బంది సమాధానం ఇస్తూ వర్క్ షాప్ రూఫ్ లీకేజ్ అవుతుందని పారిశుద్ధ్య సిబ్బంది కొరత ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి తదుపరి చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ పర్యటనలో డివో శేఖర్ రెడ్డి, సూపరింటెండెంట్ శైలజ, బోధన సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మృతుడి అంత్యక్రియలకు ఎస్ కే ఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 7 ( ప్రజాబలం ) వికారాబాద్, జిల్లా:**మర్పల్లి/ మండల పరిధిలోని నర్సాపూర్ పెద్దతండా కు చెందిన అంగోత్ పాండు (55) సోమవారం రాత్రి ఆకస్మాత్తుగా మృతి చెందాడు.. తండా వాసుల ద్వారా అట్టి విషయం తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డిమంగళవారం పాండు అంత్యక్రియల నిమిత్తం 5 వేల రూపాయలు పంపించారు. స్థానిక మాజీ సర్పంచ్ ధరమ్ సింగ్ తండా వాసులతో కలిసి మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ కే ఆర్,పంపిన నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో కిషన్, హరి చందర్, సురేశ్, చంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..




# జి .ఎం కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 7:**మందమర్రి ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన వాల్మీకి మహర్షి జయంతి వేడుకలలో ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ మరియు యూనియన్ నాయకులు ఉన్నతాధికారులు పాల్గొని వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు వాల్మీకి జయంతి లేదా పర్గత్ దివస్ అని పిలువబడే వాల్మీకి జయంతి, భారతీయ చంద్రమాన క్యాలెండర్లో అశ్విన్ మాసంలోని పౌర్ణమి రోజున (పూర్ణిమ) వస్తుందని, ఇది సాధారణంగా సెప్టెంబర్ లేదా అక్టోబర్లో వస్తుందని. రామాయణం అనే మహాకావ్యాన్ని రచించిన ఋషిని గౌరవించటానికి ప్రతి సంవత్సరం దీనిని జరుపుకుంటారు అని అన్నారు. ఈ రోజు మహర్షి వాల్మీకిని సంస్కృత సాహిత్యంలో ఆదికవి (మొదటి కవి) మరియు రామాయణ రచయితగా గౌరవిస్తూ ఆయనను స్మరించుకుంటుందని అన్నారు. ఈ సందర్భం రత్నాకర్ అనే దొంగ నుండి వాల్మీకి గొప్ప ఋషిగా మారడాన్ని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు గమనించాలని వారు చూపిన సన్మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, ఏ.ఐ.టి.యు.సి మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సీ.ఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షులు రమేష్, ఇన్చార్జి పర్సనల్ మేనేజర్ ఎం.డి ఆసిఫ్, సీనియర్ పి.ఓ సత్యనారాయణ, జి.ఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏనుగు జెండా ఎగరేస్తాం

## బి.ఎస్.పి జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 7:**స్థానిక సంస్థల ఎన్నికలలో ఏనుగు జెండా ఎగరవేస్తామని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం మందమర్రి పట్టణంలో గల తన స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు కార్యకర్తలు జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల బరిలోకి దూకేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. బీసీ వాదానికి నిలువెత్తు రూపం బహుజన్ సమాజ్ పార్టీ అన్నారు. మంచిర్యాల జిల్లా పరిషత్ చైర్మన్ ని, ఎంపీపీ లను కైవసం చేసుకుంటామని తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పార్టీ అభ్యర్థుల విజయానికై శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని జిల్లా వ్యాప్తంగా ఉన్న బహుజన బిడ్డలందరూ బహుజన్ సమాజ్ పార్టీ ఏనుగు గుర్తును ఆశీర్వదించాలని కోరారు. మహనీయుల ఆశయాలే తమకు ప్రేరణ అని కాన్సిరాం ఆశయాలను సాకారం చేసేది బహుజన్ సమాజ్ పార్టీ అని తెలిపారు. బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రామ్ శేఖర్, రాష్ట్ర నాయకులు కాదశి రవీందర్ ఆధ్వర్యంలో పార్టీని జిల్లా వ్యాప్తంగా మరింత బలోపేతం చేస్తామన్నారు. ఈ సమావేశంలో మందమర్రి పట్టణ అధ్యక్షులు గాజుల శంకర్, మందమర్రి మండలం అధ్యక్షులు ఎస్. కె రహీమ్ బాబాలు పాల్గొన్నారు.

# డ్రైనేజీ మరమ్మతులు సరిగా లేక ఇబ్బందులు పట్టించుకోని అధికారులు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 07 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** ఆందోల్,– జోగిపేట మున్సిపాలిటీ, హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల, అయ్యప్ప స్వామి ఆలయం సమీపంలో, దగ్గర, నెలల తరబడి నీరు నిలిచి, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రోజు వందల సంఖ్యలో అధికారులు నాయకులు పర్యటిస్తున్న, వారికి ఈ ఇబ్బంది కనిపించడం లేదా అని, పలువురు వాహనదారులు, తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, పట్టణ మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు, కొత్తగా డ్రైనేజ్ మురికి కాలువలు, రోడ్డుకు ఎత్తుగా నిర్మించి గాలికి వదిలేశారు, రోడ్డు కంటే మీటర్ ఎత్తులో, డ్రైనేజీ కాలువ నిర్మించడంతో, రోడ్డుపైనే నెలల తరబడి, నీరు నిలిచే పరిస్థితి ఏర్పడిందని, తద్వారా రోడ్డుపై మురికి నీరు పాకురు పట్టి, ప్రయాణికులకు ప్రమాదకరంగా మారింది, రోడ్డుపై నీరు పోవడానికి, వాల్ ఏర్పాటు చేయకపోవడంతో, నీరు రోడ్డుపైనే ఉండే పరిస్థితి, తద్వారా పిచ్చి మొక్కలు, దోమలు,స్వైర విహారం చేస్తున్నాయి, డ్రైనేజీ ఉపయోగంలోకి తెకపోవడంతో, చుట్టూ గడ్డి మట్టి చేరి నిరు రోడ్డుపై నిలిచిపోయే పరిస్థితి, పక్కనే ఉన్న కాలనీవాసులు, అనేక రకాలుగా దోమలు, పాములు,వచ్చి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, వెంటనే సంబంధిత అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని వారు కోరారు......

# పశువుల పాకగా పుల్కల్ బస్టాండ్



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 07 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** పుల్కల్ మండల కేంద్రంలో రెండు దశాబ్దాల క్రితం, రూ, 6.5, లక్షలు ఖర్చుపెట్టి, ప్రయాణికుల కోసం నిర్మించిన, బస్టాండ్ ను, వినియోగించకపోవడంతో పశువుల పాకగా మారింది, బస్టాండ్ లో బస్సులు ఆపకుండా, దగ్గరలోని హోటల్ వద్ద ఆపుతుండడంతో, నిరుపయోగంగా మారింది, దీంతో పశువుల పాకగా, మందుబాబులకు అడ్డాగా మారింది, చిన్న చిన్న మరమత్తులు చేసి, బస్టాండ్ ను,ఉపయోగంలోకి తేవాలని, ప్రయాణికులు కోరుతున్నారు....

# 30 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 07 (ప్రజాబలం ) సంగారెడ్డి జిల్లా:** అందోల్ నియోజకవర్గం పరిధిలో గల అల్లాదుర్గం, హైవేపై, అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యంను, టాస్క్ ఫోర్స్ పోలీసులు, పట్టుకున్నట్లు, ఎస్సై, శంకర్, పేర్కొన్నారు, ఎస్సై,శంకర్, కథనం ప్రకారం, సోమవారం టాస్క్ ఫోర్స్ సిఐ,కృష్ణమూర్తి, ఆధ్వర్యంలో అల్లాదుర్గం, హైవేపై తనిఖీలు నిర్వహిస్తున్న తరుణంలో, అటుగా వస్తున్న బులెరో వాహనాన్ని తనిఖీ చేయగా, వాహనంలో 60,బ్యాగుల రేషన్ బియ్యం కానవచ్చాయి అన్నారు, రేగోడు,నుంచి మండలంలోని రాయలంక, తండకు చెందిన డ్రైవర్ వద్యా ధనుష్, రేషన్ బియ్యంను, తరలిస్తున్నట్లు గుర్తించామన్నారు, వాహన డ్రైవర్ వాద్యా ధనుష్,పై కేసు నమోదు చేసి, అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని, సివిల్ సప్లై అధికారులకు అప్పగించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు, అల్లాదుర్గం, ఎస్ఐ, శంకర్, వివరించారు....

## మర్పల్లి నుండి మోమిన్,పేట్ ప్రధాన రహదారిభయంకరంగా మారి ఇబ్బందులు పడుతున్న ప్రజలు



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి అక్టోబర్ 7 ( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి / మర్పల్లి నుండి కొత్తలాపూర్ సిరిపూర్ చంద్రశేఖర్ నగర్ కాలనీ వరకు అతి భయంకరంగా మారిన రోడ్డు భయాందోళనకు గురవుతున్న ప్రజలు భారీ వర్షాలు కురవడం వలన గుంతలన్నీ జలమయమై ప్రజల రాకపోకలకు చాలా ఇబ్బందికరంగా రోడ్డు పరిస్థితి ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తపరిచారు ఇట్టి రోడ్డును అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేయించాలని ప్రజా క్షేమంలో భాగంగా వెంటనే మరమ్మతులు ప్రారంభించాలని కోరారు రాత్రివేళ ప్రయాణికులకు ఇబ్బందికరంగా అసౌకర్యవంతంగా గుంతలు గుంతల నిండా నీళ్లు ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు కావున ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతులు చేయించాలని ప్రజలు ఆవేదన వ్యక్తపరిచారు

## ఏకలవ్య నగర్ లో ఖాళీ ప్రదేశంలో పేరుకుపోయిన చెత్తను గడ్డి మొక్కలను శుభ్రం చేపించిన కార్పొరేటర్ చామకూరి వెంకట్ నారాయణ



**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 7 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ డివిజన్ లోని ఏకలవ్య నగర్ నందు ఖాళీ ప్రదేశంలో భారీగా పెరిగిన చెత్తను గడ్డి మొక్కలను శుభ్రం చేయించారు ఈ కార్యక్రమంలో జవాన్ నాగరాజు పాషా నర్సిరెడ్డి భాస్కర్ బాల శివరాం శ్యామల రాజు వరికోటి భాస్కర్ విజయలక్ష్మి కన్నెబోయిన ముత్తయ్య మరియు తదితరులు పాల్గొన్నారు

# ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) అక్టోబర్ 7 :** 2025 – 26 ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో,ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సక్రమంగా నిర్వహించాలని, అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తెలిపారు.

మంగళవారం తాడ్వాయి రైతు వేదికలో జిల్లా అదనపు కలెక్టర్ సి.హెచ్. మహేందర్ జీ. తాడ్వాయి, గోవిందరావుపేట మండలాల పరిధిలోని వివిధ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు నిర్వహించిన శిక్షణ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్లో ముందస్తు ప్రణాళిక ప్రకారం జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల ఏర్పాటు నిర్వహణ సంబంధిత అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులందరూ టార్పాలిన్ కవర్లు ఎక్కువగా ఉంచుకోవాలన్నారు. ఐకెపి, సమ భావన సంఘాల సభ్యులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలు, తదితర సంస్థల ద్వారా జిల్లాలో సుమారు 175 కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ, అందుకోసం జిల్లా స్థాయి దాన్యం కొనుగోళ్ల కేంద్రాల కమిటీ ద్వారా ప్రభుత్వం సూచించిన ప్రకారం ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు.



ధాన్యం సేకరణ వివరాలను వ్యవసాయ శాఖ ద్వార స్వీకరించి కేంద్రాలకు వచ్చే దాన్యం పూర్తి వివరాలు డాటా ఎంట్రీ లో పొందుపరచాలన్నారు. కొనుగోలు రవాణా, డ్రై మిషన్,ప్యాడి క్లీనర్స్, వేయింగ్ మిషన్స్, మ్యాచ్చుర్స్, ఆటోమేటిక్ జాలి మిషన్లు, ముందస్తుగా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.

కేంద్రాలలో గన్ని సంచులు, అవసరానికి అనుగుణంగా ముందస్తుగా సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు సెంటర్లో కనీస వసతులైన మంచినీరు, టెంట్, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు.

ప్యాడి సెంటర్లను శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ట్యాబ్ ఎంట్రీ ప్రతిరోజు చేయాలన్నారు.

కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు పంపే విధంగా ప్రణాళిక ప్రకారం లారీలను, హమాలీలను సిద్ధంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని, కొనుగోళ్లకు సంబంధించి దాన్యం డబ్బుల ను రైతుల ఖాతాలలో వెంటనే జమ అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని, కేంద్రాలలో నిబంధనల ప్రకారం అన్ని సౌకర్యాలు కల్పించడం కోసం అన్ని శాఖల సమన్వయంతో ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని ఆయన తెలిపారు.

ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి షా ఫైజల్ హుస్సేని, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ రాం పతి, జిల్లా సహకార అధికారి సర్దార్ సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏ.టి.సి. నైపుణ్య కోర్సులను యువత సద్వినియోగం చేసుకోవాలి. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.





**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) అక్టోబర్ 7 :** ఏ.టి.సి నైపుణ్య కోర్సులను యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఏటూరు నాగారం, వాజేడు మండలాలలోని, ప్రభుత్వ ఆర్.ఐ.టి.ఐ (%=×u×%), ఎ.టి.సి (%ూుజ%) కేంద్రాలను సందర్శించారు

ఈ సందర్భంగా క్యాంపస్‌లను పరిశీలించి, సిబ్బందితో, శిక్షణార్థులతో మాట్లాడి, శిక్షణా కార్యక్రమాల పురోగతి, సదుపాయాలు, %ూుజ% పనుల స్థితిని సమీక్షించారు.

ఈ సందర్భంగా %ూుజ% కోసం వచ్చిన మెషినరీ, ఫర్నిచర్, కంప్లీట్ కావలసిన పెండింగ్ పనులు, రిక్రూట్మెంట్ అయిన ట్రైనర్స్ గురించి వివరాలు అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులకు అన్నివసతులు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ నాణ్యత, వృత్తి విద్యా సదుపాయాల విస్తరణ, విద్యార్థుల ప్రాక్టికల్ నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. విద్యార్థుల శిక్షణా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా శిక్షణా విధానాలను నవీకరించాలని అధికారులను ఇన్‌స్ట్రక్టర్లను సూచించారు. ప్రస్తుత ఏ.టి.సి సెంటర్ ద్వారా అందించే నైపుణ్య శిక్షణ చాలా ప్రాముఖ్యమైందని అన్నారు.

తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చే దిశగా పిల్లలు బాగా చదువుకొని మన జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని కలెక్టర్ సూచించారు.

కలెక్టర్ సందర్శనతో సంస్థలలో సిబ్బంది విద్యార్థుల్లో ఉత్తేజం నెలకొంది.

ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ప్రిన్సిపాల్ ఎస్.జగన్మోహన్ రెడ్డి, వాజేడు ప్రిన్సిపాల్ శేఖర్, ఎం పి డి ఓ లు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, ఇన్‌స్ట్రక్టర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన న్యాయమూర్తి పై దాడి రాజ్యాంగం పై దాడి.

## దాడికి యత్నించిన న్యాయవాదిపై జీవితకాల నిషేధం విధించాలి.

## వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** సోమవారం రోజున సుప్రీంకోర్టులో కేసు విచారణ సమయంలో చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి పై ఓ లాయర్ డయాస్ వద్దకు వెళ్లి షూ తీసి ఆయనపై విసరడానికి ప్రయత్నించడం రాజ్యాంగం పై దాడి అని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం అన్నారు. మంగళవారం రోజున దాడికి ప్రయత్నించడాన్ని నిరసిస్తూ వేములవాడ కోర్టు ప్రధాన ద్వారం ముందు న్యాయవాదులతో నిరసన తెలిపి కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడికి యత్నించిన లాయర్ పై జీవితకాల నిషేధం విధించాలని, భారత రాజ్యాంగ రక్షకుడైన చీఫ్ జస్టిస్ పై దాడి పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం నిర్దాక్షణ్యంగా వ్యవహరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, క్రీడల కార్యదర్శి మనోహర్, నాగుల సత్యనారాయణ, విద్యాసాగర్ రావు, దేవేందర్, రాజు, కనికరపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు భూములు నమ్ముకుని బతుకుతుంటే, రేవంత్ రెడ్డి భూములు అమ్ముకుని బతుకుతున్నాడు: మెతుకు ఆనంద్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి అక్టోబర్ 7 ( ప్రజాబలం )** వికారాబాద్ జిల్లా: నవపేట్, మండలంలో ప్రజలతో మాట్లాడినమాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారితో కలిసి లినవాబ్ పెట్లిమండలం లిచిట్టి గి ద్య త్రిబుల్ ఆర్ బాధిత రైతులనుపరామర్శించిన వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే లిడాక్టర్ మెతుకు ఆనంద్, తక్కువధరలకు తమ భూములు లాక్కునేందుకు ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, ఎలాగైనా తమ భూములను కాపాడాలని కోరిన బాధిత రైతులకు ఈ విషయంలో ఎల్లవేళలా అండగా ఉంటామని మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిభరోసా ఇచ్చారు.

ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే లిడాక్టర్ మెతుకు ఆనంద్, మాట్లాడుతూ.



రాష్ట్రంలో రైతులు భూములు నమ్ముకుని బతుకుతుంటే, రేవంత్ రెడ్డి మాత్రం భూములు అమ్ముకుని బతుకుతున్నాడు. రాష్ట్రంలో విలువైన భూములపై కన్నేసిన రేవంత్ రెడ్డి వాటిని అమ్మే పనిలో నిమగ్నమైపోయారు.కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి త్రిబుల్ ఆర్ (రీజనల్ రింగ్ రోడ్) అలైన్మెంట్ పైన కనీస అవగాహన లేకపోవడం సిగ్గుచేటు.

ముఖ్యమంత్రి , మరియుస్పీకర్ , మంత్రులు మరియు ఎమ్మెల్యేలు త్రిబుల్ ఆర్,బాధిత రైతులతో సమావేశం ఏర్పాటు చేసుకొని ఒకసారి వారి బాధలు వినాలి.

త్రిబుల్ ఆర్ బాధిత రైతులందరు పార్టీలతో సంబంధం లేకుండా ప్రజాప్రతినిధులను వారి ఇళ్లకు వెళ్లి నిలదీయండి.మన వికారాబాద్ జిల్లా నుంచి ముఖ్యమంత్రి ఉండడంతో జిల్లా ప్రజలందరు అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు... కానీ లిఆనాటి రోజులు తెస్తా అని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజంగానే అందరిని రోడ్డుమీదకు లాగారు.తన ఫ్యూచర్ ఏంటో తెలియని ముఖ్యమంత్రి ఫ్యూచర్ సిటీ అని గొప్పలకు వెళ్తున్నాడు.

భూములు కోల్పోతున్న రైతులకు భూమికి భూమి లేదా సంతృప్తి కలిగేలా పరిహారం అందించి, వారి పూర్తి అంగీకారంతో మాత్రమే భూ సేకరణ జరపాలి. పాలకులు మరియు అధికారుల సమన్వయ లోపంతో అనేకమైన తప్పులతో జీవోలు జారీ చేసి, రైతులను, ప్రజలను అయోమయానికి చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో టి ఎస్ ఈ డబ్ల్యూ ఐ డి సి మాజీ చైర్మన్ లినాగేందర్ గౌడ్,బిసి కమిషన్ మాజీ సభ్యులు లిశుభప్రద్ పటేల్ , దేశామొల్ల ఆంజనేయులు, భరత్ రెడ్డి, దయాకర్ రెడ్డి, విజయ్, శాంతకుమార్, గౌస్,బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు, రైతులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జమ్మికుంట జడ్పీటిసిగా అవకాశం కల్పించండి – కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ ను కోరే నవ్య శ్రీ– కోరే రాజ్ కుమార్ దంపతులు



**హుజరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 7** జమ్మికుంట మండలం రంగంపల్లి జగ్గయ్యపల్లి గ్రామంలో అందరికీ ఆత్మీయుడు కోరే రాజ్ కుమార్ గతంలో వరంగల్ వేయి స్తంభాల గుడి గుడి చైర్మన్ చేశారు. మొదటి నుండి కాంగ్రెస్ వాది ఇప్పుడు జమ్మికుంట జడ్పీటిసి మహిళా కావడంతో తన సతీమణి కోరే నవ్య శ్రీ కొరకు కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ఆశిస్తున్నాడు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు ను మర్యాదపూర్వకంగా కలిసి వారి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే కల్పించాలని కోరారు.

# ప్రణాళిక ప్రకారము రాజన్న ఆలయ విస్తరణ పనులు పూర్తి చేయాలి.

## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఎం. హరిత.

## వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధిపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష.

## భీమేశ్వర ఆలయంలో క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనుల పరిశీలన.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం విస్తరణ, అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఎం. హరిత ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ ముందుగా శ్రీ రాజరాజేశ్వర స్వామి ని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆమెకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం కళ్యాణమండపంలో వేద పండితులు, ఆలయ అర్చకులు కలెక్టర్ కు ఆశీర్వచనం చేశారు. కలెక్టర్ కు ఆలయ ఈవో రమాదేవి ప్రసాదం అందజేశారు. ఆలయ ప్రాంగణంలో చేపడుతున్న కట్టడాల కూల్చివేత పనులను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం విస్తరణ, అభివృద్ధిపై ఆలయ అతిథి గృహంలో వి టి ఏ డి ఏ, ఆలయ అధికారులు, అర్చకులు, ఆర్ అ%ఠ% బి, రెవిన్యూ, మున్సిపల్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఆలయ విస్తరణ, అభివృద్ధిపై రూపొందించిన నమూనాను కలెక్టర్ కు క్షేత్ర ఆర్కిటెక్ట్ సూర్యనారాయణమూర్తి విపులంగా వివరించారు. ప్రస్తుతం ఉన్న భవనాల కూల్చివేత పనులు, ప్రణాళిక ప్రకారం చేపడుతున్న చర్యలపై ఆరా తీశారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. హరిత మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు మెరుగైన సదుపాయాలు, మౌలిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులకు వి టి ఏ డి ఏ ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఆలయ విస్తరణకు పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. రోజువారిగా చేపట్టే పనుల వివరాలు ఇవ్వాలని సూచించారు. నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని కాంట్రాక్టర్ కు ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో భాగంగా ప్రతిరోజు ముఖ్యమేనని, ఒక్కరోజు కూడా వృధా చేయకుండా పనులు కొనసాగించాలని తెలిపారు.



వచ్చే మేడారం సమ్మక్క బిసారాలమ్మ జాతరకు ముందు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఇబ్బందులు కలగకుండా పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెలలో శృంగేరి పీఠాధిపతులు రానున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. సాధ్యాసాధ్యాలను పరిశీలించి పనులు ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని, క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.

భీమేశ్వర ఆలయంలో క్షేత్రస్థాయిలో పరిశీలన.

భీమేశ్వర ఆలయంలో భక్తుల సౌకర్యార్థం అభిషేకం, అన్న పూజ, కోడె క్యూలైన్లో, కౌంటర్స్, ప్రసాదం తయారీ విభాగం, నిత్య కళ్యాణం, సత్యనారాయణ స్వామి వ్రత మంటపంతో పాటు పలు ప్రదేశాలను ఆలయ అధికారులు, ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు.

ఈ సమావేశంలో ఆర్ %ఠ% బి సి ఈ రాజేశ్వర్ రెడ్డి, ఆలయ ఈవో ఎల్. రమాదేవి, క్షేత్ర ఆర్కిటెక్ట్ సూర్యనారాయణమూర్తి, ఆర్ అండ్ బి ఈ ఈ నరసింహ చారి, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, వేములవాడ అర్బన్ తహసిల్దార్ విజయప్రకాష్ రావు, వి టి ఏ డి ఏ సెక్రటరీ ఆన్సర్, ఆలయ ఇన్చార్జి స్థానాచారి నమలిగొండ ఉమేష్, ప్రధాన అర్చకులు ఈశ్వర గారి సురేష్, ఉప ప్రధానార్చకులు చంద్రగిరి శరత్, ఆలయ ఈ ఈ రాజేష్, మరియు ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతిక వృత్తి విద్యను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్






**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07 :** ప్రభుత్వం అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా విద్యార్థులకు అందిస్తున్న అధునాతన సాంకేతిక వృత్తి విద్యను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని జన్నారం మండల కేంద్రంలో గల అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ ను ఆకస్మికంగా సందర్శించి రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సాంకేతిక వృత్తి విద్య కోర్సులను సద్వినియోగం చేసుకొని అభ్యర్థులు స్వయం ఉపాధి పొందాలని తెలిపారు.నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా ఈ కేంద్రాలలో వృత్తి విద్య కోర్సులను అందించడం జరుగుతుందని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి ఇంటర్మీడియట్ కొరకు అదనంగా నిర్మిస్తున్న గదుల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ విద్య సంస్థలను బలోపేతం చేస్తూ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడంతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామంలో గల రామ్ లక్ష్మణ్ రైస్ మిల్లును సందర్శించి రైస్ మిల్లుకు కేటాయించిన సి.ఎం.ఆర్.లక్ష్యాల పురోగతిని పరిశీలించారు.రైస్ మిల్లులకు కేటాయించిన సి.ఎం.ఆర్. లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని, సంబంధిత శాఖల అధికారులు రైస్ మిల్లుల నిర్వాహకుల సమన్వయంతో లక్ష్యసాధనకు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాలు మనందరికీ స్ఫూర్తిదాయకం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 07 :** మహనీయుల ఆశయాలు మనందరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన మహర్షి వాల్మీకి జయంతి,కొమురం భీం వర్ధంతి వేడుకలలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మొహమ్మద్ విలాయత్ అలీ, సంబంధిత శాఖల అధికారులతో కలిసి హాజరై వాల్మీకి,కొమురం భీం చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మహనీయుల ఆశయాలు అందరికీ ఆదర్శనీయమని అన్నారు.సత్యం, నీతి,ధర్మం, కర్తవ్యాలను మనకు అందించింది మహర్షి వాల్మీకి రచించిన "రామాయణం" అని,ప్రపంచానికి కర్తవ్య బోధన చేసిన మహా గ్రంథం అని అన్నారు. సత్యం,నీతి, ధర్మ మార్గాలను రామాయణం ద్వారా భవిష్యత్తు తరాలకు అందించారని, వాల్మీకి బోధనలు న్యాయం,సమానత్వ స్థాపనకు ప్రేరణగా నిలిచాయని అన్నారు.ఆదివాసుల ఆరాధ్య దైవం కొమురం భీమ్ అని అన్నారు.తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు ఎదురు నిలిచి పోరాడిన వీర యోధుడు, ఆదివాసీల ముద్దుబిడ్డ కొమురం భీం అని అన్నారు.కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమరి మండలం జోడేఘాట్ లో జన్మించి ఆదివాసి గిరిజనుల సంక్షేమం కోసం నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకించి వీరోచిత పోరాటం చేశారని, ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ప్రభుత్వం మహనుభావుల జయంతి,వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని,వారి ఆదర్శాలను భావితరాలకు స్ఫూర్తిగా అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పోటీ చేస్తున్నది

## సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కమిటీ



**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 7 (ప్రజాబలం)** ఖమ్మం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికలు ఎంపీటీసీ జడ్పీటీసీ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ వేసిన విషయం అందరికీ తెలిసినదే. సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల ఎన్నికల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఖమ్మం డివిజన్ పరిధిలో కారేపల్లి, కామేపల్లి, ఏన్కూరు, వైరా, కొణిజర్ల, చింతకాని బోనకల్లు రఘునాథపాలెం మండలాలలో పార్టీ నిర్మాణం ఉన్న గ్రామాలలో పోటీ చేస్తుందని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల నాడు అనేక ఉచిత వాగ్దానాలు చేసి అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను నిలువునా మోసం చేసిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తికావస్తున్నా స్థానిక సంస్థల ఎన్నికలు జరపకుండా గ్రామీణ ప్రాంతంలో పాలనను గాలికి వదిలేసిందన్నారు పాలకవర్గాలు లేక గ్రామపంచాయతీలో పనులు నడవక గ్రామాలు, మండలాలు గ్రామీణ ప్రాంతాలు మొత్తం దుర్భరంగా ఉన్నాయన్నారు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయన్నారు ప్రస్తుతం ఎంపీటీసీ, జడ్పిటిసి, పంచాయతీ పరిషత్ ఎన్నికలు జరుగుతున్న



నేపథ్యంలో దళారులు, పెత్తందారులు, డబ్బులు వెదజల్లి ప్రజలను అనేక ప్రలోభాలకు గురిచేసి ఓటును సరుకుగా మార్చి ఓటుకు నోటు అనే పద్ధతిని ప్రవేశపెట్టి ప్రజల ఓట్లను కొనుగోలు చేసి గ్రామాలపై ఆధిపత్యం చలాయించాలని చూస్తున్నారన్నారు. దొరపాలన కొనసాగించిన బిఆర్ఎస్ పార్టీ వాగ్దానాలు అమలు చేయలేని అసమర్ధ పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీ తమ దళారులను, తమ పార్టీ నాయకులను, కార్యకర్తలను ప్రజల పైకి ఉసిగొలిపి గ్రామీణ ప్రాంతాలపై దౌర్జన్య పూరితంగా అధికారం కోసం ఆరాటపడుతు న్నారన్నారు అనేక తప్పుడు మార్గాలను అనుసరించి ఏ విధంగానైనా పంచాయితీలను గెలుచుకొని ప్రజలను మోసం చేయడానికి సిద్ధపడుతున్నారన్నారు ప్రజలు ప్రజాస్వామి కవాదులు నిజాయితీపరులైన కమ్యూనిస్టుల పక్షాన నిలవాలన్నారు. ప్రగతిశీల శక్తులు, విప్లవ పార్టీలతో కలిసి పనిచేయడానికి సిద్దంగా ఉన్నామన్నారు. ప్రజల కోసం పనిచేస్తున్న సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ప్రజలందరూ బలపరచాలని కోరారు. డివిజన్ వ్యాప్తంగా వార్డులు, గ్రామపంచాయతీలు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు పోటీ చేయడానికి స్థానిక కమిటీలను అప్రమత్తం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ నాయకులు షేక్ ఖాసిం వై ప్రకాష్ పి మోహన్ రావు షేక్ సుబహాన్ వివి రావు వై జానకి టి మురళి కోయల శ్రీనివాస్ కంచర్ల శ్రీనివాసరెడ్డి షేక్ ఖాసిం ఖాన్ జి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు

## ముదిరాజ్ రాష్ట్ర నాయకత్వం ఆదేశిస్తే జెడ్పిటిసిగా పోటీ చేస్తా

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ బండి మల్లేష్



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 07** ముదిరాజ్ రాష్ట్ర నాయకత్వం ఆదేశిస్తే ఇల్లందకుంట జెడ్పిటిసి గా పోటీ చేస్తానని కాంగ్రెస్ జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ బండి మల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా బండి మల్లేష్ మీడియాతో మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి ముదిరాజ్ లు ఎదుర్కొంటున్న సమస్యలపై కాంగ్రెస్ పార్టీ పక్షాన పోరాటం చేస్తూ ఉన్నానని, గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఎంత ఇబ్బందులకు గురిచేసిన కానీ పార్టీ కండువా మార్చకుండా మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ ని మండలంలో బలోపేతం చేయడంలో నా వంతు కృషి చేశానని, మండలంలోని అన్ని గ్రామాల ముదిరాజ్ లను ఏకం చేసి అన్ని మండల కమిటీలు, గ్రామ కమిటీలను వేసి పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నానని ఆయన తెలిపారు. మండల కేంద్రంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ ఫిషర్మెన్ కమిటీలను గడిచిన రెండు సంవత్సరాల కాలంలో గ్రామస్థాయిలో తీసుకెళ్లి ఫిషర్ మెన్ కమిటీలను బలోపేతం చేశానని రాష్ట్ర నాయకత్వం జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేయాలని అవకాశం కల్పిస్తే పోటీ చేసి అధిక మెజార్టీతో గెలిచి రాష్ట్ర కమిటీకి బహుమతిగా అందిస్తానని ఆయన అన్నారు.

## 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07 :** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలలో భాగంగా జిల్లాలో జెడ్ పి టి సి,ఎం పి టి సి ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో డి.సి.పి.ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి రిటర్నింగ్ అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ...2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణ జిల్లాలో పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. మండల,జిల్లా ప్రజా పరిషత్ ఎన్నికలను 2 విడతలలో నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో 16 జెడ్ పి టి సి, 129 ఎం పి టి సి స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు.ఈ నెల 9వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మొదటి విడత ఎన్నికలకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, 12వ తేదీన నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటయ్యే నామినేటెడ్ అభ్యర్థుల జాబితా, 13వ తేదీన అప్పీళ్ల స్వీకరణ,14వ తేదీన అప్పీళ్ల పరిష్కరణ,15వ తేదీన మధ్యాహ్నం 3 గంటల వరకు అభ్యర్థిత్వం ఉపసంహరణ,3 గంటల తరువాత పోటీ చేయు అభ్యర్థుల జాబితా ప్రచురణ,23వ తేదీన పోలింగ్, నవంబర్ 11వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతాయని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో నిబంధనలను పాటించాలని, రిటర్నింగ్ అధికారులు నామినేషన్ ఫారములు, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని, నామినేషన్ చివరి తేదీ 5 గంటలలోగా కార్యాలయాలలో ఉన్న అభ్యర్థులకు టోకెన్లు అందించి వారి నుండి నామినేషన్లు స్వీకరించాలని తెలిపారు.ఎన్నికలలో ప్రచార ప్రక్రియకు సంబంధించిన అంశాల ధరల పట్టికను అభ్యర్థులకు అందించాలని, వాహనాలు, సభలు,సమావేశాలకు సంబంధించిన అనుమతులు నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అర్హత గల అభ్యర్థులకు ఎన్నికల గుర్తులు కేటాయించే సమయంలో జాగ్రత్త వహించాలని, సి.సి.కెమెరాలు, గోడ గడియారాలు, ఓటర్ల జాబితా నిర్వహణ సక్రమంగా ఉండాలని, నామినేషన్ల సమయంలో వీడియోగ్రఫీ ఖచ్చితంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ సమయంలో అభ్యర్థులు సమర్పించవలసిన అఫిడవిట్లు, ధ్రువపత్రాలు, అభ్యర్థుల క్రిమినల్ రికార్డు వివరాలు, ఇతర ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియలో ఫారం 2, 5,6,9,ఇతర సంబంధిత ఫారములు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. నామినేషన్ల పరిశీలనలో పారదర్శకంగా వ్యవహరించాలని, అభ్యర్థులకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిబంధనలకు లోబడి పరిశీలించాలని తెలిపారు.1995 సంవత్సరం తర్వాత ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ సంతానం కలిగిన అభ్యర్థులు పోటీకి అనర్హులని తెలిపారు. పార్టీలకు,స్వతంత్ర అభ్యర్థులకు సంబంధించిన ఏజెంట్లకు గుర్తింపు కార్డుల జారీలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.జిల్లాలో జరగనున్న ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమర్ధవంతంగా నిర్వహించాలని, నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాపుకృష్ణ ఫైర్ వర్క్స్ వారిచే అంతా కొత్త స్టాకు తో

## దీపావళి టపాసుల అమ్మకాలు




**ఖమ్మం అక్టోబర్ 07 (ప్రజాబలం బ్యూరో)** దీపావళికి బాణాసంచా షాపులు పెట్టే అమ్మకం దారులకు దీపావళి పండుగ జరుపుకునే వారు ఊరేగింపులు జరిపే వారికి అందరికీ కాపు కృష్ణ ఫైర్ వర్క్స్ తరఫున నమస్కారం

మా తరుపున మీకు మీ కుటుంబ సభ్యులకు దీపావళి శుభాకాంక్షలు మా కాపుకృష్ణ ఫైర్ వర్క్స్ నందు 365 రోజులు టపాసులను హోల్ సేల్ ధరలకే అమ్మబడును మా కాపుకృష్ణ ఫైర్ వర్క్స్ నందు పాత స్టాకు లేదు అంతా కొత్త స్టాక్ నాణ్యమైన స్టాండర్డ్ అయ్యన్ కంపెనీ మరియు దీపం,జై రూబీ శ్రీ విజయ వడివెల్ రాయల్ గోట్, ఆనంద వేల్ కనిష్కకర్,కాశి, శ్రీమురుగన్ స్కై కింగ్ జయం జై రూబి, రమేష్ వీటీఎం ఎస్ ఎస్ వి మిత్ర గ్లాస్కో వైష్ణవి ఇతర ప్రముఖ కంపెనీల దీపావళి టపాసులు హోల్ సేల్ ధరలకే అమ్మబడును.తాటాకు జంటలు డిస్కో కుండ చిచ్చుబుడ్లు తాడు అవుట్లు పుల్ల రాకెట్స్ మతాబులు, పెన్సిల్స్,అమ్మబడును అని నిర్వాహకులు తెలిపారు అన్ని పటాసులు సర్చమైన ధరలకు లభించునని తెలిపారు ఈ షాప్ సుజాతనగర్ నుంచి కొత్తగూడెం వెళ్లే మార్గంలో వేపలగడ దగ్గరలో అందుబాటులో ఉండనని తెలిపారు

## శివ శంకర వర ప్రసాద్ ను సత్కరించిన జి.ఎం రాధాకృష్ణ



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 7:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల వెలువరించిన గ్రూప్ వన్ ఫలితాల్లో మంచిర్యాల ట్రెజరీ కార్యాలయంలో అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ గా నియమితులైన తుంగపిండి శివ శంకర వరప్రసాద్ ని మంగళవారం తన కార్యాలయంలో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. వీరు మున్ముందు మరెన్నో ఉన్నత పదవులను చేపట్టాలని ఆకాంక్షించారు. తుంగపిండి శివ శంకర వర ప్రసాద్ మందమర్రి మున్సిపాలిటీ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు స్వయాన అన్న కొడుకు కావడం విశేషం.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com